ట్రైనెట్ న్యూస్
నిజం • బాధ్యత • నిబద్ధత
తెలుగు దిన పత్రిక

సంపుటి:01 సంచిక:80 ఎడిటర్: వెంకటేశ్వర్లు రాపోలు సోమవారం, అక్టోబర్ 26·2026 పేజీలు:12 వెల:10రూ/-

## గదిలో రూ. 85 లక్షల నకిలీ నోట్లు!

**ఢిల్లీ,ట్రైనెట్ న్యూస్:** అద్దె చెల్లించకుండా ఓ వ్యక్తి నెలల తరబడి కనిపించకపోవడంతో అనుమానం వచ్చిన ఇంటి యజమాని, పోలీసుల సమక్షంలో గది తాళాలు పగలగొట్టి చూడగా దిమ్మతిరిగే వాస్తవం వెలుగులోకి వచ్చింది. ఆ గదిలో ఏకంగా రూ. 85 లక్షల విలువైన నకిలీ కరెన్సీని గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. మహారాష్ట్రలోని నాగ్‌పూర్ పరిధిలోని ఖర్బీ ప్రాంతంలో జరిగిన ఈ ఘటన సంచలనం సృష్టించింది.పోలీసుల కథనం ప్రకారం.. పుష్పక్ కృష్ణ భండార్కర్ అనే వ్యక్తి సుమారు ఏడాదిన్నర క్రితం ఖర్బీ ప్రాంతంలో రమేశ్ అనే వ్యక్తి వద్ద ఓ గదిని అద్దెకు తీసుకున్నాడు. 2026 జనవరితో అతని అద్దె ఒప్పందం ముగిసింది. అయితే, ఆ తర్వాత ఒప్పందాన్ని పునరుద్ధరించుకోలేదు, గదిని ఖాళీ చేయలేదు. పైగా గత కొన్ని నెలలుగా అద్దె చెల్లించడం కూడా మానేశాడు.

# విద్యుత్ పునరుద్ధరణకు అవసరమైన సామగ్రితో బృందాలను సిద్ధంగా ఉంచాలి

- ఏపీ వైపు దూసుకొస్తున్న ‘అర్ణబ్’.. అధికారులను అప్రమత్తం చేసిన చంద్రబాబు
- ఏపీకి ‘అర్ణబ్’ తుపాను ముప్పు
- అక్టోబర్ 28న బాపట్ల-విశాఖ మధ్య తీరం దాటే అవకాశం
- తీరం దాటే సమయంలో గంటకు 140 కి.మీ వేగంతో పెనుగాలులు
- భారీ వర్ష సూచనతో అప్రమత్తమైన ప్రభుత్వం, రంగంలోకి ఎన్‌డీఆర్ఎఫ్ బృందాలు
- తుఫాను సన్నద్ధతపై సీఎం చంద్రబాబు ఉన్నత స్థాయి



సమీక్ష

**అమరావతి, ట్రైనెట్ న్యూస్ :**బంగాళాఖాతంలో ఏర్పడిన తీవ్ర వాయుగుండం ‘అర్ణబ్’ తుపానుగా బలపడుతున్న నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అప్రమత్తమైంది. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదివారం ఉన్నతాధికారులతో అత్యవసర సమీక్షా సమావేశం నిర్వహించారు. తుపాను ప్రభావిత ప్రాంతాల్లో చేపట్టాల్సిన ముందస్తు చర్యలు, సహాయక

మిగతాది 2లో

## ‘మన్ కీ బాత్’ నాకు ఒక తీర్థయాత్ర కన్నా తక్కువేమీ కాదు

- 12 ఏళ్ల ప్రస్థానంపై ప్రధాని మోదీ
- 12 ఏళ్లు పూర్తి చేసుకున్న ‘మన్ కీ బాత్’ రేడియో కార్యక్రమం
- ఈ ప్రయాణం ఒక తీర్థయాత్ర లాంటిదని అభివర్ణించిన మోదీ
- సామాన్యుల అసాధారణ కృషిని దేశం ముందుంచే గొప్ప అవకాశమని వెల్లడి
- శ్రోతలు చూపిన ఆత్మీయత, అనురాగం తనకు అమూల్యమైన ఆస్తి అని వ్యాఖ్య
- కుటుంబ సభ్యుడిలా దేశ ప్రజలతో కనెక్ట్ అయ్యే అవకాశం లభించిందన్న ప్రధాని



**ఢిల్లీ,ట్రైనెట్ న్యూస్:** తన నెలవారీ రేడియో కార్యక్రమం ‘మన్ కీ బాత్’ 12 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ తన

మిగతాది 2లో

# ఇదే ఉత్సాహాన్ని, అంకితభావాన్ని కొనసాగించాలి

### ప్రజలకు రాహుల్ గాంధీ పిలుపు



**ఢిల్లీ,ట్రైనెట్ న్యూస్:** కేంద్ర ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజీనామా చేయాలనే డిమాండుతో ఇండియా కూటమి నవంబరు 1న రామ్‌లీలా మైదానం వరకు ర్యాలీ చేపట్టనున్నట్లు ఇప్పటికే కాంగ్రెస్ ప్రకటించింది. ఈ ర్యాలీకి ప్రతిపక్ష నేతలకంటే ఎక్కువ భాజపా , దాని మిత్రపక్షాల నాయకులే ప్రచారం చేస్తున్నారని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ వ్యంగ్యాస్త్రాలు విసిరారు. ఇంత ఉత్సాహంతో పెద్ద ఎత్తులో పబ్లిసిటీ చేస్తున్నందుకు, ప్రోత్సహిస్తున్నందుకు కృతజ్ఞత లు తెలిపారు. రాబోయే 7 రోజులు కూడా ఇదే ఉత్సాహాన్ని, అంకితభావాన్ని కొనసాగించాలని కోరారు. అదే సమయంలో ఈ నిరసనలో పాల్గొనాలని విద్యార్థులు, రైతులు, కార్మికులు, మహిళలు, వ్యాపారులకు పిలుపునిచ్చారు.‘దేశ ప్రజల ఓట్లను దొంగిలిస్తున్నారు, ఈ అక్రమాల ను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోము. మౌనంగా ఉండబోము. ఓటర్ల జాబితా నుంచి కోట్లాది మంది ఓటర్ల పేర్లను తొలగించి, నియమ నిబంధనలను ఉల్లంఘించారు. ప్రశ్నలు అడిగిన వారిపై లాఠీలు ప్రయోగించారు. వాటన్నిటికీ ఇప్పుడు దేశం ప్రతిస్పందిస్తోంది. అక్రమాలకు వ్యతిరేకంగా ప్రజలందరూ ముందుకు రండి. ఎందుకంటే ఓటు మీదే.. పోరాటం కూడా మీదే’ అని రాహుల్ సోషల్ మీడియా పోస్టులో ప్రజలకు పిలుపునిచ్చా రు.ఇదిలా ఉండగా.. కేంద్ర ప్రధాన ఎన్నికల కమిషనర్‌కు వ్యతిరేకంగా నిర్వహించనున్న ర్యాలీలో అన్ని రాష్ట్రాల కాంగ్రెస్ నేతలు పాల్గొనాలని పార్టీ అధ్యక్షుడు ఖర్గే ఆదేశాలు జారీ చేశారు.

## భోగాపురం ఎయిర్‌పోర్ట్‌లో భారీగా డ్రగ్స్ పట్టివేత




**భోగాపురం, ట్రైనెట్ న్యూస్:** భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయంలో భారీగా డ్రగ్స్ పట్టుబడ్డాయి. బ్యాంకాక్ నుంచి వచ్చిన ప్రయాణికుడి వద్ద 4.210 కిలోల హైడ్రోఫోనిక్ గంజాయిని కస్టమ్స్ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడిన డ్రగ్స్ విలువ దాదాపు రూ.4 కోట్లు ఉంటుందని అధికారులు అంచనా వేస్తున్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి నిందితుడిని విచారిస్తున్నారు.

## అభివృద్ధికి అవకాశం కల్పించండి

- కేంద్రమంత్రి రామ్మోహన్‌నాయుడు



**అమరావతి, ట్రైనెట్ న్యూస్:** శ్రీకాకుళం జిల్లా పలాస కాశీబుగ్గ పురపాలక సంఘం ఎన్నికల్లో అభివృద్ధికి ఓటు వేసి గెలిపించాలని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు కోరారు. పలాస, కాశీబుగ్గ పురపాలక సంఘంలో పలు వార్డుల్లో ఆదివారం నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఆయన పాల్గొన్నారు. గొడ్డలి పార్టీకి ఓటు వేస్తే మన చేతులతో మనమే అభివృద్ధిని నరుక్కున్నట్లు అవుతుందని, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఆధ్వర్యంలో రాష్ట్రం ఎంతో అభివృద్ధి పథంలో దూసుకెళ్తోందన్నారు. కూటమి అభ్యర్థులకు ఓటు వేసి గెలిపించడం ద్వారా మరింత అభివృద్ధి సాధించగలమన్నారు. ఈ ర్యాలీలో ఎమ్మెల్యే గౌతు శిరీష, కూటమి అభ్యర్థులు పాల్గొన్నారుద.

## అన్నవరం సత్యదేవుని దర్శించుకున్న హోంమంత్రి అనిత



**అన్నవరం,అమరావతి, ట్రైనెట్ న్యూస్:** కాకినాడ జిల్లా అన్నవరం సత్యనారాయణ స్వామిని ఏపీ హోంశాఖ మంత్రి వంగలపూడి అనిత ఆదివారం దర్శించుకున్నారు. స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రధానాలయంలో స్వామి దర్శనం తర్వాత యంత్రాలయంలో ప్రదక్షణ చేశారు. వేద పండితులు వేదాశీర్వచనంతోపాటు తీర్థప్రసాదాలను అందజేశారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో శ్రీగోకులాన్ని సందర్శించారు. మర్యాద పూర్వకంగా మంత్రికి అధికారులు ప్రత్యేక దర్శన ఏర్పాట్లు చేశారు. భక్తులను ఆప్యాయంగా పలకరించిన మంత్రి.. వారి యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. రాష్ట్ర ప్రజలంతా సుభిక్షంగా, ప్రజలంతా సుఖ సంతోషంగా ఉండాలని స్వామి వారిని వేడుకున్నట్లు ఆమె తెలిపారు.

# సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు సిద్ధంగా ఉండాలి

- ‘అర్ణబ్’ తుపాను నేపథ్యంలో ఏపీకి హెచ్చరిక
- కోస్తాంధ్రలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం
- బుధవారం బాపట్ల-విశాఖ మధ్య తీరం దాటనున్న తుపాను
- ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలని హోంమంత్రి అనిత విజ్ఞప్తి



**అమరావతి, ట్రైనెట్ న్యూస్:**ఏపీకి ‘అర్ణబ్’ తుపాను ముప్పు పొంచి ఉన్నందున రాష్ట్ర యంత్రాంగం రాబోయే ఐదు రోజుల పాటు పూర్తి అప్రమత్తంగా ఉండాలని హోంమంత్రి వంగలపూడి అనిత ఆదేశించారు. రేపటి నుంచి కోస్తాంధ్ర జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని, ప్రజలు, అధికారులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆమె సూచించారు.అమరావతిలో మాట్లాడిన మంత్రి అనిత.. తుపాను తీరుతెన్నులను వివరించారు. ఈ తుపాను బుధవారం బాపట్ల-విశాఖపట్నం మధ్య తీరం దాటే అవకాశం ఉందని, ఆ సమయంలో గంటకు 115 నుంచి 125 కిలోమీటర్ల వేగంతో బలమైన ఈదురు గాలులు వీస్తాయని తెలిపారు. మంగళ, బుధవారాల్లో వర్షాల తీవ్రత అధికంగా ఉంటుందని పేర్కొన్నారు.తుపాను ప్రభావిత జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు, క్షేత్రస్థాయి అధికారులు అప్రమత్తంగా ఉండాలని మంత్రి ఆదేశించారు. ప్రమాదకరమైన హోర్డింగులను వెంటనే తొలగించాలని, తీరప్రాంత ప్రజలను అవసరమైతే సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు సిద్ధంగా ఉండాలని సూచించారు. ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బృందాలను సిద్ధంగా ఉంచాలని చెప్పారు. మత్స్యకారులు సముద్రంలోకి వేటకు వెళ్లరాదని, పర్యాటకులను బీచ్‌లకు అనుమతించవద్దని స్పష్టం చేశారు.రైతులు, సాధారణ ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని హోంమంత్రి విజ్ఞప్తి చేశారు. సముద్రపు అలల వద్ద సెల్ఫీలు వంటి సాహసాలు చేయవద్దని హెచ్చరించారు. సామాజిక మాధ్యమాల్లో వచ్చే వదంతులను నమ్మవద్దని, కేవలం విపత్తుల నిర్వహణ సంస్థ జారీచేసే అధికారిక సమాచారాన్ని మాత్రమే విశ్వసించాలని కోరారు.



# విశాఖకు 870 కి.మీ దూరంలో తీవ్ర వాయుగుండం..

- బంగాళాఖాతంలో బలపడిన వాయుగుండం
- దశలవారీగా బలపడి అతి తీవ్ర తుపానుగా మారే అవకాశం
- అక్టోబర్ 28న బాపట్ల-విశాఖ మధ్య తీరం దాటే సూచన
- గంటకు 140 కి.మీ. వేగంతో గాలులు వీస్తాయని అంచనా
- మత్స్యకారులు వేటకు వెళ్లొద్దని ప్రభుత్వం హెచ్చరిక

**ఢిల్లీ,ట్రైనెట్ న్యూస్:** ఆగ్నేయ, తూర్పు మధ్య బంగాళాఖాతంలో ఏర్పడిన

మిగతాది 2లో

## ఎంతటి లక్ష్యమైనా భారత బలగాలను దాటిపోలేదు



- ఎయిర్ చీఫ్ మార్షల్ ఏపీ సింగ్
- భారత బలగాలకు అందని లక్ష్యం లేదని ఎయిర్ చీఫ్ ఏపీ సింగ్ స్పష్టీకరణ
- ‘ఆపరేషన్ సిందూర్’తో ఈ విషయం స్పష్టంగా నిరూపితమైందని వెల్లడి
- స్వదేశీ ఆయుధాల శక్తి ప్రపంచానికి తెలిసివచ్చిందని వ్యాఖ్య

మిగతాది 2లో

# ఎంతటి లక్ష్యమైనా భారత బలగాలను దాటిపోలేదు

మొదటి పేజీ తరువాయి

- ఇండో-పసిఫిక్‌లో చైనా కదలికలపై నిరంతర నిఘా ఉంచామన్న ఎయిర్ చీఫ్
- 2047 నాటికి ఐఏఎఫ్ ప్రపంచంలోనే అత్యంత శక్తిమంతమైన దళంగా మారుతుందని ధీమా

**అమరావతి, ట్రైనెట్ న్యూస్:**భారత సాయుధ దళాలకు అందని లక్ష్యమంటూ ఏదీ లేదని, ఏ శత్రువైనా, ఏ ప్రాంతమైనా మన బలగాల పరిధిలోనే ఉందని ఎయిర్ చీఫ్ మార్షల్ ఏపీ సింగ్ స్పష్టం చేశారు. గతేడాది పాకిస్థాన్‌లోని ఉగ్రవాద స్థావరాలపై నిర్వహించిన 'ఆపరేషన్ సిందూర్' ఈ విషయాన్ని ప్రపంచానికి స్పష్టంగా నిరూపించిందని ఆయన అన్నారు. అక్టోబర్ 31న పదవీ విరమణ చేయనున్న నేపథ్యంలో పీటీఐకి ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో ఆయన ఈ కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ ఆపరేషన్‌తో భారత వాయుసేన వ్యూహాత్మకంగా ముందడుగు వేసి, ఉగ్రవాదులను కోలుకోలేని దెబ్బ తీసిందని ఆయన వివరించారు. గతేడాది మే నెలలో పహల్గామ్ ఉగ్రదాడికి ప్రతిస్పందనగా 'ఆపరేషన్ సిందూర్' చేపట్టామని ఏపీ సింగ్ గుర్తుచేశారు. ఈ ఆపరేషన్‌లో భాగంగా 1,200 కిలోమీటర్ల వెడల్పు, 200 కిలోమీటర్ల లోతు వరకు విస్తరించి ఉన్న ఉగ్రవాద మౌలిక సదుపాయాలపై నిర్దిష్ట దాడులు చేశామని తెలిపారు. ఈ దాడుల ద్వారా ఏ ప్రదేశమైనా ఐఏఎఫ్ పరిధికి అతీతం కాదని తేల్చిచెప్పినట్లు అయిందన్నారు. ఆపరేషన్‌లో ఒక్క సామాన్య పౌరుడికి కూడా హాని కలగకుండా 'జీరో కొలేటరల్ డ్యామేజ్' సూత్రాన్ని కచ్చితంగా పాటించామని ఆయన గర్వంగా చెప్పారు. ఈ ఆపరేషన్ విజయవంతం కావడం వెనుక కేవలం ఒక ఆయుధం లేదా ఒక విమానం మాత్రమే లేదని, కచ్చితమైన ఇంటెలిజెన్స్, నెట్‌వర్క్డ్ ఆపరేషన్స్, స్టాండ్-ఆఫ్ ఆయుధాలు, ఎలక్ట్రానిక్ వార్‌ఫేర్, బహుళ-స్థాయి గగనతల రక్షణ వ్యవస్థల సమన్వయం ఉందని ఏపీ సింగ్ విశ్లేషించారు. ముఖ్యంగా, పాకిస్థాన్ సైన్యం ప్రయోగించిన డ్రోన్లు, ఇతర ఆయుధాలను మన స్వదేశీ గగనతల రక్షణ వ్యవస్థ సమర్థవంతంగా ఎదుర్కొందని అన్నారు. ఈ ఆపరేషన్‌లో కొన్ని స్వదేశీ ఆయుధ వ్యవస్థలు అద్భుతంగా పనిచేసి, శత్రు భూభాగంలోకి చొచ్చుకెళ్లి పెను నష్టాన్ని కలిగించాయని తెలిపారు. స్వదేశీ ఉత్పత్తి రక్షణ రంగాన్ని ఆధునికీకరించడమే కాకుండా, భారతదేశ వ్యూహాత్మక స్వావలంబనను బలోపేతం చేస్తోందని ఆయన పేర్కొన్నారు. ప్రస్తుత ప్రపంచ అనిశ్చితి నేపథ్యంలో, ఇండో-పసిఫిక్ ప్రాంతంలో భారతదేశ సామర్థ్యాలను ప్రదర్శించడం జాతీయ భద్రతకు చాలా కీలకమని ఎయిర్ చీఫ్ మార్షల్ అభిప్రాయపడ్డారు. ఆ వనరులు అధికంగా ఉండే ప్రాంతంలో చైనా సైనిక విస్తరణపై ప్రపంచవ్యాప్తంగా ఆందోళన పెరుగుతోందని, ఈ నేపథ్యంలో భారత వాయుసేన పరిస్థితిని నిశితంగా గమనిస్తోందని చెప్పారు. ఈ ప్రాంతంలో శాంతి, స్థిరత్వాన్ని కాపాడటానికి క్వాడ్ భాగస్వాములైన అమెరికా, ఆస్ట్రేలియా, జపాన్‌లతో కలిసి భారత్ పనిచేస్తోందని తెలిపారు. ఇటీవల ఆస్ట్రేలియా, మలేషియా, థాయ్‌లాండ్‌లలో ఐఏఎఫ్ జరిపిన విన్యాసాలు సుదూర, సముద్ర గగనతల కార్యకలాపాలలో అమూల్యమైన అనుభవాన్ని అందించాయని ఆయన వివరించారు. 'వికసిత భారత్ 2047' జాతీయ దార్శనికతకు అనుగుణంగా ఐఏఎఫ్ దీర్ఘకాలిక ప్రణాళికలు ఉన్నాయని ఏపీ సింగ్ తెలిపారు. 2047 నాటికి భారత వాయుసేనను ప్రపంచంలోనే అత్యంత సమర్థవంతమైన, వినూత్నమైన, సాంకేతికంగా స్వావలంబన కలిగిన బహుళ-డొమైన్ ఏరోస్పేస్ శక్తిగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. అభివృద్ధి చెందిన భారతదేశానికి రక్షణ, భద్రత పునాదులని, ఆ లక్ష్య సాధనలో ఐఏఎఫ్ తన పూర్తి పాత్రను పోషిస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

# రాష్ట్ర అభివృద్ధిలో జగన్ విషపు చుక్కలు వేశారు

- మేనకోడలు పెళ్లికి అడ్డుపడుతున్న కలియుగ కంసమామ జగన్ అంటూ బుద్ధా విమర్శలు



**అమరావతి, ట్రైనెట్ న్యూస్:**వైసీపీ అధినేత జగన్ తన సొంత మేనకోడలు పెళ్లికి అడ్డుపడుతూ కలియుగ కంసమామలా వ్యవహరిస్తున్నారని టీడీపీ సీనియర్ నేత బుద్ధా వెంకన్న తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. తండ్రి తర్వాత తండ్రిలాంటి మేనమామే దగ్గరుండి పెళ్లి చేయాల్సిన బాధ్యతను మరిచి, భద్రత పేరుతో వివాహ వేదికకు స్థలం ఇవ్వకుండా అడ్డుకోవడం జగన్ దుర్మార్గపు మనస్తత్వానికి నిదర్శనమని మండిపడ్డారు. మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో ఆయన ఆదివారం మీడియా సమావేశంలో మాట్లాడారు. ఆగర్భ శత్రువులను సైతం పెళ్లి వేడుక కలుపుతుందని, కానీ వివాహ సంప్రదాయాలపై జగన్‌కు ఏమాత్రం నమ్మకం లేదని విమర్శించారు. ఆస్తి కోసం సొంత చెల్లిని, కన్నతల్లిని ఇంటి నుంచి గెంటేసిన వ్యక్తి ప్రపంచంలో ఎవరూ ఉండరని, అలాంటి వ్యక్తికి మానవతా విలువలు ఎక్కడివని ప్రశ్నించారు. జగన్‌కు రాజకీయ విలువలతో పాటు, కనీస కుటుంబ విలువలు కూడా లేవని ఆయన తీవ్రంగా విరుచుకుపడ్డారు.

### దౌర్జన్యాలు, దాడులే జగన్ రాజకీయం

దౌర్జన్యాలు, అక్రమాలు, దాడులే జగన్ కు తెలిసిన రాజకీయమని బుద్ధా వెంకన్న ఆరోపించారు. బిందెడు పాలలో విషపు చుక్క వేసినట్లు, రాష్ట్ర అభివృద్ధిలో జగన్ విషపు చుక్కలు వేశారని దుయ్యబట్టారు. ప్రస్తుతం రాష్ట్రంలో ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా జరుగుతుంటే, ఓటమి భయంతో అల్లర్లు సృష్టించి ఎన్నికలను అడ్డుకోవాలని వైసీపీ కుట్రలు పన్నుతోందని విమర్శించారు. ఒకవైపు కూటమి పార్టీలకు పోటీగా వేల నామినేషన్లు దాఖలు చేసి, మరోవైపు తమను నామినేషన్లు వేయనీయడం లేదని దొంగ ఏడుపులు ఏడవడం వైసీపీకే చెల్లిందన్నారు. ఎంపీటీసీ స్థానాలకు 20,556, జడ్పీటీసీ స్థానాలకు 1,815 నామినేషన్లు వేసిన వైసీపీ, ఇప్పుడు గగ్గోలు పెట్టడం వారి డ్రామాలకు పరాకాష్ఠ అని మండిపడ్డారు.

# విద్యుత్ పునరుద్ధరణకు అవసరమైన సామగ్రితో బృందాలను సిద్ధంగా ఉంచాలి

మొదటి పేజీ తరువాయి



కార్యక్రమాలపై ఆయన కీలక ఆదేశాలు జారీ చేశారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సాయిప్రసాద్, డీజీపీ హరీశ్ గుప్తా, వివిధ జిల్లాల కలెక్టర్లు, ఆర్టీజీ అధికారులతో పాటు వ్యవసాయ, విద్యుత్, ఇరిగేషన్, హోం, వైద్యారోగ్య, పౌరసరఫరాలు, పురపాలక, పంచాయతీ రాజ్ శాఖల అధికారులు ఈ సమీక్షలో పాల్గొన్నారు. అనుక్షణం అప్రమత్తంగా ఉంటూ, పక్కా ప్రణాళికతో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని సీఎం స్పష్టం చేశారు. వాతావరణ శాఖ అంచనాల ప్రకారం, ప్రస్తుతం విశాఖపట్నానికి తూర్పు ఆగ్నేయంగా 850 కిలోమీటర్లు, కాకినాడకు 930 కిలోమీటర్ల దూరంలో కేంద్రీకృతమై ఉన్న వాయుగుండం వేగంగా బలపడుతోంది. ఇది అక్టోబర్ 26 ఉదయానికి తుపానుగా, అదే రోజు రాత్రికి తీవ్ర తుపానుగా, 27వ తేదీ నాటికి అతి తీవ్ర తుపానుగా మారే అవకాశం ఉందని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. అక్టోబర్ 28న ఉదయం నుంచి మధ్యాహ్నం లోగా బాపట్ల-విశాఖపట్నం మధ్య తీరం దాటవచ్చని అంచనా వేస్తున్నారు. ప్రస్తుత అంచనాల ప్రకారం కోనసీమ-యానాం-కాకినాడ తీర ప్రాంతంలో తీరం దాటే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. తుపాను తీరం దాటే సమయంలో గంటకు 115 నుంచి 125 కిలోమీటర్ల వేగంతో పెనుగాలులు వీస్తాయని, కొన్ని సందర్భాల్లో గాలి వేగం గంటకు 140 కిలోమీటర్ల వరకు చేరవచ్చని హెచ్చరించారు.

### భారీ నుంచి అత్యంత భారీ వర్షాలు

తుఫాను ప్రభావంతో అక్టోబర్ 27, 28 తేదీల్లో ఉత్తరాంధ్ర, మధ్య కోస్తా జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని, కొన్ని చోట్ల అత్యంత భారీ వర్షాలు నమోదయ్యే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. ముఖ్యంగా కాకినాడ, అనకాపల్లి, విశాఖపట్నం, కోనసీమ, తూర్పుగోదావరి జిల్లాలపై గాలులు, వర్షాల ప్రభావం తీవ్రంగా ఉంటుందని అంచనా వేశారు. అనకాపల్లి జిల్లాలో అత్యధికంగా సగటున 292.55 మి.మీ., అల్లూరి సీతారామరాజు జిల్లాలో 281.17 మి.మీ., విశాఖపట్నంలో 253.87 మి.మీ., శ్రీకాకుళంలో 249.18 మి.మీ. వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉంది. రాష్ట్రవ్యాప్తంగా ఐదు రోజుల సగటు వర్షపాతం 95 మి.మీ.గా ఉంటుందని అంచనా వేశారు.

### చంద్రబాబు ఉన్నతస్థాయి సమీక్ష

సమీక్ష సందర్భంగా సీఎం చంద్రబాబు పలు కీలక ఆదేశాలు జారీ చేశారు. సముద్రంలో వేటకు వెళ్లిన మత్స్యకారుల బోట్లన్నీ వెంటనే తీరానికి తిరిగి వచ్చేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. సహాయక చర్యల కోసం రాష్ట్రంలో 10 ఎన్‌డీఆర్ఎఫ్, 11 ఎస్‌డీఆర్ఎఫ్ బృందాలను సిద్ధంగా ఉంచినట్లు అధికారులు తెలిపారు. లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించడం, పునరావాస కేంద్రాల్లో ఆహారం, తాగునీరు, వైద్య సదుపాయాలు ఏర్పాటు చేయడంపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. విద్యుత్ పునరుద్ధరణకు అవసరమైన సామగ్రితో బృందాలను సిద్ధంగా ఉంచాలన్నారు. భారీ వర్షాల వల్ల వచ్చే వరద నీటిని రిజర్వాయర్లలోకి మళ్లించి, నీటిని నిల్వ చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని ఇరిగేషన్ అధికారులకు సూచించారు.

# 'మన్ కీ బాత్' నాకు ఒక తీర్థయాత్ర కన్నా తక్కువేమీ కాదు

మొదటి పేజీ తరువాయి



అనుభవాలను పంచుకున్నారు. ఈ ప్రయాణం తనకు ఒక 'తీర్థయాత్ర' లాంటిదని, దేశవ్యాప్తంగా వివిధ రంగాల్లో సామాన్యులు చేస్తున్న అసాధారణమైన కృషిని గౌరవించుకునే మార్గమని ఆయన అభివర్ణించారు. నేడు ప్రసారమైన 139వ 'మన్ కీ బాత్' ఎపిసోడ్‌లో మాట్లాడుతూ, ఈ ప్రయాణంలో తనకు తోడుగా నిలిచి, స్ఫూర్తినిచ్చిన శ్రోతలందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. "పన్నెండేళ్ల క్రితం, విజయదశమి పర్వదినాన మనం 'మన్ కీ బాత్' ప్రారంభించాం. అప్పటి నుంచి మన ప్రయాణం నిరంతరాయంగా కొనసాగుతోంది. ఈ ప్రయాణంలో మీరంతా సహ ప్రయాణికులుగా, స్ఫూర్తిదాతలుగా ఉన్నారు. శతాబ్దాలుగా మన దేశంలో తీర్థయాత్రల సంప్రదాయం ఉంది. దేశ ప్రజల కృషిని దగ్గర నుంచి అర్థం చేసుకోవడానికి, వారి సేవలకు వందనం చేయడానికి 'మన్ కీ బాత్' నాకు ఒక తీర్థయాత్ర కన్నా తక్కువేమీ కాదు. సమాజం కోసం, దేశం కోసం జీవించే వ్యక్తులు స్వయంగా పుణ్యక్షేత్రాల వంటివారు " అని ప్రధాని పేర్కొన్నారు. దేశంలోని సామాన్య ప్రజల కృషినీ, ధైర్యాన్ని, అంకితభావాన్ని, సేవా స్ఫూర్తిని చాటి చెప్పేందుకు 'మన్ కీ బాత్' ఒక అద్భుతమైన అవకాశమని ప్రధాని వివరించారు. ఈ 12 ఏళ్లలో, సమాజం దృష్టికి రాని ఎందరో మహానుభావుల అసాధారణమైన పనులను ఈ కార్యక్రమం ద్వారా దేశం ముందుంచామని గుర్తుచేశారు. "ఈ కార్యక్రమం ద్వారా నేను ఒకరకంగా మన దేశ ప్రజల శక్తికి నివాళులు అర్పిస్తున్నాను. దేశంలోని ప్రతి కుటుంబంతోనూ అనుబంధం పెంచుకునే అవకాశం నాకు లభించింది" అని తెలిపారు. చాలా మంది ప్రజలు తనకు సందేశాలు పంపుతూ.. 'మన్ కీ బాత్' వింటున్నప్పుడు, తమ మధ్యలో ఒక కుటుంబ సభ్యుడిగా కూర్చుని మాట్లాడుతున్నట్లు అనిపిస్తుందని చెబుతుంటారని మోదీ ఆనందం వ్యక్తం చేశారు. "శ్రోతలైన మీ అందరి ఆత్మీయత, అనురాగం నాకు నిజంగా అమూల్యమైన ఆస్తి" అని ప్రధాని భావోద్వేగంగా అన్నారు. తొలి 'మన్ కీ బాత్' కార్యక్రమం 2014 అక్టోబర్ 3న విజయదశమి రోజున ఆకాశవాణి, దూరదర్శన్ నెట్‌వర్క్‌లలో ప్రసారమైన విషయం తెలిసిందే.

# విశాఖకు 870 కి.మీ దూరంలో తీవ్ర వాయుగుండం..

మొదటి పేజీ తరువాయి

వాయుగుండం మరింత బలపడి తీవ్ర వాయుగుండంగా మారింది. ఇది దశలవారీగా బలపడి "అతి తీవ్ర తుపాను"గా మారి ఆంధ్రప్రదేశ్ తీరం వైపు దూసుకొచ్చే ప్రమాదం ఉందని భారత వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసింది. ఈ నెల 28వ తేదీ ఉదయం బాపట్ల, విశాఖపట్నం మధ్య తీరాన్ని దాటే సూచనలు ఉన్నాయని, ఈ మేరకు ఆంధ్రప్రదేశ్, యానాం తీరాలకు ఆరెంజ్ మెసేజ్ జారీ చేసింది. తుపాను ప్రభావంతో భారీ వర్షాలు, ప్రచండ గాలులు వీచే అవకాశం ఉండటంతో అధికార యంత్రాంగం అప్రమత్తమైంది. ఆదివారం ఉదయం 11:30 గంటల సమయానికి ఈ తీవ్ర వాయుగుండం విశాఖపట్నానికి ఆగ్నేయంగా 870 కిలోమీటర్ల దూరంలో, కాకినాడకు 960 కిలోమీటర్ల దూరంలో కేంద్రీకృతమై ఉంది. అదేవిధంగా, మచిలీపట్నానికి 1,060 కిలోమీటర్లు, బాపట్లకు 1,130 కిలోమీటర్ల దూరంలో ఉన్నట్లు అధికారులు తెలిపారు. ప్రస్తుతం గంటకు 5 కిలోమీటర్ల నెమ్మది వేగంతో నైరుతి దిశగా కదులుతున్న ఈ వ్యవస్థ, సోమవారం (అక్టోబర్ 26) ఉదయానికి తుపానుగా మారనుంది. వాతావరణ శాఖ అంచనాల ప్రకారం, ఈ తుపాను అక్టోబర్ 27 ఉదయానికి తీవ్ర తుపానుగా, అక్టోబర్ 28 ఉదయానికి అతి తీవ్ర తుపానుగా రూపాంతరం చెందుతుంది. అనంతరం వాయవ్య దిశగా పయనించి పశ్చిమ మధ్య బంగాళాఖాతంలోకి ప్రవేశించి, ఆంధ్రప్రదేశ్ తీరానికి సమీపంలోకి రానుంది. అక్టోబర్ 28వ తేదీ మధ్యాహ్నంలోపు బాపట్ల-విశాఖపట్నం మధ్య, యానాం సమీపంలో ఇది తీరం దాటే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. తీరం దాటే సమయంలో గంటకు 115 నుంచి 125 కిలోమీటర్ల వేగంతో పెను గాలులు వీస్తాయని, గరిష్ఠంగా గంటకు 140 కిలోమీటర్ల వేగాన్ని కూడా తాకే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు. ఈ హెచ్చరికల నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ ముందస్తు చర్యలు చేపట్టింది. తుపాను తీవ్రత దృష్ట్యా ప్రజలు, ముఖ్యంగా తీరప్రాంత వాసులు అప్రమత్తంగా ఉండాలని సూచించింది. మత్స్యకారులు సముద్రంలోకి వేటకు వెళ్లరాదని స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. ఇప్పటికే వేటకు వెళ్లిన వారుంటే వెంటనే సురక్షిత ప్రాంతాలకు తిరిగి రావాలని కోరింది. "బోట్లు, వలలను సురక్షిత ప్రాంతాల్లో జాగ్రత్తగా కట్టి ఉంచాలి. సముద్ర తీరాల్లో అలల ఉద్ధృతి ఎక్కువగా ఉంటుంది కాబట్టి, బీచ్‌ల వద్ద సెల్ఫీలు దిగే ప్రయత్నం చేయరాదు" అని విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ ప్రఖర్ జైన్ హెచ్చరించారు. తుపాను కదలికలను ఎప్పటికప్పుడు నిశితంగా గమనిస్తున్నామని, ప్రభుత్వ యంత్రాంగం అన్ని రకాల సహాయక చర్యలకు సిద్ధంగా ఉందని అధికారులు తెలిపారు. తీరప్రాంత జిల్లాల యంత్రాంగాన్ని అప్రమత్తం చేసి, అవసరమైన ముందస్తు ఏర్పాట్లు చేయాలని ఆదేశాలు జారీ చేశారు.

# "ఇది సాధారణంగా మనం ఊహించుకునే కొబ్బరి చెట్ల వరుసలతో ఉన్న బీచ్ కాదు



**టెక్ హబ్‌గానే కాకుండా, పర్యాటక కేంద్రంగానూ వైజాగ్‌కు గొప్ప భవిష్యత్తు ఉందని జోస్యం**

- దీని గురించి ఎందుకు మాట్లాడరు?..
- విశాఖ గంగవరం బీచ్‌పై ఆనంద్ మహీంద్రా ఆసక్తికర ట్వీట్
- వైజాగ్‌లోని గంగవరం బీచ్ అందంపై ఆనంద్ మహీంద్రా ప్రశంసల వర్షం
- ఒకవైపు టెక్నాలజీ, మరోవైపు ప్రకృతి అద్భుతమంటూ ఆసక్తికర పోలిక
- వైజాగ్‌లో రెండు అద్భుతమైన వృద్ధి గాథలు ఆవిష్కృతమవుతున్నాయని వెల్లడి

**అమరావతి, ట్రైనెట్ న్యూస్:**ప్రముఖ పారిశ్రామికవేత్త, మహీంద్రా గ్రూప్ ఛైర్మన్ ఆనంద్ మహీంద్రా మరోసారి తన సోషల్ మీడియా పోస్ట్‌తో అందరి దృష్టిని ఆకర్షించారు. విశాఖపట్నం సమీపంలోని గంగవరం బీచ్ అద్భుతమైన సౌందర్యంపై ఆయన ప్రశంసల వర్షం కురిపించారు. ఈ బీచ్ ఫొటోలను పంచుకుంటూ, భారతదేశంలో పెద్దగా గుర్తింపుకు నోచుకోని తీరప్రాంత సౌందర్య ప్రదేశాల్లో ఇది ఎందుకు ఒకటిగా ఉందని ఆశ్చర్యం వ్యక్తం చేశారు. ఆదివారం తన 'సండే వాండరర్' సిరీస్‌లో భాగంగా ఆనంద్ మహీంద్రా గంగవరం బీచ్ గురించి ప్రత్యేకంగా ప్రస్తావించారు. "ఇది సాధారణంగా మనం ఊహించుకునే కొబ్బరి చెట్ల వరుసలతో ఉన్న బీచ్ కాదు. దీనికి భిన్నంగా, ఇక్కడి ఎత్తైన రాతి శిఖరాలు, కఠినమైన, ఆదిమానవుల కాలం నాటి సహజ సౌందర్యం ఆకట్టుకుంటాయి. నిజం చెప్పాలంటే, ఇలాంటి సహజమైన అందమే నన్ను మరింతగా ఆకర్షిస్తుంది. ఇది కేవలం సేదతీరడానికే కాకుండా, లోతుగా ఆలోచింపజేసే ప్రదేశం" అని ఆయన తన పోస్ట్‌లో పేర్కొన్నారు. వైజాగ్ అభివృద్ధిని ప్రకృతి సౌందర్యంతో పోలుస్తూ ఆయన ఒక ఆసక్తికరమైన వైరుధ్యాన్ని ప్రస్తావించారు. "ప్రపంచ టెక్ దిగ్గజాలు హైపర్‌స్కేల్ డేటా సెంటర్లు, ఏఐ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ నిర్మించడానికి వైజాగ్‌కు తరలివస్తున్నాయి. కానీ, ఈ ఫొటోలు చూస్తుంటే, లక్షలాది సంవత్సరాల క్రితమే ప్రకృతి ఇక్కడ తన హైపర్‌స్కేలింగ్ వ్యాపారాన్ని ప్రారంభించిందని అనిపిస్తోంది" అని చమత్కరించారు. వైజాగ్ భవిష్యత్తుపై తన అంచనాను వివరిస్తూ, "వైజాగ్ ఒక ప్రధాన టెక్నాలజీ హబ్‌గా మారే మార్గంలో స్పష్టంగా ఉంది. అయితే, అదే సమయంలో భారతదేశంలో అత్యంత ఆకర్షణీయమైన తీరప్రాంత పర్యాటక కేంద్రాలలో ఒకటిగా మారే గొప్ప సామర్థ్యం కూడా దీనికి ఉందని నేను బలంగా నమ్ముతున్నాను. ఇక్కడ ఒకేసారి రెండు రకాల అద్భుతమైన వృద్ధి గాథలు ఆవిష్కృతమవుతున్నాయి" అని ఆనంద్ మహీంద్రా

ట్రైనెట్ న్యూస్
నిజం • బాధ్యత • నిబద్ధత
తెలుగు దిన పత్రిక

సోమవారం , అక్టోబర్,26, 2026

www.trinetnews.com

# రెండో పంట వేయొద్దు -మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 25:**



రాష్ట్రంలో కరవు పరిస్థితులను గుర్తించి.. రెండో పంట సాగు చేయొద్దని రైతులకు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సూచించారు. ఎల్‌నినో కారణంగా ప్రపంచవ్యాప్తంగా ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. విద్యుత్ కొనడానికి కూడా దొరకడం లేదని అన్నారు. రాష్ట్రంలో నెలకున్న కరవు పరిస్థితులపై సమావేశం ఏర్పాటు చేసి ప్రతిపక్ష పార్టీల నుంచి సూచనలు తీసుకుంటామని చెప్పారు. పేదలకు మంచి చేసే విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం వెనక్కి తగ్గదని పేర్కొన్నారు.

ఆదివారం ఖమ్మం జిల్లా ఎదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని మద్దులపల్లిలో రూ.38 కోట్లతో చేపట్టిన రహదారి పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. అనంతరం మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ.. గత పదేళ్లలో బీఆర్ఎస్ చేయని కార్యక్రమాలు ఇందిరమ్మ ప్రభుత్వం చేస్తుంటే తమపై విషం కక్కుతున్నారంటూ ఆ పార్టీ నేతలపై మండిపడ్డారు. రేవంత్ రెడ్డి సారథ్యంలోని ప్రజా ప్రభుత్వంలో అభివృద్ధి కుంటు పడనీయలేదని అన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగాలేకున్నా.. పేదలకు అన్ని కార్యక్రమాలను అమలు చేస్తున్నామని చెప్పారు. మొదటి పంట సాగు చేసిన రైతులకు అన్ని రకాలుగా సహకరించామని గుర్తు చేశారు. తెలంగాణలో కేంద్రంలో అధికారంలో ఉన్న వారి పార్టీ లేదని చిన్న చూపు చూడొద్దని రాష్ట్రానికి చెందిన బీజేపీ ఎంపీలకు స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొచ్చి తెలంగాణా రాష్ట్రానికి రావాల్సిన నిధులను వెంటనే తీసుకురావాలని వారికి సూచించారు. ప్రభుత్వానికి సూచనలు చేయాలని రైతులను ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కోరారు.

# హైదరాబాద్‌లో ఏసీబీ మెరుపు దాడి.. వాటర్ బోర్డు జాయింట్ డైరెక్టర్ వద్ద రూ.2.40 లక్షల నగదు స్వాధీనం

**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 25:**

అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులు హైదరాబాద్‌లో మెరుపు తనిఖీలు నిర్వహించారు. ఈ క్రమంలో ఖైరతాబాద్‌లోని హైదరాబాద్ మెట్రోపాలిటన్ వాటర్ సప్లై అండ్ సీవరేజ్ బోర్డు (ఎవీఓూడీ) జాయింట్ డైరెక్టర్ ఎ. శ్రీనివాస్ వద్ద లెక్కల్లో చూపని రూ.2.40 లక్షల నగదు పట్టుబడింది. నగదుకు సంబంధించి ఆయన సంతృప్తికరమైన వివరణ ఇవ్వకపోవడంతో అధికారులు ఆ మొత్తాన్ని స్వాధీనం చేసుకున్నారు. ఏసీబీ అధికారిక ప్రకటన ప్రకారం.. అక్టోబర్ 24వ తేదీ సాయంత్రం ఏసీబీ సిటీ రేంజ్-బృందం రాజ్‌భవన్ రోడ్డు వద్ద తనిఖీలు నిర్వహించింది. ఈ సందర్భంగా జాయింట్ డైరెక్టర్ ఎ. శ్రీనివాస్ ప్రయాణిస్తున్న మారుతి స్విఫ్ట్ కారును (నంబర్: యూ08 ఈు 3699) అడ్డుకుని తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో కారులో రూ.2,40,000 నగదు గుర్తించారు. కారులో లభించిన నగదుకు సంబంధించి అధికారులు ప్రశ్నించగా, ఆ మొత్తానికి సరైన లెక్కలు లేదా సంతృప్తికరమైన వివరణ సమర్పించలేకపోయినట్లు ఏసీబీ వెల్లడించింది. దీంతో నిబంధనల ప్రకారం నగదును స్వాధీనం చేసుకుని పంచనామా నిర్వహించారు.

స్వాధీనం చేసుకున్న నగదుకు సంబంధించిన వివరాలను ఆదాయపు పన్ను (ఐటీ) శాఖ అధికారులకు ఏసీబీ తెలియజేసింది. ఈ ఘటనపై అవినీతి నిరోధక చట్టం కింద తదుపరి దర్యాప్తు చేపట్టనున్నట్లు అధికారిక ప్రకటనలో పేర్కొంది.

# తుమ్మిడిహట్టి ప్రాజెక్టుపై కీలక భేటీ.. ముంబైకి సీఎం రేవంత్ రెడ్డి

**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 25:**



తుమ్మిడిహట్టి ప్రాజెక్టుపై చర్చించేందుకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహారాష్ట్ర పర్యటనకు బయలుదేరనున్నారు. ఆదివారం రాత్రి 7 గంటలకు హైదరాబాద్ నుంచి ముంబైకి వెళ్లనున్న సీఎం.. అక్కడే రాత్రి బస చేయనున్నారు. సోమవారం ఉదయం 11 గంటలకు ముంబైలోని సహ్యాద్రి స్టేట్ గెస్ట్ హౌస్‌లో మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్‌తో సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని తెలంగాణ బృందం సమావేశం కానుంది. ఈ భేటీలో ప్రధానంగా తుమ్మిడిహట్టి ప్రాజెక్టుకు సంబంధించిన అంశాలపై ఇరు రాష్ట్రాల ముఖ్యమంత్రులు చర్చించనున్నారు. ఈ సమావేశంలో తెలంగాణ రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డితో పాటు ఆ శాఖ ఉన్నతాధికారులు పాల్గొననున్నారు. ప్రాజెక్టుకు సంబంధించిన కీలక అంశాలపై ఇరు రాష్ట్రాల మధ్య చర్చలు జరగనున్న నేపథ్యంలో ఈ భేటీకి ప్రాధాన్యత ఏర్పడింది.తుమ్మిడిహట్టి ప్రాజెక్టుపై కీలక భేటీ.. ముంబైకి సీఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 25: తుమ్మిడిహట్టి ప్రాజెక్టుపై చర్చించేందుకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహారాష్ట్ర పర్యటనకు బయలుదేరనున్నారు. ఆదివారం రాత్రి 7 గంటలకు హైదరాబాద్ నుంచి ముంబైకి వెళ్లనున్న సీఎం.. అక్కడే రాత్రి బస చేయనున్నారు. సోమవారం ఉదయం 11 గంటలకు ముంబైలోని సహ్యాద్రి స్టేట్ గెస్ట్ హౌస్‌లో మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్‌తో సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని తెలంగాణ బృందం సమావేశం కానుంది. ఈ భేటీలో ప్రధానంగా తుమ్మిడిహట్టి ప్రాజెక్టుకు సంబంధించిన అంశాలపై ఇరు రాష్ట్రాల ముఖ్యమంత్రులు చర్చించనున్నారు. ఈ సమావేశంలో తెలంగాణ రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డితో పాటు ఆ శాఖ ఉన్నతాధికారులు పాల్గొననున్నారు. ప్రాజెక్టుకు సంబంధించిన కీలక అంశాలపై ఇరు రాష్ట్రాల మధ్య చర్చలు జరగనున్న నేపథ్యంలో ఈ భేటీకి ప్రాధాన్యత ఏర్పడింది.

# దివ్యాంగుల హక్కుల చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలి ఇందిరమ్మ ఇళ్లలో ఐదు శాతం వాటా కల్పించాలి: గోలి ప్రభాకర్

**నల్గొండ, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 25:**



దివ్యాంగుల హక్కుల చట్టం--2016ను పకడ్బందీగా అమలు చేయాలని బీజేపీ తెలంగాణ రాష్ట్ర దివ్యాంగుల విభాగం కో కన్వీనర్ గోలి ప్రభాకర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నల్గొండ జిల్లా కేంద్రంలోని బీజేపీ జిల్లా కార్యాలయంలో ఆదివారం జిల్లా దివ్యాంగుల విభాగం కన్వీనర్ రాపోలు సంతోష్ కుమార్ అధ్యక్షతన నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

ఈ సందర్భంగా గోలి ప్రభాకర్ మాట్లాడుతూ.. దివ్యాంగుల సమస్యల పరిష్కారానికి రాష్ట్ర స్థాయిలో సలహా మండలిని, జిల్లా స్థాయిలో కమిటీలను తక్షణమే ఏర్పాటు చేయాలని కోరారు. క్షేత్రస్థాయిలో కమిటీలు లేకపోవడంతో దివ్యాంగుల సమస్యలు పరిష్కారానికి నోచుకోవడం లేదని పేర్కొన్నారు. చట్టం అమలులో నిర్లక్ష్యం తగదన్నారు.

నల్గొండ జిల్లాతో పాటు రాష్ట్రవ్యాప్తంగా మంజూరు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్లలో దివ్యాంగులకు ఐదు శాతం రిజర్వేషన్ కోటాను పారదర్శకంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. అర్హులైన నిరుపేద దివ్యాంగులను గుర్తించి ఇళ్లు కేటాయించాలని కోరారు.

రాబోయే ప్రపంచ దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకుని నల్గొండ జిల్లా కేంద్రంలో నిరుపేద దివ్యాంగులకు ఉచితంగా వస్త్రాలు, సహాయక పరికరాలు పంపిణీ చేసే కార్యక్రమాన్ని చేపట్టనున్నట్లు తెలిపారు.

ఈ సమావేశంలో జిల్లా కో కన్వీనర్ ముంత మల్లేష్ యాదవ్, యాదగిరితో పాటు వివిధ మండలాల దివ్యాంగుల సంఘాల ప్రతినిధులు, బీజేపీ దివ్యాంగుల విభాగం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.దివ్యాంగుల హక్కుల చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలి

ఇందిరమ్మ ఇళ్లలో ఐదు శాతం వాటా కల్పించాలి: గోలి ప్రభాకర్

నల్గొండ, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 25: దివ్యాంగుల హక్కుల చట్టం--2016ను పకడ్బందీగా అమలు చేయాలని బీజేపీ తెలంగాణ రాష్ట్ర దివ్యాంగుల విభాగం కో కన్వీనర్ గోలి ప్రభాకర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నల్గొండ జిల్లా కేంద్రంలోని బీజేపీ జిల్లా కార్యాలయంలో ఆదివారం జిల్లా దివ్యాంగుల విభాగం కన్వీనర్ రాపోలు సంతోష్ కుమార్ అధ్యక్షతన నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

ఈ సందర్భంగా గోలి ప్రభాకర్ మాట్లాడుతూ.. దివ్యాంగుల సమస్యల పరిష్కారానికి రాష్ట్ర స్థాయిలో సలహా మండలిని, జిల్లా స్థాయిలో కమిటీలను తక్షణమే ఏర్పాటు చేయాలని కోరారు. క్షేత్రస్థాయిలో కమిటీలు లేకపోవడంతో దివ్యాంగుల సమస్యలు పరిష్కారానికి నోచుకోవడం లేదని పేర్కొన్నారు. చట్టం అమలులో నిర్లక్ష్యం తగదన్నారు.

నల్గొండ జిల్లాతో పాటు రాష్ట్రవ్యాప్తంగా మంజూరు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్లలో దివ్యాంగులకు ఐదు శాతం రిజర్వేషన్ కోటాను పారదర్శకంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. అర్హులైన నిరుపేద దివ్యాంగులను గుర్తించి ఇళ్లు కేటాయించాలని కోరారు.రాబోయే ప్రపంచ దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకుని నల్గొండ జిల్లా కేంద్రంలో నిరుపేద దివ్యాంగులకు ఉచితంగా వస్త్రాలు, సహాయక పరికరాలు పంపిణీ చేసే కార్యక్రమాన్ని చేపట్టనున్నట్లు తెలిపారు.ఈ సమావేశంలో జిల్లా కో కన్వీనర్ ముంత మల్లేష్ యాదవ్, యాదగిరితో పాటు వివిధ మండలాల దివ్యాంగుల సంఘాల ప్రతినిధులు, బీజేపీ దివ్యాంగుల విభాగం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ధర్మపురి బస్ స్టేషన్ ఆధునీకరణకు రూ.2.57 కోట్లతో శంకుస్థాపన

**ధర్మపురి , ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 25:**



జగిత్యాల జిల్లా ధర్మపురి బస్ స్టేషన్‌ను రూ.2.57 కోట్ల వ్యయంతో ఆధునీకరించే పనులకు రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌తో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ, 1993లో ప్రారంభమైన ధర్మపురి బస్ స్టేషన్‌ను ఆధునిక సౌకర్యాలతో అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. బస్ స్టేషన్‌లో రెండు ప్లాట్‌ఫారాల విస్తరణ, గ్రానైట్ ఫ్లోరింగ్, కొత్త టాయిలెట్ బ్లాక్ నిర్మాణం, సీసీ పేవ్‌మెంట్‌తో పాటు ప్రయాణికులకు అవసరమైన ఇతర మౌలిక సదుపాయాలను కల్పించనున్నట్లు వివరించారు. ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు అందించడమే లక్ష్యంగా ఈ అభివృద్ధి పనులు చేపడుతున్నామని పేర్కొన్నారు.

**గోదావరి పుష్కరాలకు ప్రత్యేక ఏర్పాట్లు**

2027లో జరగనున్న గోదావరి పుష్కరాలకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వం ముందస్తు చర్యలు చేపడుతోందని పొన్నం ప్రభాకర్ తెలిపారు. బాసర నుంచి భద్రాచలం వరకు గోదావరి తీరంలోని ప్రధాన పుణ్యక్షేత్రాలకు అనుసంధానంగా ఉన్న బస్ స్టేషన్లను అభివృద్ధి చేస్తున్నట్లు చెప్పారు. పుష్కరాల సమయంలో భక్తులకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించేందుకు అవసరమైన మౌలిక వసతులను సమకూరుస్తున్నట్లు వెల్లడించారు.

**ధర్మపురికి బస్ డిపో, ముంబైకి బస్సు సర్వీసు**

ధర్మపురిలో బస్ డిపో ఏర్పాటు చేసేందుకు అనువైన స్థలాన్ని సేకరించి, అవసరమైన ప్రతిపాదనలు పంపించాలని సంబంధిత అధికారులను కోరినట్లు మంత్రి తెలిపారు. అదేవిధంగా ధర్మపురి నుంచి ముంబైకి బస్సు సర్వీసు ప్రారంభించడంతో పాటు కరీంనగర్--జగిత్యాల--ధర్మపురి మధ్య రాత్రి వేళల్లో బస్సులు నడిపేందుకు చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఈ సౌకర్యాలు అందుబాటులోకి వస్తే స్థానిక ప్రజలకు, ప్రయాణికులకు మరింత ప్రయోజనం చేకూరుతుందని అన్నారు.

**మహాలక్ష్మి పథకంతో మహిళలకు భారీగా ఆదా**

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న మహాలక్ష్మి పథకం ద్వారా ఇప్పటివరకు మహిళలు 367 కోట్లకు పైగా ఉచిత బస్సు ప్రయాణాలు చేశారని పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఈ పథకం ద్వారా మహిళలు దాదాపు రూ.13 వేల కోట్లు ఆదా చేసుకున్నారని పేర్కొన్నారు. ప్రతి గ్రామానికి ఆర్టీసీ బస్సు చేరేలా, ప్రజలకు మెరుగైన రవాణా సదుపాయాలు అందుబాటులో ఉండేలా ప్రభుత్వం కృషి చేస్తోందని చెప్పారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా ఆర్టీసీ సేవలను విస్తరిస్తూ, గ్రామీణ ప్రాంతాల్లో రవాణా వ్యవస్థను మరింత బలోపేతం చేయడంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని మంత్రి వివరించారు. ధర్మపురి ప్రాంత అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, ప్రయాణికుల సౌకర్యాల మెరుగుదలకు అవసరమైన చర్యలు కొనసాగిస్తామని స్పష్టం చేశారు.

# రాష్ట్ర రాజధానుల నుంచి నగరాలను పాలించలేం పట్టణ ప్రభుత్వాలకు అధికారాల బదలాయింపు అవసరం నీతి ఆయోగ్ సభ్యుడు రాజీవ్ గౌబా

**న్యూఢిల్లీ, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 25:**




దేశ ఆర్థిక వృద్ధికి కేంద్రాలుగా నగరాలు ఎదగాలంటే పట్టణ ప్రభుత్వాలకు పూర్తిస్థాయి అధికారాలు, ఆర్థిక వనరులు కల్పించాలని నీతి ఆయోగ్ సభ్యుడు రాజీవ్ గౌబా అన్నారు. రాష్ట్ర రాజధానుల నుంచి నగరాలను సమర్థంగా పాలించలేమని స్పష్టం చేశారు. రెండో జాతీయ పట్టణ సదస్సు ముగింపు సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. వికసిత్ భారత్--2047 లక్ష్య సాధనకు పట్టణ పాలన, ప్రణాళిక, ఆర్థిక వ్యవస్థల్లో సమగ్ర సంస్కరణలు అవసరమని పేర్కొన్నారు.

ప్రస్తుతం సుమారు 50 కోట్లుగా ఉన్న దేశ పట్టణ జనాభా 2050 నాటికి 85 కోట్లకు చేరుతుందని అంచనా వేశారు. అప్పటికి దేశ జనాభాలో దాదాపు సగం మంది పట్టణాల్లో నివసించే అవకాశం ఉందన్నారు. పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా మౌలిక సదుపాయాలు, గృహాలు, ప్రాథమిక సేవలు అందించేందుకు నగరాల ప్రణాళిక, పాలన, నిధుల సమీకరణ విధానాల్లో మార్పులు తీసుకురావాలని సూచించారు.

నగర మేయర్లను ప్రజలు నేరుగా ఎన్నుకునే విధానం ప్రవేశపెట్టి, ఐదేళ్ల పదవీకాలం కల్పించాలని గౌబా ప్రతిపాదించారు. మేయర్ ఆధ్వర్యంలోని మండలి విధానాన్ని అమలు చేయడంతో పాటు మున్సిపల్ ఎన్నికలు సకాలంలో నిర్వహించాలన్నారు. రాజ్యాంగంలోని 74వ సవరణకు అనుగుణంగా మాస్టర్ ప్లానింగ్, నీటి సరఫరా, అగ్నిమాపక సేవలు, ట్రాఫిక్ తదితర 18 విధులను పట్టణ స్థానిక సంస్థలకు రాష్ట్రాలు బదలాయించాలని కోరారు. స్థానిక అవసరాలకు స్పందించే అధికారాలు, సంస్థాగత సామర్థ్యం ఉన్నప్పుడే ప్రజల భాగస్వామ్యం అర్థవంతంగా ఉంటుందని చెప్పారు.

మున్సిపాలిటీల ఆదాయం తక్కువగా ఉన్న నేపథ్యంలో ఆస్తిపన్ను, సేవా రుసుముల వసూళ్లను మెరుగుపరచాలని సూచించారు. రాష్ట్ర ఆర్థిక సంఘాలను క్రమం తప్పకుండా ఏర్పాటు చేసి, పట్టణ స్థానిక సంస్థలకు తగిన నిధుల బదలాయింపు జరిగేలా చూడాలన్నారు.

పట్టణ ప్రణాళికల్లోనూ సంస్కరణలు అవసరమని గౌబా పేర్కొన్నారు. భవన నిర్మాణ విస్తీర్ణ నిష్పత్తి పరిమితులు, నిర్మాణ నిబంధనలను సంస్కరించి భూమి లభ్యతను పెంచాలని సూచించారు. నివాస, వాణిజ్య అవసరాలకు అనువైన మిశ్రమ భూ వినియోగం, ప్రజా రవాణా కేంద్రాల చుట్టూ అభివృద్ధి, భూ సమీకరణ విధానాలను ప్రోత్సహించాలన్నారు. వలస కార్మికులు, పారిశ్రామిక శ్రామికులు, విద్యార్థులు, యువ ఉద్యోగులకు అందుబాటు ధరల్లో అద్దె గృహాలు కల్పించేందుకు రాష్ట్రాలు ఆదర్శ అద్దె చట్టాన్ని స్వీకరించాలని కోరారు.

పట్టణ రంగానికి బడ్జెట్ కేటాయింపులు పదిరెట్లు పెరిగాయని, మెట్రో రైలు--బస్సు వ్యవస్థలపై సుమారు రూ.3.7 లక్షల కోట్ల పెట్టుబడులు పెట్టినట్లు తెలిపారు. నగరాలను వృద్ధి కేంద్రాలుగా తీర్చిదిద్దేందుకు 2025--26 బడ్జెట్‌లో ప్రకటించిన రూ.లక్ష కోట్ల అర్బన్ ఛాలెంజ్ ఫండ్‌ను ప్రస్తావించారు.

రాష్ట్రాలు కొత్త మున్సిపల్ చట్టాల ద్వారా ఈ సంస్కరణలను అమలు చేయవచ్చని గౌబా అన్నారు. పట్టణ పథకాల కింద అందించే సహాయాన్ని సంస్కరణల అమలుతో అనుసంధానించాలని కేంద్ర గృహనిర్మాణ, పట్టణ వ్యవహారాల మంత్రిత్వ శాఖకు సూచించారు. అధికారాలు కలిగిన పట్టణ ప్రభుత్వాలతోనే వికసిత రాష్ట్రాలు, వికసిత భారత్ లక్ష్యాలను చేరుకోగలమని స్పష్టం చేశారు.

# విద్యతోనే ఉన్నత భవిష్యత్తు

**ఎస్సీ వర్గీకరణ ఫలాలను విద్యార్థులు అందిపుచ్చుకోవాలి ఎమ్మార్పీఎస్ ఆలేరు నియోజకవర్గ ఇన్‌చార్జి నల్ల చంద్ర స్వామి మాదిగ**

**ఆత్మకూరు(ఎం), ట్రైనెట్ న్యూస్:**





విద్యతోనే భవిష్యత్తు ఉన్నతంగా మారుతుందని, ప్రతి మాదిగ విద్యార్థి క్రమశిక్షణతో చదువుకొని ఎస్సీ వర్గీకరణ ఫలాలను అందిపుచ్చుకోవాలని ఎమ్మార్పీఎస్ ఆలేరు నియోజకవర్గ ఇన్‌చార్జి, ఎంఎస్పీ మాజీ జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ పిలుపునిచ్చారు. యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం రహీంఖాన్‌పేట గ్రామంలో మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ (ఎంఎస్ఎఫ్) నూతన కమిటీల ఎన్నిక సందర్భంగా నిర్వహించిన సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు గ్రామ, మండల స్థాయిలో ఎంఎస్ఎఫ్ కమిటీల నిర్మాణంలో భాగంగా ఈ సమావేశాన్ని నిర్వహించారు. ఎంఎస్పీ మండల అధ్యక్షులు జిట్టా యాదగిరి మాదిగ, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు గురుకు యాదగిరి మాదిగ ఆధ్వర్యంలో విద్యార్థినీ విద్యార్థులతో సమావేశం ఏర్పాటు చేశారు.

ఈ సందర్భంగా నల్ల చంద్ర స్వామి మాదిగ మాట్లాడుతూ.. మాదిగ జాతి అభ్యున్నతికి జీవితాన్ని అంకితం చేసిన మంద కృష్ణ మాదిగ అలుపెరుగని పోరాటంతో ఎస్సీ వర్గీకరణ సాధించారని పేర్కొన్నారు. ఆ ఫలాలు మాదిగ, ఉపకులాల విద్యార్థులకు అందాలంటే ఉన్నత విద్యను అభ్యసించాలని సూచించారు. విద్యార్థులెవరూ మధ్యలో చదువు మానేయవద్దని, విద్యాసంస్థల్లో సమస్యలు ఎదురైతే ఎంఎస్ఎఫ్ కమిటీ దృష్టికి తీసుకురావాలని కోరారు. పట్టుదలతో చదివి తల్లిదండ్రుల కలలను సాకారం చేయాలని పిలుపునిచ్చారు.అనంతరం ఎంఎస్ఎఫ్ బాలుర, బాలికల నూతన కమిటీలను ఎన్నుకున్నారు.

బాలుర కమిటీ: అధ్యక్షుడిగా బూడిద పవన్ మాదిగ, అధికార ప్రతినిధిగా గురుకు జశ్వంత్ మాదిగ, ప్రధాన కార్యదర్శిగా బూడిద మనోజ్ కుమార్ మాదిగ, ఉపాధ్యక్షుడిగా గాదె క్రాంతి మాదిగ, కార్యదర్శిగా జిట్టా శ్రీమంజునాథ మాదిగ ఎన్నికయ్యారు. కార్యవర్గ సభ్యులుగా గంధమల తనుష్ మాదిగ, గురుకు జయాంశ్ మాదిగ, బూడిద విశాల్ మాదిగ, గంధమల తేజ మాదిగ, చింతల ఫన్నీ మాదిగ ఎన్నికయ్యారు.బాలికల కమిటీ: అధ్యక్షురాలిగా బూడిద లోకేశ్వరి మాదిగ, అధికార ప్రతినిధిగా జిట్టా ఛాయశ్రీ మాదిగ, ప్రధాన కార్యదర్శిగాబూడిద భవిత మాదిగ, ఉపాధ్యక్షురాలిగా బూడిద స్నేహ మాదిగ, కార్యదర్శిగా జిట్టా యమునాశ్రీ మాదిగ ఎన్నికయ్యారు. కార్యవర్గ సభ్యులుగా గంధమల ధనలక్ష్మి మాదిగ, గురుకు సంహిత మాదిగ, బూడిద లోహిత మాదిగ, గంధమల జాను మాదిగ ఎన్నికయ్యారు.

ఈ కార్యక్రమంలో బూడిద ఆంజనేయులు మాదిగ, మండల నాయకులు బూడిద నర్సింహ్మా మాదిగ, గురుకు విజయ్ మాదిగ, బూడిద విజయ్ మాదిగ, పత్తెపురం వంశీ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ సంస్కృతికి ప్రవాసులే రాయబారులు స్విట్జర్లాండ్‌లో బతుకమ్మ--దసరా వేడుకల్లో మంత్రి జూపల్లి కృష్ణారావు

**నల్గొండ, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 25:**






మాతృభూమికి వేల కిలోమీటర్ల దూరంలో ఉన్నా తెలంగాణ పండుగలను సంప్రదాయబద్ధంగా జరుపుకుంటున్న ప్రవాసులే నిజమైన సాంస్కృతిక రాయబారులని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్, పురావస్తు శాఖల మంత్రి జూపల్లి కృష్ణారావు కొనియాడారు. స్విట్జర్లాండ్‌లోని బెర్న్ నగరంలో స్విట్జర్లాండ్ తెలుగు అసోసియేషన్ నిర్వహించిన బతుకమ్మ--దసరా వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.తెలంగాణ ప్రభుత్వ భాషా సాంస్కృతిక శాఖ, పర్యాటక--సాంస్కృతిక మంత్రిత్వ శాఖ సహకారంతో నిర్వహించిన ఈ వేడుకల్లో తెలంగాణ ఆడబిడ్డలు బతుకమ్మలతో మంత్రికి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా జూపల్లి మాట్లాడుతూ.. విదేశాల్లోనూ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను కొనసాగిస్తున్న ప్రవాసులను అభినందించారు. భారత్--స్విట్జర్లాండ్ దేశాల మధ్య సాంస్కృతిక, పర్యాటక సంబంధాలు మరింత బలోపేతమయ్యేలా కృషి చేయాలని పిలుపునిచ్చారు.స్విట్జర్లాండ్ తెలుగు అసోసియేషన్ అధ్యక్షుడు వేదాంతం కిరణ్, కార్యదర్శి హరిప్రసాద్, కోశాధికారి బావిగడ్డ బ్రహ్మానందరెడ్డితో పాటు గురుదయాళ్, అభినాష్, నగేష్, రాజు, మురళి తదితరులు కార్యక్రమాన్ని నిర్వహించారు.

# స్క్రాప్ విక్రయంతో ఎన్ఎల్సీకి రూ.3.12 కోట్ల ఆదాయం ప్రత్యేక ప్రచారం--6లో కీలక లక్ష్యాలను అధిగమించిన సంస్థ

**న్యూఢిల్లీ, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 25:**
స్వచ్ఛత, నిరుపయోగ సామగ్రి తొలగింపు లక్ష్యంగా చేపట్టిన ప్రత్యేక ప్రచారం--6లో ఎన్ఎల్సీ ఇండియా లిమిటెడ్ కీలక లక్ష్యాలను అధిగమించింది. అక్టోబర్ 23 నాటికి 1,272 మెట్రిక్ టన్నుల స్క్రాప్‌ను విక్రయించి రూ.3,11,89,078 ఆదాయం సమకూర్చుకున్నట్లు సంస్థ వెల్లడించింది.దేశవ్యాప్తంగా కేంద్ర మంత్రిత్వ శాఖలు, ప్రభుత్వ రంగ సంస్థల్లో పరిపాలనా సంస్కరణలు, ప్రజా ఫిర్యాదుల విభాగం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం కొనసాగుతోంది. ఇందులో భాగంగా ఎన్ఎల్సీ తన యూనిట్లు, ప్రాంతీయ కార్యాలయాలు, సంయుక్త సంస్థల్లో స్వచ్ఛత కార్యక్రమాలు చేపడుతోంది.
తొలుత 145 ప్రదేశాల్లో పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించాలని లక్ష్యంగా పెట్టుకోగా, 180 ప్రదేశాల్లో నిర్వహించినట్లు సంస్థ తెలిపింది. నిరుపయోగ సామగ్రిని తొలగించడం ద్వారా 24,15,786 చదరపు అడుగుల స్థలాన్ని అందుబాటులోకి తీసుకురావాలన్న లక్ష్యాన్ని అధిగమించి, 24,96,193 చదరపు అడుగుల స్థలాన్ని వినియోగానికి సిద్ధం చేసింది. అలాగే 1,266.22 మెట్రిక్ టన్నుల స్క్రాప్ తొలగింపు లక్ష్యానికి మించి 1,272 మెట్రిక్ టన్నులను తొలగించింది.
ఈ--వ్యర్థాల నిర్వహణ నిబంధనలు--2022కు అనుగుణంగా ఎలక్ట్రానిక్ వ్యర్థాల సేకరణ, వర్గీకరణ, పర్యావరణహిత తొలగింపునకు ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తోంది. సెప్టెంబర్ 15 నుంచి 30 వరకు సన్నాహక దశలో లక్ష్యాలను నిర్దేశించగా, అక్టోబర్ 2న ప్రారంభమైన అమలు దశ ఈ నెల 31 వరకు కొనసాగనుంది.

# “విశ్రాంతి లేని డబ్బు సంపాదన ఆరోగ్యానికి ప్రమాదం. డబ్బు లేని విశ్రాంతి జీవితానికే ప్రమాదం”

**ట్రైనెట్ న్యూస్ శశిమోహన కాంతి కిరణం...**

**మనీ(డబ్బు) లోనె ఉందిరా మోహమన్నది...**
**డబ్బు లేక కుదరదు ఏ జబ్బు అన్నది**




నిజమే డబ్బు అవసరమే. నేడు ఆధునిక మానవ జీవితం పూర్తిగా డబ్బు చుట్టూనే తిరుగుతున్నది. మనిషి ...జీవన ప్రమాణాల మెరుగు కోసం, సమాజంలో హోదా కోసం ,పిల్లల భవిష్యత్తు కోసం పగలు రాత్రి తేడా లేకుండా శ్రమిస్తూనే ఉన్నాడు. అయితే ఈ పరుగు పందెంలో తన ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేస్తున్నాడు. కేవలం సంపాదన వెనక పరిగెడుతూ ఉంటే ,విశ్రాంతి లేకుంటే శరీరం మనసు ఎంతవరకు దెబ్బతింటాయో అన్నది ప్రతి మనిషి ఆలోచించాల్సిన విషయం. ఎంత డబ్బు ఉన్నా అనుభవించడానికి ఆరోగ్యం లేకపోతే ఆ సంపాదన నిరర్థకం. ఈనాడు ఈ ఆధునిక యుగంలో కార్పొరేట్ ఉద్యోగాలు, వ్యాపారాల వలన సమయపాలన కరువైంది. 10 నుండి 12 గంటల వరకు నిరంతరం పనిచేయాల్సి ఉంటున్నది. పని ఒత్తిడి, నిద్రలేమి వంటివి జీవితంలో భాగం అయిపోయాయి. కేవలం డబ్బు సంపాదన మీదే దృష్టి పెట్టడం వల్ల శరీరం మీద విపరీతమైన ఒత్తిడి పెరిగిపోతున్నది. వీటివల్ల గుండె జబ్బులు, రక్తపోటు పెరిగి వయసు తేడా లేకుండా చిన్న వయసులోనే గుండెపోటు వచ్చే ప్రమాదం కూడా పెరుగుతున్నది. మానసిక అలసటతో చిరాకు, డిప్రెషన్ వంటివి కూడా పెరిగిపోతున్నాయి. సమయానికి సరైన ఆహారం లేకపోవడం, నిద్ర లేకపోవడం వలన ఊబకాయం, మధుమేహం వంటి దీర్ఘకాలిక రోగాల బారిన కూడా పడుతున్నారు. పైగా డబ్బు సంపాదన పిచ్చిలో పడి బంధాలకు కూడా దూరమవుతున్నారు. భార్యాభర్తల మధ్య దూరం, తల్లిదండ్రులకి పిల్లలకి మధ్య దూరం, బంధాలు.... అనుబంధాలకు దూరం పెరిగిపోతున్నాయి. కలకాలం కలిసి మెలిసి ఉండవలసిన భార్య భర్తల మధ్య కూడా దూరం పెరిగిపోయి తప్పుడు స్నేహాలు, తప్పుడు బంధాలు ఏర్పడుతున్నాయి. పిల్లలతో దూరం పెరిగినందువల్ల ,వారి అలవాట్లు వారు ఏ దారులలో వెళు తున్నారు, ఎటువంటి వారితో స్నేహం చేస్తున్నారు, చదువు సంధ్య పట్ల ఎటువంటి శ్రద్ధ వహిస్తున్నారు అనే అవగాహన తగ్గిపోయి ఎంతో భవిష్యత్తు ఉన్న పిల్లలు సమాజంలో చీడపురుగులుగా తయారవుతున్నారు.నేటి బాలలే రేపటి పౌరులు అన్న విషయం మరుగున పడిపోయి, బంగారు భవిష్యత్తు ఉన్న చిన్నారులు రౌడీలుగా గుండాలుగా పనికిరాని వారిగా తయారవుతున్నారు. వారి జీవితం వ్యర్థమవుతూ ఉన్నది. ఈ సమస్య అనుకున్నంత చిన్నది కాదు చాలా పెద్ద సమస్య .
అలాగే డబ్బు లేని విశ్రాంతి కూడా జీవితానికే ప్రమాదం .కేవలం ఆరోగ్యం బాగుంటే సరిపోదు. సమాజంలో జీవించాలంటే ప్రతి మనిషికి ఆర్థిక స్థిరత్వం చాలా అవసరం. ఏ పని చేయకుండా సంపాదన లేకుండా కేవలం విశ్రాంతి కోరుకుంటే ఆ జీవితం వ్యర్థం, దుర్భరం. నేటి సమాజంలో ఏది ఉచితంగా లభించదు. గాలి వెలుతురు నీరు వంటివి కూడా ఈ రోజుల్లో కొనుక్కోవాల్సి వస్తున్నది. కనీస అవసరాలు అయిన కూడు, గుడ్డ, నీడ కావాలన్నా డబ్బు కావాలి. ఏ పని చేయకుండా పడుకుంటే సమాజంలో గౌరవం పోగొట్టుకోవడం ,మనిషి అప్పులకు పాలు కావటం, సంసారం చిన్నాభిన్నం కావటం తథ్యం. ఏ పని చేయకుండా బ్రతికితే ఎదురుగా ఏమీ అనలేకపోయినా మన వెనుక నైనా విమర్శిస్తారు ఎగతాళి చేస్తారు. డబ్బు లేకుంటే ప్రస్తుత పరిస్థితుల్లో ముఖ్యంగా ఆరోగ్యం విషయంలో చాలా సమస్యలు ఎదుర్కోవలసి ఉంటుంది డబ్బు లేని పక్షంలో సరైన వైద్యం అందక ప్రాణాలకే ప్రమాదం వాటిల్లుతుంది. ఒక్కోసారి పరిస్థితి చేయి దాటితే మనుషులను పోగొట్టుకోవడమే కాక, మన ప్రాణాలను కూడా పోగొట్టుకుంటాము. మన ఆర్థిక పరిస్థితి సరిగా లేకుంటే పిల్లలకు సరైన విద్యా వసతులు కల్పించలేక ,వారి భవిష్యత్తు కూడా సర్వనాశనం చేస్తాము. ఆలోచించండి పనికిరాని పుట్టుక అవసరమా. మన జీవితమే దండగ అనుకుంటే మనం పెళ్లి చేసుకొని పిల్లల్ని కని ,వారి
జీవితాలను కూడా పణంగా పెట్టి నిట్ట నిలువునా నాశనం చేస్తున్నాము. అనారోగ్యం పాలు కావటం మాత్రమే కాదు, సమాజం కుటుంబం తక్కువగా చూసినప్పుడు, హేళన చేసినప్పుడు ఆత్మ న్యూనతా భావం పెరిగిపోయి, మనిషిని ఆత్మహత్యల వైపు ప్రేరేపించే ప్రమాదం కూడా ఉంది.
కనుక మిత్రులారా కేవలం డబ్బు వెనకాలే పరిగెత్తకూడదు. అలాగని సంపాదనను వదిలేసి సోమరిగా విశ్రాంతి తీసుకోకూడదు.” ఔశీతీనబి శ్రీఅటవ ఝశ్రీఖఅషవ”. అనేది పాటించాలి. అప్పుడే జీవితం అర్థవంతంగా, సుఖమయంగా సాగుతుంది.

శుభోదయం.. శశిబాలు

# ముదిరాజ్ మహాసభ లో ఘనంగా దసరా సమ్మేళనం



**హైద్రాబాద్ , ట్రైనెట్ న్యూస్, అక్టోబర్,25.**
అక్టోబర్ 25 : తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ మహాసభ ఆధ్వర్యంలో 94వ దసరా సమ్మేళనం, ముదిరాజుల అలయ్ బలయ్, నవాడ ముత్తయ్య జయంతి వేడుకలు, శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతం, ముదిరాజ్ యువతీ యువకుల వివాహ పరిచయ వేదిక ఘనంగా నిర్వహించారు. ఆదివారం సికింద్రాబాద్ న్యూ బోయిగూడలోని ముదిరాజ్ భవన్ లో జరిగిన ఈ ఉత్సవాలకు మాజీ ఎమ్మెల్సీ, ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్, తెలంగాణ ముదిరాజ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బొర్రా జ్ఞానేశ్వర్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. నవాడ ముత్తయ్య చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాజీ ఐఏఎస్ అధికారి జగన్మోహన్ గాంధీనగర్ సిఐ సురేష్ బాబు శంషాబాద్ ఎస్సై శ్రీనివాస్ నవాడ ముత్తయ్య కుటుంబ సభ్యులతో పాటు పలువురు సామాజిక సేవకులను సన్మానించారు. కాసాని సాయి రాజేంద్రప్రసాద్ మాధురి దంపతులు శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతం నిర్వహించారు. ఉత్సవాల కమిటీ అధ్యక్షుడు గౌడుగు ఆంజనేయులు ముదిరాజ్ అధ్యక్షతన జరిగిన ఈ దసరా సమ్మేళనంలో ముదిరాజ్ మహాసభ నాయకులు చెన్నయ్య జగదీశ్వర్, దివాకర్ ప్రకాష్, ఎం.శారద, టి.శ్రీకాంత్ తోట సురేందర్, మంద శ్రీనివాస్, వెంకటేష్, ప్రసాద్, వివిధ జిల్లాల నాయకులు పాల్గొన్నారు.

# బంగాళాఖాతంలో బలపడుతున్న తుఫాను.. తెలంగాణలో మూడు రోజుల పాటు వర్షాలుల

**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 25:**
బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం క్రమంగా బలపడుతూ తుఫానుగా మారే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ (ఐఎండీ) వెల్లడించింది. ఈ నెల 28న ఆంధ్రప్రదేశ్ తీరాన్ని తీవ్ర తుఫాను రూపంలో దాటే అవకాశముందని అంచనా వేసింది. మరోవైపు, తెలంగాణ రాష్ట్రంలో రానున్న మూడు రోజుల పాటు అక్కడక్కడ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది.

**బంగాళాఖాతంలో బలపడుతున్న వాయుగుండం**

తూర్పు-మధ్య, దానిని ఆనుకుని ఉన్న ఆగ్నేయ బంగాళాఖాతంలో కొనసాగుతున్న వాయుగుండం ఆదివారం ఉదయం 8.30 గంటలకు 15.3 డిగ్రీల ఉత్తర అక్షాంశం, 91.2 డిగ్రీల తూర్పు రేఖాంశం వద్ద కేంద్రీకృతమై ఉంది. ఇది విజయపురానికి ఉత్తర-వాయవ్యంగా 440 కిలోమీటర్లు, విశాఖపట్నానికి తూర్పు-ఆగ్నేయంగా 880 కిలోమీటర్లు, కాకినాడకు 980 కిలోమీటర్లు, మచిలీపట్నానికి 1,080 కిలోమీటర్లు, బాపట్లకు 1,150 కిలోమీటర్ల దూరంలో ఉన్నట్లు వాతావరణ శాఖ వివరించింది. ఈ వాయుగుండం తొలుత దక్షిణ దిశగా కదిలి తీవ్ర వాయుగుండంగా బలపడనుంది. అనంతరం దిశ మార్చుకుని పశ్చిమ-వాయవ్య దిశగా ప్రయాణించే అవకాశం ఉంది. ఈ క్రమంలో సోమవారం ఉదయానికి తుఫానుగా, మంగళవారం ఉదయానికి తీవ్ర తుఫానుగా బలపడవచ్చని అంచనా వేస్తున్నారు.

**28న ఏపీ తీరాన్ని దాటే అవకాశం**

ఈ తుఫాను మరింత బలపడి తీవ్ర తుఫానుగా మారి, ఈ నెల 28వ తేదీ ఉదయానికి ఆంధ్రప్రదేశ్ తీరానికి సమీపంలోని పశ్చిమ-మధ్య బంగాళాఖాతానికి చేరుకునే అవకాశం ఉంది. అదే రోజు బాపట్ల, విశాఖపట్నం మధ్య ఆంధ్రప్రదేశ్, యానాం తీరాలను దాటవచ్చని వాతావరణ శాఖ అంచనా వేసింది. తీరం దాటే సమయంలో గంటకు 115 నుంచి 125 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచే అవకాశం ఉంది. గరిష్ఠంగా గంటకు 140 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీచవచ్చని హెచ్చరించింది. తుఫాను కదలికలు, తీవ్రతను వాతావరణ శాఖ నిరంతరం పర్యవేక్షిస్తోంది.

**తెలంగాణలో మూడు రోజుల పాటు వర్షాలు**

బంగాళాఖాతంలో ఏర్పడిన వాతావరణ వ్యవస్థ ప్రభావంతో తెలంగాణలోనూ వర్షాలు కురిసే అవకాశముంది. ఆదివారం, సోమవారం రాష్ట్రంలోని కొన్ని ప్రాంతాల్లో తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. మంగళవారం అక్కడక్కడ తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే సూచనలు ఉన్నాయని పేర్కొంది.

# స్క్రాప్ విక్రయంతో ఎన్ఎల్సీకి రూ.3.12 కోట్ల ఆదాయం ప్రత్యేక ప్రచారం--6లో కీలక లక్ష్యాలను అధిగమించిన సంస్థ

**న్యూఢిల్లీ, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 25:**
స్వచ్ఛత, నిరుపయోగ సామగ్రి తొలగింపు లక్ష్యంగా చేపట్టిన ప్రత్యేక ప్రచారం--6లో ఎన్ఎల్సీ ఇండియాలిమిటెడ్ కీలక లక్ష్యాలను అధిగమించింది. అక్టోబర్ 23 నాటికి 1,272 మెట్రిక్ టన్నుల స్క్రాప్‌ను విక్రయించి రూ.3,11,89,078 ఆదాయం సమకూర్చుకున్నట్లు సంస్థ వెల్లడించింది. దేశవ్యాప్తంగా కేంద్ర మంత్రిత్వ శాఖలు, ప్రభుత్వ రంగ సంస్థల్లో పరిపాలనా సంస్కరణలు, ప్రజా ఫిర్యాదుల విభాగం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం కొనసాగుతోంది. ఇందులో భాగంగా ఎన్ఎల్సీ తన యూనిట్లు, ప్రాంతీయ కార్యాలయాలు, సంయుక్త సంస్థల్లో స్వచ్ఛత కార్యక్రమాలు చేపడుతోంది. తొలుత 145 ప్రదేశాల్లో పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించాలని లక్ష్యంగా పెట్టుకోగా, 180 ప్రదేశాల్లో నిర్వహించినట్లు సంస్థ తెలిపింది. నిరుపయోగ సామగ్రిని తొలగించడం ద్వారా 24,15,786 చదరపు అడుగుల స్థలాన్ని అందుబాటులోకి తీసుకురావాలన్న లక్ష్యాన్ని అధిగమించి, 24,96,193 చదరపు అడుగుల స్థలాన్ని వినియోగానికి సిద్ధం చేసింది. అలాగే 1,266.22 మెట్రిక్ టన్నుల స్క్రాప్ తొలగింపు లక్ష్యానికి మించి 1,272 మెట్రిక్ టన్నులను తొలగించింది.ఈ--వ్యర్థాల నిర్వహణ నిబంధనలు--2022కు అనుగుణంగా ఎలక్ట్రానిక్ వ్యర్థాల సేకరణ, వర్గీకరణ, పర్యావరణహిత తొలగింపునకు ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తోంది. సెప్టెంబర్ 15 నుంచి 30 వరకు సన్నాహక దశలో లక్ష్యాలను నిర్దేశించగా, అక్టోబర్ 2న ప్రారంభమైన అమలు దశ ఈ నెల 31 వరకు కొనసాగనుంది.







# కార్మికుల సంక్షేమమే కాకా వెంకటస్వామి లక్ష్యం: మంత్రి వివేక్ వెంకటస్వామి





**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 25**
కార్మికుల సంక్షేమం కోసం ఎలాంటి ఒత్తిళ్లనైనా ఎదుర్కొన్న నాయకుడు కాకా వెంకటస్వామి అని మంత్రి వివేక్ వెంకటస్వామి అన్నారు. కార్మికులకు పెన్షన్ పథకం అమలు చేస్తే పరిశ్రమలు మూతపడతాయని పారిశ్రామికవేత్తలు ఒత్తిడి తెచ్చినప్పటికీ, తన తండ్రి కార్మికుల ప్రయోజనాలకే ప్రాధాన్యమిచ్చారని గుర్తుచేశారు. ఈ విషయాన్ని తండ్రి దృష్టికి తీసుకెళ్లినప్పుడు, కార్మికుల సంక్షేమం విషయంలో రాజీ పడేది లేదని స్పష్టం చేస్తూ తనను అక్కడి నుంచి వెళ్లిపోవాలని చెప్పారని వివరించారు. పరిశ్రమల ఒత్తిళ్ల కంటే కార్మికులకు సామాజిక భద్రత కల్పించడమే కాకా వెంకటస్వామికి ముఖ్యమని పేర్కొన్నారు. పెద్దపల్లి లో తెలంగాణ హమాలీ వర్కర్స్ యూనియన్ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. తాను కూడా తండ్రి చూపిన మార్గంలోనే నడుస్తున్నానని మంత్రి వివేక్ వెంకటస్వామి తెలిపారు. కాకా వెంకటస్వామిపై ప్రజలు ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ హమాలి కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కార్మికుల హక్కుల విషయంలో రాజీ పడకుండా, వారికి న్యాయం జరిగే వరకు పోరాడుతానని స్పష్టం చేశారు.

# ముదిరాజ్ మహాసభ లో ఘనంగా దసరా సమ్మేళనం

**హైద్రాబాద్ , ట్రైనెట్ న్యూస్, అక్టోబర్,25.అక్టోబర్ 25 :**
తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ మహాసభ ఆధ్వర్యంలో 94వ దసరా సమ్మేళనం, ముదిరాజుల అలయ్ బలయ్, నవాడ ముత్తయ్య జయంతి వేడుకలు, శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతం, ముదిరాజ్ యువతీ యువకుల వివాహ పరిచయ వేదిక ఘనంగా నిర్వహించారు.
ఆదివారం సికింద్రాబాద్ న్యూ బోయిగూడలోని ముదిరాజ్ భవన్ లో జరిగిన ఈ ఉత్సవాలకు మాజీ ఎమ్మెల్సీ, ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్, తెలంగాణ ముదిరాజ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బొర్రా జ్ఞానేశ్వర్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. నవాడ ముత్తయ్య చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాజీ ఐఏఎస్ అధికారి జగన్మోహన్ గాంధీనగర్ సిఐ సురేష్ బాబు శంషాబాద్ ఎస్సై శ్రీనివాస్ నవాడ ముత్తయ్య కుటుంబ సభ్యులతో పాటు పలువురు సామాజిక సేవకులను సన్మానించారు. కాసాని సాయి రాజేంద్రప్రసాద్ మాధురి దంపతులు శ్రీ



సత్యనారాయణ స్వామి వ్రతం నిర్వహించారు. ఉత్సవాల కమిటీ అధ్యక్షుడు గౌడుగు ఆంజనేయులు ముదిరాజ్ అధ్యక్షతన జరిగిన ఈ దసరా సమ్మేళనంలో ముదిరాజ్ మహాసభ నాయకులు చెన్నయ్య జగదీశ్వర్, దివాకర్ ప్రకాష్, ఎం.శారద, టి.శ్రీకాంత్ తోట సురేందర్, మంద శ్రీనివాస్, వెంకటేష్, ప్రసాద్, వివిధ జిల్లాల నాయకులు పాల్గొన్నారు.

ట్రైనెట్ న్యూస్
నిజం • బాధ్యత • నిబద్ధత
తెలుగు దిన పత్రిక
సోమవారం, అక్టోబర్,26, 2026
www.trinetnews.com

# కూటమితోనే అభివృద్ధి

## రాష్ట్ర కాపు కార్పొరేషన్ చైర్మన్ కొత్తపల్లి సుబ్బారాయుడు

ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 25:

ప్రజలు ఆశించిన అభివృద్ధి జరగాలంటే కూటమి ప్రభుత్వం వల్లే సాధ్యమని కాపు కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్ కొత్తపల్లి సుబ్బారాయుడు అన్నారు. శనివారం స్థానిక 29వ వార్డు జనసేన అభ్యర్థి గంటా నాగ దుర్గాదేవి తో కలిసి ఆయన ఇంటింటి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా కొత్తపల్లి మాట్లాడుతూ పట్టణంలోని ఏ వార్డుకి వెళ్లిన కూటమి అభ్యర్థులకు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని ఆయన చెప్పారు. ఆయా వార్డుల్లోని ప్రజలు ముందుకు వచ్చి కూటమిఅభ్యర్థులనుఅత్యధిక మెజార్టీతో గెలిపించుకుంటామని చెప్తున్నారని ఆయన అన్నారు. నరసాపురం పట్టణంలో డంపింగ్ యార్డ్ సమస్య ఉందని దాని పరిష్కారానికి చిత్తశుద్ధితో కృషి చేస్తామన్నారు. మున్సిపల్ చైర్పర్సన్ అభ్యర్థిగా



కొత్తపల్లి శైలజకు గ్లాసు గుర్తుపై 29వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి గంటా నాగ దుర్గాదేవిలకు ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆంధ్రప్రదేశ్ రాజకీయాలు -- వడ్డెర్ల రాజ్యాధికార ఆకాంక్షలు మరియు ప్రత్యేక బీసీ పార్టీ హెచ్చరిక



ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 25:

ఐదు ఎంపీ మరియు పది ఎమ్మెల్యే సీట్ల కోసం పోరాటం: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజకీయాల్లో దశాబ్దాలుగా వెనుకబడి ఉన్న వడ్డెర్ల వర్గానికి చట్టసభల్లో సముచిత స్థానం దక్కాలని, 2029 నాటికి రాష్ట్రవ్యాప్తంగా కనీసం 5 ఎంపీ స్థానాలు మరియు 10 ఎమ్మెల్యే స్థానాలను కేటాయించాలని ఆ వర్గం గట్టిగా డిమాండ్ చేస్తోంది. రాజకీయ భాగస్వామ్యమే లక్ష్యంగా కొట్లాట: కేవలం ఓటు బ్యాంకుగానే కాకుండా రాజ్యాధికారంలో భాగస్వాములు కావాలని వడ్డెర్ల ప్రజలు, కుల సంఘాలు ఏకమై రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమబావుటా ఎగరవేయాలని నిర్ణయించుకున్నాయి.

ఏ పార్టీకైనా షరతులతో కూడిన మద్దతు: రాష్ట్రంలో అధికారంలోకి రావాలని చూస్తున్న ఏ రాజకీయ పార్టీ అయినా---టీడీపీ, వైఎస్సార్‌సీపీ, జనసేన లేదా బీజేపీ---ఎవరైనా సరే వడ్డెర్ల డిమాండ్లను అంగీకరించి ఈ సీట్లను కేటాయిస్తేనే తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని, లేనిచో రాజకీయంగా తగిన గుణపాఠం చెబుతామని స్పష్టం చేస్తున్నారు. ప్రత్యేక బీసీ పార్టీ ఏర్పాటు మరియు అధికారమే లక్ష్యంగా హెచ్చరిక: ఒకవేళ ప్రధాన రాజకీయ పార్టీలు ఏవీ కూడా వడ్డెర్ల డిమాండ్లను పట్టించుకోకపోతే, ఎస్సీ, ఎస్టీ, బీసీ మరియు మైనారిటీ వర్గాలన్నింటినీ కలుపుకుని ఒక శక్తివంతమైన ప్రత్యేక బీసీ పార్టీని ఏర్పాటు చేసి నేరుగా మేమే అధికారంలోకి వస్తామని హెచ్చరిస్తున్నారు. రెండు తెలుగు రాష్ట్రాల్లోని అన్నివర్గాల ప్రజలను ఏకం చేసి ఈ ఉద్యమాన్ని చేపడితే సంప్రదాయ పార్టీల గుండెల్లో రైళ్లు పరిగెత్తడం ఖాయమని స్పష్టం చేస్తున్నారు.

# తిరుమలలో రేపు ఘనంగా పౌర్ణమి గరుడ సేవ.. ఏర్పాట్లు పూర్తి చేసిన ఆలయ అధికారులు!

ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 25:

కలియుగ ప్రత్యక్ష దైవమైన తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామివారి ఆలయంలో పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకుని నిర్వహించే గరుడ సేవకు సర్వం సిద్ధమైంది. రేపు (అక్టోబర్ 26) జరగనున్న ఈ పవిత్ర సేవను అత్యంత వైభవంగా నిర్వహించేందుకు టీటీడీ అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు.

?రేపు రాత్రి 7 గంటల నుండి 9 గంటల మధ్యలో సర్వాలంకార భూషితుడైన శ్రీ మలయప్పస్వామి వారు స్వర్ణకాంతిలీనుతున్న దివ్య గరుడ వాహనంపై అధిరోహించి తిరుమాడ వీధుల్లో విహరించనున్నారు. పౌర్ణమి వెన్నెల వెలుగుల మధ్య జరిగే ఈ అద్భుత ఘట్టాన్ని తిలకించేందుకు రెండు తెలుగు రాష్ట్రాల నుంచి కాకుండా దేశ విదేశాల నుంచి వేలాదిగా భక్తులు తిరుమలకు తరలివచ్చే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు.

భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, తోపులాటలు చోటుచేసుకోకుండా



అధికారులు పకడ్బందీ భద్రతా ఏర్పాట్లు చేపట్టారు. అలాగే తిరుమాడ వీధుల్లో వేచి ఉండే భక్తుల సౌకర్యార్థం తాగునీరు, మజ్జిగ మరియు ప్రాథమిక వైద్య సేవలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటున్నట్లు ఆలయ వర్గాలు వెల్లడించాయి.

# ఇంటి నిర్మాణానికి గోలి శ్రీనివాస్ రెడ్డి రూ.10 వేల ఆర్థిక సహాయం



ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 25:

మండల పరిధిలోని రాచూర్ గ్రామానికి చెందిన మల్లోజు మంజుల ఇంటి నిర్మాణం కోసం తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి ఆదివారం రూ.10,000 ఆర్థిక సహాయం అందజేశారు. భవిష్యత్తులోనూ తన సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు.

ఈ కార్యక్రమంలో వెల్దండ మాజీ వైస్ ఎంపీపీ అనిల్ కుమార్, నాయకులు బుచ్చిబాబు, గూళ్ల వెంకటేష్, పవన్ తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించిన ప్రజా ట్రస్ట్ చైర్మన్ మోహన్‌రావు పాటిల్





ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 25:

తానూర్ మండలం జవుల (బి) గ్రామానికి చెందిన ఆశుతోష్ (శివా) అకాల మరణం పట్ల ప్రజా ట్రస్ట్ చైర్మన్, బీజేపీ సీనియర్ నాయకులు బోస్లే మోహన్‌రావు పాటిల్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.శివా మృతి వార్త తెలుసుకున్న వెంటనే మోహన్‌రావు పాటిల్ హుటాహుటిన ఆయన నివాసానికి వెళ్లి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. మృతికి గల కారణాలను కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. ఈ విషాద ఘటనతో కుటుంబం తీవ్ర దుఃఖంలో ఉందని, వారికి అండగా ఉండాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.

అనంతరం కుటుంబ సభ్యులకు ధైర్యం చెబుతూ, ఈ విషాద సమయంలో మనోధైర్యంతో ఉండాలని సూచించారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. కష్టకాలంలో కుటుంబానికి తాను అండగా ఉంటానని, అవసరమైన సహాయ సహకారాలు అందిస్తానని భరోసా ఇచ్చారు.

ఈ సందర్భంగా మృతుడి ఆత్మకు శాంతి చేకూరాలని, బాధిత కుటుంబ సభ్యులకు ఈ కష్టకాలాన్ని తట్టుకునే శక్తిని భగవంతుడు ప్రసాదించాలని ఆకాంక్షించారు. యువకుడైన శివా అకాల మరణం గ్రామంలో తీవ్ర విషాదాన్ని నింపిందని, ఆయన మరణం కుటుంబానికి తీరని లోటని అన్నారు.

# కోటప్పకొండ, పాప విమోచన స్వామి మెట్ల మార్గానికి రూ. 100 కోట్లు కేటాయించాలి: ప్రజల సమస్యలపై ప్రత్యేక కథనం

ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 25:

పల్నాడు జిల్లా కోటప్పకొండ త్రికోటేశ్వర స్వామి వారి కాడికి, పాప విమోచన స్వామి వారి కాడికి వెళ్లే మెట్ల మార్గానికి విద్యుత్ సౌకర్యం మరియు మంచి నీటి సౌకర్యం కల్పించడం కోసం రూ. 100 కోట్లు కేటాయించాలని కోరుతున్నాము.

అలాగే నిత్యన్నదానం విషయానికి వస్తే, ప్రతిరోజూ నిత్యం కిలో చొప్పున బియ్యాన్ని పైకి మోస్తే 25 కేజీల బియ్యానికి రూ. 10 ఇస్తున్నారు; ఇది కేవలం దాతల ఆర్థిక సహాయంతోనే జరుగుతోంది.రాష్ట్రంలోచంద్రబాబుముఖ్యమంత్రిగా, పవన్ కళ్యాణ్ ఉప ముఖ్యమంత్రిగా ఉన్నప్పటికీ, నిధులు కేటాయించకుండా “చూద్దాంలే, చేద్దాంలే” అని కాలయాపన చేస్తున్నారు. ఇక్కడ స్థానిక ఎమ్మెల్యే గానీ, ఎంపీ గానీ ఎవరూ పట్టించుకున్న దాఖలాలు లేవు.

ఇటువంటి నాయకులకు బుద్ధి చెప్తేనే రాబోయే తరాల భవిష్యత్తు మారుతుంది. 2029 ఎలక్షన్లలో











నిధులు కేటాయించి, ప్రభుత్వం ముందుకు వచ్చి స్వామి వారి మీద ఒట్టు వేసి అభివృద్ధి చేస్తేనే వారికి ఓట్లు వేస్తామని, లేకపోతే పల్నాడు జిల్లా ప్రజలంతా అడ్డం తిరిగి ధర్నాలు చేసే రోజులు దగ్గరలోనేఉన్నాయనిప్రజలుగట్టిగాకోరుతున్నారు. ఇప్పటికేఅన్నిధరలువిపరీతంగాపెరిగిపోయినప్పటికీ, ఈ స్వామివారి క్షేత్రానికి వచ్చి ఏ మహానుభావుడూ రూ. 100 కోట్లు నిధులు కేటాయించలేదు. పైపెచ్చునిధులుకేటాయించేందుకు ఎవరైనా కార్పొరేటర్లు గానీ, దాతలు గానీ ముందుకు వస్తే వారికి ఆలయంలో తగిన గౌరవ సూచకంగా పేరు పెట్టబడుతుంది. ఫారెస్ట్ డిపార్ట్మెంట్ అనుమతులు వచ్చినా కూడా కనీసం ఇప్పటికైనా ప్రభుత్వం మేల్కొని నిధులు కేటాయించాలని ప్రజలు కోరుకుంటున్నారు.

# మాజీ మంత్రి విడదల రాజినిని పరామర్శించిన వైఎస్సార్‌సీపీ నేతలు:



ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 25:

మాజీ మంత్రి విడదల రాజినిని పరామర్శించిన వైఎస్సార్‌సీపీనేతలు:పలనాడుజిల్లాచిలకలూరిపేటలో రాజకీయ వాతావరణం ఒక్కసారిగా వేడెక్కింది. రాష్ట్ర రాజకీయాల్లో కీలక పరిణామాల నేపథ్యంలో, చిలకలూరిపేటలో మాజీ మంత్రి విడదల రాజినిని పలువురు వైఎస్సార్‌సీపీ ప్రముఖులు, పార్టీ శ్రేణులు కలిసి పరామర్శించారు. ఈ పరామర్శ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేలు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి, గజ్జల సుధీర్ భార్గవ రెడ్డి తదితరులు ప్రత్యక్షంగా పాల్గొని ఆమెతో మాట్లాడారు. ప్రస్తుత రాజకీయ పరిస్థితులపై వారు సుదీర్ఘంగా చర్చించినట్లు తెలుస్తోంది.

కూటమి ప్రభుత్వంపై పిన్నెల్లి రామకృష్ణారెడ్డి తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు: ఈ పరామర్శ అనంతరం మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి మీడియా ముఖంగా మరియు పార్టీ నేతల సమక్షంలో కూటమి ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ప్రస్తుతం శాంతిభద్రతలు పూర్తిగా క్షీణించాయని, ఎక్కడ చూసినా చట్టాన్ని చేతుల్లోకి తీసుకునే సంస్కృతి పెరిగిపోయిందని ఆయన మండిపడ్డారు. రాష్ట్రంలో ఎలాంటి ప్రజాస్వామ్య విలువలు లేకుండా కేవలం 'జంగిల్ రాజ్యం' మాత్రమే నడుస్తోందని ఆయన తీవ్ర పదజాలంతో విమర్శించారు. ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలు గమనిస్తున్నారని ఆయన హెచ్చరించారు.

గంజాయి బ్యాచ్‌లను రంగంలోకి దించి దౌర్జన్యాలు: కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి రాష్ట్రంలో అరాచకాలు పెరిగిపోయాయని పిన్నెల్లి ఆరోపించారు. సామాన్య ప్రజలను, వైఎస్సార్‌సీపీ కార్యకర్తలను భయభ్రాంతులకు గురిచేసేందుకు అధికార పార్టీ నాయకులు అసాంఘిక శక్తులను ఆశ్రయిస్తున్నారని ఆయన స్పష్టం చేశారు. ముఖ్యంగా గంజాయి బ్యాచ్‌లను, రౌడీ మూకలను నేరుగా రంగంలోకి దించి అమాయకులపై దౌర్జన్యాలకు, భౌతిక దాడికి పాల్పడుతున్నారని ఆయన తీవ్రమైన ఆరోపణలు గుప్పించారు. పోలీసు వ్యవస్థను అడ్డుపెట్టుకుని ప్రతిపక్ష గొంతు నొక్కే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు.

బ్లేడులతో బెదిరింపులు – టీడీపీ నేతల అరాచకాలు: స్థానిక రాజకీయాలు, రాబోయే ఎన్నికలు మరియు కక్షసాధింపు చర్యల్లో భాగంగా టీడీపీ నేతలు బరితెగించి వ్యవహరిస్తున్నారని పిన్నెల్లి రామకృష్ణారెడ్డి తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ప్రత్యర్థి పార్టీల నాయకులను, స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసే ఎంపీటీసీ అభ్యర్థులను మానసికంగా క్షోభకు గురిచేస్తున్నారని చెప్పారు. “ఎన్నికల్లో పోటీ చేస్తే బ్లేడుతో గొంతు కోస్తామని” టీడీపీ నేతలు బహిరంగంగానే హెచ్చరిస్తూ, ప్రాణ భయానికి గురిచేస్తున్నారని ఆయన సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇలాంటి బెదిరింపులకు వైఎస్సార్‌సీపీ శ్రేణులు ఎట్టి పరిస్థితుల్లోనూ భయపడవని, ప్రజాస్వామ్యయుతంగా ఈ అరాచకాలను ఎదుర్కొంటామని పిన్నెల్లి స్పష్టం చేశారు.

# ఆంధ్రప్రదేశ్ -- రాష్ట్రంలో శాంతిభద్రతల క్షీణత మరియు ప్రజా వ్యతిరేకత

ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 25:

అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ప్రజాకష్టాలు: రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాతి పరిణామాలు ప్రజలను తీవ్ర ఆందోళనకు గురిచేస్తున్నాయి. ఎన్నో హామీలతో అధికార పగ్గాలు చేపట్టిన ఈ ప్రభుత్వ హయాంలో రాష్ట్రవ్యాప్తంగా శాంతిభద్రతలు పూర్తిగా దిగజారిపోయాయని, సామాన్య ప్రజలకు, ప్రతిపక్షాలకు కనీస రక్షణ లేకుండా పోయిందని ప్రజలు బహిరంగంగానే ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

పోలీసుల ఏకపక్ష వైఖరి మరియు అణచివేత: ప్రజాస్వామ్యంలో నిరసన తెలిపే హక్కును కూడా కాలరాసే విధంగా పోలీసుల తీరు తయారైంది. ప్రతిపక్షాలు ఎలాంటి ధర్నాలు, ఆందోళనలు చేపట్టకుండా అడుగడుగునా అడ్డుకుంటూ, రాష్ట్రంలోతమఇష్టారాజ్యంగాపాలన సాగిస్తున్నారు.





ప్రభుత్వంతమదేనన్న అహంకారంతో పోలీసులను అడ్డుపెట్టుకుని గొంతు నొక్కుతున్న తీరును ప్రజలు నిశితంగా గమనిస్తున్నారు.

కూటమి ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రజా ఆగ్రహం: రాష్ట్రంలో జరుగుతున్న అక్రమాలను, అణిచివేత ధోరణులను ఎదిరిస్తూ ప్రజలు, వైఎస్సార్‌సీపీ శ్రేణులు పెద్దఎత్తున ధర్నాలకు సిద్ధమవుతున్నాయి. ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలు, అసంబద్ధ పాలనపై ప్రజల్లో రోజురోజుకూఅసంతృప్తికట్టలు తెంచుకుంటోంది.

వామపక్షాల మద్దతుతో విస్తృత పోరాటాలు: సీపీఎం, సీపీఐ తదితర వామపక్షాలు మరియు వివిధ ప్రజా సంఘాలు కూడా ఈ ప్రజా వ్యతిరేక విధానాలపై గళం విప్పుతున్నాయి. ఇప్పటికైనా ప్రభుత్వం తన మొండి వైఖరిని మార్చుకోకపోతే, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మరియు కూటమి ప్రభుత్వానికి వ్యతిరేకంగా రాష్ట్రవ్యాప్తంగా విప్లవాత్మక ధర్నాలు, ఆందోళనలతో ప్రభుత్వాన్ని దద్దరిల్లిస్తామని తీవ్రంగా హెచ్చరిస్తున్నారు.

# కేంద్ర ఇంటెలిజెన్స్ రిపోర్ట్.. ఢిల్లీలో ఏపీ సీఎం చంద్రబాబు వరుస భేటీలు..

ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 25:

జాతీయ రాజధాని ఢిల్లీలో ఆంధ్రప్రదేశ్ రాజకీయ వర్గాల్లో తీవ్ర ఆసక్తి రేకెత్తిస్తున్న పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. రాష్ట్రంలో మరియు జాతీయ స్థాయిలో కీలక పరిణామాల నేపథ్యంలో ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఢిల్లీలో వరుస సమావేశాలు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా ఆయన కేంద్ర హోంమంత్రి అమిత్ షాతో ప్రత్యేకంగా భేటీ అయ్యారు.

ఢిల్లీ పర్యటనలో భాగంగా ఏపీ సీఎం చంద్రబాబు కేంద్ర హోంమంత్రి అమిత్ షాను కలిశారు. ఈ సమావేశానికిఅత్యంతప్రాధాన్యతసంతరించుకుంది .కేంద్ర ఇంటెలిజెన్స్ వర్గాల నుంచి అందిన నివేదికల ప్రకారం కేంద్ర ప్రభుత్వానికి, రాష్ట్ర ప్రభుత్వానికి ఎదురుదెబ్బ తగిలే అవకాశం ఉందని వర్గాలలో చర్చ జరుగుతుంది.



ఈసమావేశంలోప్రధానంగారెండుఅత్యంత కీలకమైన అంశాలపై చర్చలు జరిగినట్లు సమాచారం:

నియోజకవర్గాల పునర్విభజన: రాబోయే కాలంలో జరగనున్న నియోజకవర్గాల పునర్విభజన ప్రక్రియ మరియు దాని ప్రభావంపై నేతలు చర్చించినట్లు తెలుస్తోంది.

**మహిళా రిజర్వేషన్లు**: దేశవ్యాప్తంగా మరియు రాష్ట్రాపరంగా మహిళా రిజర్వేషన్ల అమలు, వాటికి సంబంధించి అనుసరించాల్సిన విధివిధానాలపై ఈ భేటీలో చర్చించే అవకాశం ఉన్నట్లు సమాచారం. ఈ భేటీ పూర్తిగా సాధారణ పర్యటన కాదని, కేంద్ర హోంమంత్రి అమిత్ షా స్వయంగా చంద్రబాబును ఢిల్లీకి పిలిపించినట్లు రాజకీయవర్గాల్లోజోరుగా ప్రచారం జరుగుతోంది. ప్రత్యేకమైన రాజకీయ పరిస్థితులు, కేంద్ర ప్రభుత్వ సమన్వయం మరియు రాష్ట్రానికి సంబంధించిన పలు కీలక విషయాలపై చర్చించేందుకే ఈ సమావేశం ఏర్పాటైనట్లు తెలుస్తోంది.

అదనపుసమాచారం:

కేంద్రంలోకేంద్ర ప్రభుత్వానికి, రాష్ట్రంలో కూటమి ప్రభుత్వానికి ఎదురుదెబ్బ తగిలే అవకాశం ఉందని, ప్రభుత్వానికి వ్యతిరేకత అందిందని, ప్రజల్లో కూడా కూటమి ప్రభుత్వంపై వ్యతిరేకత ఉందని, ప్రజల్లో ఒక బలమైన అభిప్రాయం వ్యక్తమవుతోందని వర్గాల్లో చర్చ జరుగుతోంది.

## తాటి పల్లి లో రూ. 200 కోట్లతో, 25 ఎకరాల్లో నిర్మించే యంగ్ ఇండియా ఇంటి గ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ ను ప్రారంభించిన మంత్రులు

త్రైనెట్ న్యూస్, అక్టోబర్ 25:

జగిత్యాల జిల్లా తాటిపల్లి లో యంగ్ ఇండియా ఇంటి గ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణంకు భూమి పూజ చేసిన మంత్రులు పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ కుమార్....

రూ. 200 కోట్లతో, 25 ఎకరాల్లో నిర్మించే యంగ్ ఇండియా ఇంటి గ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్....

ఈ కార్యక్రమంలో పాల్గొన్న విప్ ఆది శ్రీనివాస్, జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్, జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్, అదనపు కలెక్టర్ రెవెన్యూ ఎన్.ప్రసన్నంబా, మున్సిపల్ ఛైర్పర్సన్, సమీండ్ల వాణి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ దినేష్, మార్కెట్ కమిటీ చైర్మన్ లు, సర్పంచులు,



ఉప సర్పంచులు, కౌన్సిలర్లు,స్థానిక ప్రజా ప్రతినిధులు హాజరయ్యారు ,

## కరువు ఇంకా రాలేదు..., ధరల దోపిడీ అప్పుడే మొదలైందా?

త్రైనెట్ న్యూస్, అక్టోబర్ 25:

అక్టోబర్ 10న 1,600 ఉన్న 25 కిలోల సన్న బియ్యం (సోనామసూరి) ధర..,!

"అక్టోబర్ 24 నాటికి 2,000కు చేరింది! కేవలం 14 రోజుల్లో 400 పెరుగుదల".!!!!

కారణం అడిగితే డీలర్ సమాధానం ఒక్కటే "ఎల్ నినో కరువు వచ్చింది సార్!"

అసలు ప్రస్తుత పంటల దిగుబడుల ప్రభావం పూర్తిగా మార్కెట్‌లోకి రాకముందే కరువు పేరుతో ఈ ధరల పెంపు దేనికి సంకేతం? ఇది నిజమైన కొరత ప్రభావమా? వ్యాపారుల ఇష్టారాజ్యమా? దళారుల ధరల దందానా?

ప్రభుత్వం నిర్ణయించిన ధరలేనా? లేక వ్యాపారులు సృష్టించిన కృత్రిమ ధరాఘాతమా?

రాజ్యాంగబద్ధంగా ప్రజా సంక్షేమాన్ని కాపాడాల్సిన ప్రభుత్వానికి, ధరలను పర్యవేక్షించాల్సిన కార్యనిర్వాహక వ్యవస్థకు, ప్రజా సమస్యలపై స్పందించాల్సిన శాసన వ్యవస్థకు ఈ పరిస్థితి కనిపించడం లేదా?

ప్రకృతి విపత్తులు వచ్చినప్పుడు ప్రజలను ఆదుకోవడం ఎంత ముఖ్యమో.. విపత్తుల పేరుతో ప్రజలు దోపిడీకి గురికాకుండా ముందస్తు చర్యలు తీసుకోవడం కూడా అంతే ముఖ్యం. ప్రభుత్వ ధాన్య నిల్వలు, మార్కెట్ పర్యవేక్షణ, అక్రమ




## న్యూ లైఫ్ ఆరాధన మందిరంలో ప్రత్యేక ప్రార్థనలు



త్రైనెట్ న్యూస్, అక్టోబర్ 25:

టంగుటూరు పాకల రోడ్డులోని న్యూ లైఫ్ ఆరాధన మందిరంలో న్యూ లైఫ్ సామాజిక మరియు ఆధ్యాత్మిక పరిచర్యల అధ్యక్షుడు సుదర్శన్ బాబు ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. స్థానిక సంస్థల ఎన్నికలు ప్రశాంతంగా, సజావుగా జరగాలని, సీజనల్ వ్యాధుల నుంచి ప్రజలకు ఉపశమనం కలగాలని, చిన్నపిల్లలు



ఆరోగ్యంగా ఉండాలని ప్రార్థనలు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్తేర్ ప్రభుదాస్, అమృత సుదర్శన్‌తో పాటు మెర్సీ, సంఘ విజ్ఞాపన, కారుణ్య పరిచర్య, గాయక, పరిచారక, మీడియా బృందాల సభ్యులు, న్యూ లైఫ్ సంఘ విశ్వాసులు పాల్గొన్నారు.

## గెలుపే లక్ష్యంగా బీజేపీ ప్రచారం



త్రైనెట్ న్యూస్, అక్టోబర్ 25:

భారతీయ జనతా పార్టీ ఎన్ డి ఏ కూటమి బలపరచిన గిద్దలూరు మున్సిపల్ చైర్మన్ అభ్యర్థి



డాక్టర్ జె వి నారాయణ మున్సిపల్ ఎన్నికల ప్రచారం లో ప్రజలను కలుస్తూ అభివృద్ధి కి పట్టం కట్టి విజయాన్ని అందించాలని ప్రజలను కలుస్తూ ఇంటింటి ప్రచారం నల్లబండ బజార్ లో ప్రచారం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గిద్దలూరు పట్టణ అధ్యక్షులు అప్పి శెట్టి ఉదయ్ శంకర్,మాజీ జిల్లా ఉపాధ్యక్షులు భవనాషి వెంకట రామాంజనేయులు,రాష్ట్ర మైనారిటీ మోర్చా సభ్యులు షేక్ ఖాదర్ వలి షఫీ,బాదుల్లా,పాండు, మట్టే మళ్ల పుల్లయ్య,బాదం కిషోర్ అర్ధవీడు మండల అధ్యక్షులు, రాచర్ల మండల అధ్యక్షులు దూదేకుల మహేష్,బెస్తవారిపేట మండల అధ్యక్షులు,పెద్దారవీడు మండల అధ్యక్షులు కడియం రామయ్య,నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

## వర్షిత, అదితి, రోహన్ కృష్ణల నూతన పట్టు వస్త్రాలంకరణ మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే బాలు నాయక్

**-కొప్పుల పరమేశ్వరి జంగయ్య దంపతుల చిన్నారులకు శుభాకాంక్షలు తెలిపిన దేవరకొండ శాసనసభ్యులు**

త్రైనెట్ న్యూస్, అక్టోబర్ 25:

చింతపల్లి మండలానికి చెందిన కొప్పుల పరమేశ్వరి జంగయ్య దంపతుల చిన్నారులు వర్షిత, అదితి, రోహన్ కృష్ణల నూతన పట్టు వస్త్రాలంకరణ మహోత్సవం ఆనందోత్సాహాల మధ్య ఘనంగా నిర్వహించారు. హైదరాబాద్‌లోని ప్రమిద కన్వెన్షన్ హాల్‌లో ఆదివారం కుటుంబ సభ్యులు, బంధుమిత్రుల సమక్షంలో వైభవంగా జరిగిన ఈ శుభకార్యానికి దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలు నాయక్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాలు నాయక్ దంపతులను, కుటుంబ సభ్యులను ఆప్యాయంగా పలకరించి, చిన్నారులకు నూతన వస్త్రాలంకరణ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆ చిన్నారులు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో వర్ధిల్లుతూ



సమాజంలో ఉన్నత స్థాయికి ఎదగాలని మనసారా ఆకాంక్షించారు.

ఈ వేడుకలో మండల పార్టీ అధ్యక్షులు జాటావత్ హరి నాయక్, మాజీ ఎంపీపీ కొండూరు భవాని పవన్ కుమార్, మునుకుంట్ల శేఖర్, నేనావత్ వసంత్ నాయక్, నేనావత్ జవహర్ లాల్, గౌని జంగయ్య, దుబ్బాకుల మదార్, కొప్పుల అశోక్ గౌడ్, కోటిదొడ్డి శంకర్, బాణావత్ రూప్ సింగ్, నేనావత్ పాండు, రాజుతో పాటు పలువురు స్థానిక నాయకులు, బంధుమిత్రులు పాల్గొన్నారు.

## వెల్జాల్ శ్రీశ్రీశ్రీ వేదాద్రి లక్ష్మీనరసింహస్వామి ఆలయ ప్రాంగణంలో సుదర్శన నరసింహ ధనవంత్రి యజ్ఞం



త్రైనెట్ న్యూస్, అక్టోబర్ 25:

కల్వకుర్తి నియోజకవర్గం తలకొండపల్లి మండలం వెల్జాల్ గ్రామంలోని శ్రీశ్రీశ్రీ వేదాద్రి లక్ష్మీనరసింహస్వామి ఆలయ ప్రాంగణంలో శ్రీ వేదాద్రి లక్ష్మీనరసింహస్వామి ఆలయ ధర్మకర్తలు గుడా నరసింహయ్య శాస్త్రి గూడ శ్రీనివాసమూర్తి నిర్వహించిన సుదర్శన నరసింహ ధనవంత్రి యజ్ఞం కార్యక్రమంలో కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పాల్గొనీ వేద పండితుల ఆశీర్వాదం తీసుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ వేదాద్రి లక్ష్మీనరసింహస్వామి ఆలయ అభివృద్ధికి మూడు కోట్ల రూపాయలు మంజూరు చేశాము త్వరలో టెండర్ పక్రియ పూర్తి చేయించి పనులు ప్రారంభిస్తామని చెప్పినారు. ఈ కార్యక్రమంలో



మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాసు శ్రీనివాస్ రెడ్డి,పి . పి.సి.సి సభ్యులు ఆయిల్ శ్రీనివాస్ గౌడ్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాట నరసింహ,డిసిసి ఉప అధ్యక్షుడు గూడూరు శ్రీనివాస్ రెడ్డి,సురేందర్ రెడ్డి,మార్కెట్ కమిటీ డైరెక్టర్ సి.వెంకట్ రెడ్డి,మాజీ ఎంపీపీ సిఎల్ శ్రీనివాస యాదవ్,నాయకులు అంజయ్యగౌడ్,అంబాజీ,అశోక్‌బాబు,తిరుపతిరెడ్డి,నర సింహులు,అజీజ్,రిపోర్టర్ విష్ణువర్ధన్ యాదవ్,మేరిగే గోపాల్,నరేందర్ గౌడ్,టి.కృష్ణయ్య గౌడ్,చిల్కం అంజేనేయులు,ఆరిఫ్,వద్దే రాజు,పులిజాల విష్ణు, రాఘవెందర్ గౌడ్,సంజీవ,తదితరులు పాల్గొన్నారు.

## తీదేడు "విజినరీ గ్రీన్ ఎస్టేట్" పై విచారణకు డిమాండ్.. ఆన్లైన్ విక్రయాలపై ఉపసర్పంచ్ ఫిర్యాదు!

**- విజినరీ గ్రీన్ ఎస్టేట్‌పై సమగ్ర విచారణ జరపాలి**

**- తహసీల్దార్‌కు ఉప సర్పంచ్ ఇడబోయిన వెంకటయ్య యాదవ్ ఫిర్యాదు**

త్రైనెట్ న్యూస్, అక్టోబర్ 25:

చింతపల్లి మండలం తీదేడు గ్రామంలోని సర్వే నంబర్ 390లో ఉన్న భూమిలో విజినరీ గ్రీన్ ఎస్టేట్ పేరుతో ఏర్పాటు చేసినట్లు పేర్కొంటున్న వెంచర్‌పై సమగ్ర విచారణ జరపాలని తీదేడు గ్రామ ఉపసర్పంచ్ ఇడబోయిన వెంకటయ్య యాదవ్ సబ్ కలెక్టర్ డిపిఓ తహసీల్దార్‌కు మండల అభివృద్ధి అధికారికి ఫిర్యాదు చేశారు. ఈ వెంచర్‌లో మొత్తం 208 ప్లాట్లు ఏర్పాటు చేసినట్లు, వాటిలో 28 ప్లాట్లను ఆన్‌లైన్‌లో విక్రయించినట్లు సమాచారం ఉందని పేర్కొంటూ, ఈ వ్యవహారంపై సంబంధిత అధికారులు పూర్తిస్థాయిలో విచారణ జరిపి వాస్తవాలను నిర్ధారించాలని కోరారు.

వెంచర్‌కు సంబంధించిన భూ వినియోగ మార్పిడి




నాలా అనుమతులు, లేఅవుట్ ఆమోదాలు, ప్లాట్ల విక్రయాలకు సంబంధించిన పత్రాలను పరిశీలించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ముఖ్యంగా 208 ప్లాట్ల ఏర్పాటుకు సంబంధించిన వివరాలు, 28 ప్లాట్ల విక్రయాల వాస్తవాలు, సంబంధిత అనుమతులు, రిజిస్ట్రేషన్ వివరాలను అధికారికంగా



ధ్రువీకరించాలని కోరారు.

అనుమతులు లేకుండా భూ వినియోగ మార్పిడి లేదా ప్లాట్ల అభివృద్ధి, విక్రయాలు జరిగినట్లు విచారణలో తేలితే నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని, భవిష్యత్తులో ప్లాట్లు కొనుగోలు చేసే ప్రజల ప్రయోజనాలను కాపాడాలని ఉప సర్పంచ్ కోరారు.

## పంజుగుల గ్రామ మాజీ ఉపసర్పంచి పార్థివ దేహానికి నివాళులర్పించిన... మాజీ మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం

త్రైనెట్ న్యూస్, అక్టోబర్ 25:

కల్వకుర్తి మండలం పంజుగుల గ్రామ మాజీ ఉపసర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి మృతి చెందడంతో కల్వకుర్తి మున్సిపల్ మాజీ చైర్మన్ ఎడ్మ సత్యం తెలుసుకొని ఆయన కుమారులు ప్రకాశ్,ప్రదీప్లను కలిసి పరామర్శించారు. కుటుంబ సభ్యులను ఓదార్చి,ఈ క్లిష్ట సమయంలో వారికి అండగా ఉంటామని భరోసా కల్పించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి ఆత్మకు శాంతి చేకూరాలని, కుటుంబ సభ్యులకు మనోధైర్యం కలగాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ రాము నాయక్,మాజీ కౌన్సిలర్ కిషోర్,నాగేష్ గౌడ్,శేఖర్ రెడ్డి,బండి నారాయణ మూర్తి,భాస్కర్,సూరి,శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## గొల్లప్రోలులో అన్నదమ్ముల పోరు! 15వ వార్డులో ఆసక్తికర రాజకీయ సమరం

త్రైనెట్ న్యూస్, అక్టోబర్ 25:

వైసీపీ నుంచి అన్న కృష్ణ.. జనసేన తరపున తమ్ముడు శ్రీనివాసరావు

గొల్లప్రోలు, అక్టోబర్ 25, యజ్ఞ న్యూస్ : మున్సిపల్ ఎన్నికల వేళ గొల్లప్రోలు పట్టణంలోని 15వ వార్డు అందరి దృష్టినీ ఆకర్షిస్తోంది. ప్రత్యర్థి పార్టీల అభ్యర్థుల మధ్య పోటీ సాధారణమే అయినా.. ఇక్కడ మాత్రం సొంత అన్నదమ్ములే వేర్వేరు పార్టీల తరపున బరిలో నిలవడం ఆసక్తికరంగా మారింది. వైసీపీ అభ్యర్థిగా అన్న రంధి కృష్ణ, జనసేన అభ్యర్థిగా తమ్ముడు రంధి శ్రీనివాసరావు పోటీ పడుతుండటంతో వార్డులో రాజకీయ ఉత్కంఠ నెలకొంది.

**అన్నకు అనుభవం.. తమ్ముడికి పార్టీ బలం**

రంధి కృష్ణకు గతంలో ప్రజాప్రతినిధిగా పనిచేసిన అనుభవం ఉంది. గొల్లప్రోలు నగర పంచాయతీగా ఏర్పడక ముందు కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేసి ఎంపీటీసీ సభ్యుడిగా గెలుపొందారు. అనంతరం నగర పంచాయతీగా ఏర్పడిన తర్వాత వైసీపీ తరపున కౌన్సిలర్‌గా విజయం సాధించారు. ప్రస్తుతం వైసీపీ డాక్టర్స్ వింగ్ నియోజకవర్గ అధ్యక్షుడిగా కొనసాగుతున్నారు. ఆర్ఎంపీ వైద్యుడిగా స్థానికులతో ఉన్న పరిచయాలు, గతంలో చేసిన రాజకీయ ప్రయాణం ఆయనకు అనుకూల అంశాలుగా భావిస్తున్నారు.

మరోవైపు జనసేన క్రియాశీల కార్యకర్తగా ఉన్న రంధి శ్రీనివాసరావు తొలిసారి ఎన్నికల బరిలోకి దిగుతున్నారు. అన్నకు ప్రత్యర్థిగా నిలిచి




తన అదృష్టాన్ని పరీక్షించుకుంటున్నారు. జనసేన పార్టీ మద్దతుతో ప్రచారం సాగిస్తూ ఓటర్లను ఆకట్టుకునేందుకు ప్రయత్నిస్తున్నారు. దీంతో అనుభవజ్ఞుడైన అన్నను తమ్ముడు ఏ మేరకు ఎదుర్కొంటారన్న చర్చ మొదలైంది.

ఎవరు గెలిచినా ఆ కుటుంబానికే పదవి!

15వ వార్డులో ఎన్నికల ప్రచారం ఊపందుకోవడంతో అన్నదమ్ముల పోటీపై స్థానికంగా ఆసక్తికర చర్చ సాగుతోంది. ఇద్దరూ తమ తమ పార్టీల తరపున మద్దతు కూడగట్టుకునేందుకు ప్రయత్నిస్తున్నారు. ఒకరు రాజకీయ అనుభవాన్ని నమ్ముకుంటే.. మరొకరు పార్టీ బలంతో ముందుకు సాగుతున్నారు. ఇద్దరిలో ఎవరు గెలిచినా కౌన్సిలర్ పదవి ఒకే కుటుంబానికి దక్కుతుందంటూ కొందరు ఓటర్లు వ్యాఖ్యానిస్తున్నారు. అన్న అనుభవం ఫలిస్తుందా? తమ్ముడు తొలి ప్రయత్నంలోనే విజయం సాధిస్తారా? అన్నది ఎన్నికల ఫలితాల తర్వాతే తేలనుంది.

# భారత త్రోబాల్ జట్టుకు తెలంగాణ క్రీడాకారిణి అక్షిత ఎంపిక

**- భారత జట్టుకు ఎంపికైన అక్షితను అభినందించిన మాజీ ఎమ్మెల్యే రమావత్‌రవీంద్ర కుమార్**

ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 25:



చింతపల్లి మండలం చాకలి శేరిపల్లి గ్రామానికి చెందిన అక్షిత జాతీయ స్థాయి త్రోబాల్ పోటీల్లో స్వర్ణ పతకం సాధించడంతో పాటు, భారత జట్టుకు ఎంపికై తెలంగాణ రాష్ట్రానికి గర్వకారణంగా నిలిచిందని దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ కొనియాడారు. ఆదివారం అక్షితను ఆయన స్వయంగా అభినందించి, శుభాకాంక్షలు తెలిపారు.
తమిళనాడు రాష్ట్రంలోని కోయంబత్తూరులో ఇటీవల జరిగిన జాతీయ స్థాయి త్రోబాల్ పోటీల్లో తెలంగాణ జట్టు తరఫున పాల్గొన్న అక్షిత అద్భుత ప్రతిభ కనబరిచి స్వర్ణ పతకం సాధించింది. తన అత్యుత్తమ ప్రదర్శనతో జాతీయ స్థాయిలో సత్తా చాటిన ఆమె, తాజాగా భారత జాతీయ త్రోబాల్ జట్టుకు ఎంపికైంది.
ఈ సందర్భంగా రమావత్ రవీంద్ర కుమార్ మాట్లాడుతూ... గ్రామీణ ప్రాంతానికి చెందిన విద్యార్థిని జాతీయ స్థాయిలో పసిడి పతకం సాధించడంతో పాటు, అంతర్జాతీయ స్థాయిలో భారత జట్టుకు ఎంపిక కావడం ఎంతో అభినందనీయమని పేర్కొన్నారు. అక్షిత తన ప్రతిభతో తెలంగాణ రాష్ట్రానికి, మన దేశానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. రాబోయే అంతర్జాతీయ పోటీల్లోనూ ఇదే ఊపును కొనసాగించి మరిన్ని పతకాలు సాధించాలని కోరారు.
నవంబర్ 19 నుంచి 23 వరకు శ్రీలంకలో జరగనున్న ప్రతిష్టాత్మక ఆసియన్ త్రోబాల్ ఛాంపియన్‌షిప్ లో అక్షిత భారతదేశం తరఫున ప్రాతినిధ్యం వహించనుందని రవీంద్ర కుమార్ తెలిపారు. ఈ పోటీల్లోనూ అక్షిత విజయం సాధించి దేశ కీర్తి పతాకాన్ని ఎగురవేయాలని ఆకాంక్షించారు.
ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మాచర్ల శ్రీశైలం, ఉప సర్పంచ్ పగడాల వెంకటయ్య, అక్షిత తండ్రి ఆకుల జగతయ్యతో పాటు పలువురు స్థానిక నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# కల్వకుర్తి నియోజకవర్గం నుంచి అత్యధిక గ్రాడ్యుయేట్ ఓట్ల నమోదు పై ప్రత్యేక దృష్టి పెట్టాలి...

**- కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి**

ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 25:

గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో డిగ్రీ పాసై మూడు సంవత్సరాలు దాటిన అర్హులైన పట్టభద్రుల ఓటును ఎన్రోల్ చేపించి కాంగ్రెస్ పార్టీ బలపర్చిన అభ్యర్థిని గెలిపించాలని అర్హులైన యువతీ యువకుల ఓట్లను సైతం ఫామ్ 6 ద్వారా నమోదు చేపించాలని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి తెలిపారు. ఆదివారం ఆమనగల్ మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ ఆఫీసులో కల్వకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ ముఖ్య నాయకులతో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సమావేశం నిర్వహించారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహబూబ్‌నగర్ రంగారెడ్డి హైదరాబాద్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సామ రామ్మోహన్ రెడ్డికి కల్వకుర్తి నియోజకవర్గం నుంచి పెద్ద ఎత్తున గ్రాడ్యుయేట్ల మద్దతు అందించేలా కృషి చేయాలనీ ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి పేర్కొన్నారు. యువత సమస్యలపై అవగాహన కలిగిన యువ నాయకుడిగా సామ రామ్మోహన్ రెడ్డికి మద్దతుగా నిలువాలని గ్రాడ్యుయేట్లను చైతన్యపరిచి ప్రజాస్వామ్య ప్రక్రియలో భాగస్వాములను చేయాలనీ తెలిపారు. అలాగే ఎస్ఐఆర్ లో భాగంగా అర్హులైన వారి ఓట్లు కాపాడుతూ నూతనంగా ఓట్లు లేని యువత కు ఓట్లు అప్లై చేసుకునే విధంగా నాయకులు,బిఎల్ఎలు భాధ్యత తీసుకోవాలని అలాగే అన్ని మండలాల్లో పట్టభద్రుల ఓట్లను ఎన్రోల్ చేసే బాధ్యత మండల అధ్యక్షులు,జిల్లా నాయకులు,బ్లాక్ నాయకులు ,నాయకులు పూర్తి బాధ్యత తీసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. నవంబర్ 6వ తేదీలోపు అర్హులైన ప్రతి గ్రాడ్యుయేట్ తమ ఓటును నమోదు చేసుకోవాలని .అర్హత కలిగిన పట్టభద్రులు ఎవరూ ఓటు నమోదు చేసుకునే అవకాశాన్ని కోల్పోకూడదు. ఓటు నమోదు ప్రక్రియలో ప్రతి ఒక్కరూ చురుకుగా పాల్గొని తమ ప్రజాస్వామ్య హక్కును వినియోగించుకోవాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. యువత అభివృద్ధి,విద్యావంతుల సమస్యల పరిష్కారం,ప్రజాస్వామ్య భాగస్వామ్యాన్ని బలోపేతం చేయడంలో గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలు కీలకమైనవని ఆయన పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ప్రకటించిన ఎమ్మెల్సీ అభ్యర్థి సామ రామ్మోహన్ రెడ్డి గెలుపుకు అందరూ కృషి చేయాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో టీపీసీసీ సభ్యులు ఆయిళ్ళ



శ్రీనివాస్ గౌడ్,అమనగల్ మున్సిపల్ ఛైర్మన్ నేనావత్ పత్య నాయక్,డీసీసీ ఉపాధ్యక్షుడు గూడూరు శ్రీనివాస్ రెడ్డి,డీసీసీ అధికార ప్రతినిధి యాచారం వెంకటేశ్వర్లు గౌడ్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాట నర్సింహా మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మెన్ గూడూరు భాస్కర్ రెడ్డి వివిధ మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భట్టు కిషన్ రెడ్డి,కసిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి,శంకర్,కాసు శ్రీనివాస్ రెడ్డి డీసీసీ ప్రధాన కార్యదర్శులు చేగురి వెంకటేష్,రఘురాములు,డీసీసీ కార్యదర్శి రమణ రెడ్డి,రాష్ట్ర ఆదివాసీ నాయకులు కృష్ణా నాయక్,విఠాయి పల్లి శ్రీనివాస్ రెడ్డి,కాలే మల్లయ్య,అనితవిజయ్,సర్పంచ్‌భాస్కర్,రెడ్డికొండల్‌రెడ్డి,సాయిరెడ్డికోఆప్షన్‌సభ్యులుఖాదర్,హీరాసింగ్,ఫరీద్,మహేష్,రాఘవేందర్,శ్రీకాంత్,ఎంగలి ప్రసాద్,కొప్పుల శేఖర్ గౌడ్,నరేష్ తదితరులు

# వలస బాట పడుతున్న గిరిజన చెంచు కుటుంబాలు

**-: వివిధ చెంచు పెంటల నుండి 100 కుటుంబాలు ఇతర ప్రాంతాలకు వలస**
**-: తల్లిదండ్రులతోపాటు చిన్నారులు కూడా వలస బాట**

ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 25:

లింగాల మండల పరిధిలోని గిరిజన ప్రాంతాలలో ఉన్నటువంటి చెంచు కుటుంబాలు వలస బాట పడుతున్నారు. లింగాల మండలానికి 16 కిలోమీటర్ల దూరంలో ఉన్న ఎర్ర పెంట, శ్రీరంగాపూర్, పద్మాన పల్లి, చెన్నంపల్లి, అ పాయి పల్లి , గ్రామాల నుండి గిరిజన చెంచు కుటుంబాలు ఇప్పటికీ100 కుటుంబాలు కర్ణాటక, ఆంధ్ర ప్రదేశ్, భద్రాచలం హైదరాబాద్ తదితర ప్రాంతాలకు గుంపు మేస్త్రీలు గిరిజనుల రాత్రి రాత్రి వివిధ ప్రైవేటు వాహనాలలో వారికి తెలియని ప్రదేశాలకు తీసుకువెళ్లారు, వారితోపాటు వారి పిల్లలు కూడా విద్యకు దూరమై వలస బాట పట్టారు. గ్రామాలలో




గిరిజనులకు జీవనో ఉపాధి లేకపోవడంతో అట్టి గిరిజనులపై వివిధ గ్రామాలలో ఉన్నటువంటి గుంపు మేస్త్రీలు వారిని ఇతర ప్రదేశాలకు తరలించి ఇష్టం సరిగ్గా పనులు చేపిస్తున్నారు. వారికి జ్వరం లేదా ఇతర అనారోగ్యాలకు గురైనప్పుడు ఎవరు పట్టించుకునే నాధుడే కరువయ్యారు. గతంలో 2006 సంవత్సరంలో నాగర్ కర్నూల్ జిల్లాలో పెద్ద కొత్త పల్లి మండలంలో మారేడు దినే గ్రామంలో ఇతర రాష్ట్రాలకు వెళ్లి మృత్యువాత పడిన సంఘటన అందరికీ తెలిసిన విషయమే. మళ్లీ చెంచులపై



గుంపు మేస్త్రీర్ల కన్ను పడి నిరుపేద గిరిజనులను తీసుకువెళ్లి ఇష్టం సరిగ్గా పనులు చేయిస్తున్నారు. గుంపు మేస్త్రీల పై చర్యలు తీసుకోవాలని. గిరిజనులు ఏ ప్రాంతానికి తరలించారు అనేది కూడా సర్వేలు నిర్వహించి. స్వగ్రా వారికి తీసుకువచ్చే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని గ్రామాల గిరిజనులు కోరుతున్నారు.

# జగిత్యాలలోని పావని కంటి ఆసుపత్రిలో, 10మంది నిరుపేదలకు ఉచిత కంటి శస్త్ర చికిత్సలు చేసిన ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్




ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 25:

జగిత్యాల పట్టణం లోని పావని కంటి ఆసుపత్రి మరియు ఆపి,రోటరీ క్లబ్ జగిత్యాల వారి ఆధ్వర్యంలో జగిత్యాల నియోజకవర్గానికి చెందిన నిరుపేదలు10మందికి ఉచిత కంటి శస్త్ర చికిత్సలు చేసిన జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ అనంతరం ఉచిత కంటి అద్దాలు,మందులు పంపిణీ చేశారు.
ఈ కార్యక్రమంలో డా.విజయ్,జగిత్యాల పట్టణ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ గట్టు సతీష్, సమిండ్ల శ్రీనివాస్,మాజీ ఆర్ టి ఏ సభ్యులు సుధాకర్ రావు,జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు దుమల రాజ్ కుమార్,జగన్,ఆసుపత్రిసిబ్బంది,నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

# మా బ్రతుకులు బాగుపడేది ఎప్పుడు...




ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 25:

జ భారతదేశానికి స్వాతంత్రం వచ్చి 80 సంవత్సరాలు అవుతున్న నేటికీ దళిత బహుజనులు తినడానికి తిండి లేక ఉండడానికి ఇల్లు లేక అనేక ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్నారు ప్రభుత్వాలు ఎన్ని వచ్చినా దళితుల కోసం ప్రత్యేక బడ్జెట్ పెట్టడం లేదు పేదవాడు ఇంకా నిరుపేద వాడిగా తయారవుతున్నారు నిత్యావసర సరుకుల ధరలు పెరిగి పోతున్నాయి. కానీ. పేదల బ్రతుకు కులు. మారడం లేదు.
వీటన్నిటి కి కారణం. మనల్ని పరిపాలించే. పాలకులే. అన్ని. దళిత బహుజనులు. తెలుసుకోవాలి. ముఖ్య విషయం. ఏమిటి. అనగా. మనము పాలకులను. ప్రశ్న. చక్కగా. పోవడం. మనమంతా సామాజిక ఆర్థిక రాజకీయ అన్ని రంగాలలో సమానంగా ఉండాలని పూలే అంబేద్కర్ యువజన సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడిగా మీ ప్రజా గొంతుకగా నా ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాల ప్రజలందరికీ మేధావి వర్గానికి దళిత బహుజన మేధావులకు కౌలు కళాకారులకు ప్రజా ప్రతినిధులకు నేను తెలియపరుస్తున్నాను పోరాడితే పోయేదేమీ లేదు బానిస సంకెళ్లు తప్ప ముఖ్యంగా యువత ముందుకు వచ్చి మనకు రావాల్సిన హక్కుల కోసం విద్యా వైద్య ఉద్యోగం ఆర్థిక సామాజిక రాజకీయ రంగాలలో రిజర్వేషన్ల కోసం ఉద్యమించవలసిన అవసరం ఎంతైనా ఉందని పూలే అంబేద్కర్ యువజన సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడిగా మీ అందరికీ విజ్ఞప్తి చేస్తున్నాను మీ జిలకర బాలస్వామి పూలే అంబేద్కర్ యువజన సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు వార్తల్లోకం తెలుగు దినపత్రిక నాగర్ కర్నూలు జిల్లా ఇన్చార్జ్ జై భీమ్ జై పూలే అంబేద్కర్ జై భారత రాజ్యాంగం పోరాడుదాం మన హక్కుల సాధనకై మీరెంతో మీకు అంత వాటా మేం ఎంతో మాకు అంత వాటా ఎవరెంతో వారికి అంత వాటా కలిసి ఉంటే నిలబడటం విడిపోతే పడిపోతాం హక్కుల సాధనకై ఉద్యమిద్దాం

# శివాలయం - ఆంజనేయస్వామి దేవాలయానికి విరాళం

ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 25:



శ్రీ గోలి ప్రతాప్ రెడ్డి బావమరిదిగోకారం గ్రామానికి చెందిన శ్రీ ఏ.మణిపాల్ రెడ్డి ప్రస్తుతం సైదాబాద్ తహశీల్దార్ గా సేవలందిస్తున్న వారు...
చెరుకూరు గ్రామంలో నిర్మిస్తున్న శివాలయం మరియు ఆంజనేయస్వామి దేవాలయ నిర్మాణానికి రూ. 1,00,116/- (ఒక లక్షా నూట పదహారు రూపాయలు) విరాళంగా అందజేయడం జరిగింది.
వారి దాతృత్వానికి ఆలయ నిర్మాణ కమిటీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నది. వారి కుటుంబానికి ఆ పరమేశ్వరుడు, ఆంజనేయస్వామి ఆయురారోగ్య ఐశ్వర్యాలు ప్రసాదించాలని కోరుకుంటున్నాము. ఈ కార్యక్రమంలో గోవర్ధన్ రెడ్డి, ప్రతాపరెడ్డి ,విష్ణువర్ధన్ రెడ్డి, రాజేందర్ రెడ్డి,వీరారెడ్డి, శ్రీకాంత్ రెడ్డి పాల్గొన్నారు

# మంత్రి సీతక్కను కలిసిన ముధోల్ మాజీ ఎమ్మెల్యే విఠల్ రెడ్డి

ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 25:

మన తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మరియు శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్కను ముధోల్ మాజీ శాసనసభ్యులు జి. విఠల్ రెడ్డి ప్రజా భవన్ లో మర్యాదపూర్వకంగా కలిశారు.
ఈ సందర్భంగా ముధోల్ నియోజకవర్గంలోని సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ముఖ్యంగా రైతులు పొలాలకు వెళ్లడానికి రోడ్లు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. నియోజకవర్గంలోని అనేక గ్రామాల్లో పొలాలకు వెళ్లే మట్టి రోడ్లు అధ్వానంగా ఉన్నాయని, వర్షాకాలంలో బురదమయంగా మారి రైతులు ట్రాక్టర్లు, ఇతర వ్యవసాయ పనిముట్లు తీసుకెళ్లలేకపోతున్నారని వివరించారు.
రైతులకు రవాణా సౌకర్యం కల్పించేందుకు, వ్యవసాయ పనులు సులభతరం చేసేందుకు ముధోల్ నియోజకవర్గానికి అధిక నిధులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. అంతేకాకుండా నియోజకవర్గంలో పెండింగ్ లో ఉన్న పంచాయతీరాజ్ పనులు, సీసీ రోడ్లు, డ్రైనేజీలు, ఇతర అభివృద్ధి పనులకు కూడా నిధులు కేటాయించాలని కోరారు.
రైతు సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని, రైతుల సమస్యలను ప్రభుత్వం ప్రత్యేక దృష్టితో పరిష్కరిస్తుందని మంత్రి సీతక్క ఈ సందర్భంగా తెలిపారు. విఠల్ రెడ్డి చేసిన విజ్ఞప్తికి మంత్రి సానుకూలంగా స్పందించి, త్వరలోనే నిధులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారని తెలిపారు.



నియోజకవర్గ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని, ప్రజా సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ ముందుంటానని విఠల్ రెడ్డి పేర్కొన్నారు.

# భూపతిపూర్ ఉపాధ్యాయుడు బొల్లె చిన్నయ్య కు గౌరవ డాక్టరేట్ పురస్కారం.




ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 25:

విద్యా రంగం లో 31 సంవత్సరాలు గా విద్యార్థులకు విద్యాబోధన విశిష్ట సేవలు అందిస్తూ, విద్యార్థ ఉన్నతికి పాటుపడుతూ,విద్యార్థులలో విద్యా నైపుణ్యం పెంచి పాఠశాలలో డ్రాపౌట్ లు తగ్గిస్తూ,పాఠశాలల్లో విద్యార్థుల చేరికలకు సహకరిస్తున్న ,పలు సామాజిక అంశాల్లో పాల్గొంటూ,విద్యారంగానికి తనవంతు కృషి చేసినందుకు గాను ఉపాధ్యాయులు బొల్లె చిన్నయ్య కు లూసియానా యూనివర్సిటీ (అమెరికా) వారు , చిన్నయ్య సేవల్ని గుర్తిస్తూ పుణె లో ఆదివారం జరిగిన అవార్డ్స్ ప్రదానోత్సవంలో బొల్లె చిన్నయ్యకు యూనివర్సిటీ అధికారుల చేతుల మీదుగా గౌరవ డాక్టరేట్ పురస్కారం ప్రదానం చేశారు.తనకు పురస్కారం రావడానికి కృషిచేసిన తెలంగాణ కో ఆర్డినేటర్ కాయితి శంకర్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఉపాధ్యాయులు బొల్లె చిన్నయ్య గతంలో వీరి సేవలకు గాను గ్రామీణ కళాజ్యోతి,మండల ,జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులుగా,లయన్స్ క్లబ్ జోనల్ స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులుగా, ఆంధ్ర రత్నం, బెస్ట్ సిటిజన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ ఆత్మబంధువు పురస్కారాలను అందుకున్నారు రమణి, ఉపాధ్యాయులు మరియు భూపతిపూర్ సర్పంచ్ గుర్రం భావన మహేందర్, ఉపసర్పంచ్ మూగల సంజీవచారి ,నాయకులు చంద్రశేఖర్, రాజేంద్ర ప్రసాద్,తదితరులు అభినందించారు.

# కొరియా పెట్టుబడులకు తెలంగాణలో విస్తృత అవకాశాలు

# కొరియాతో సాంస్కృతిక, ఆర్థిక బంధాలకు తెలంగాణ సర్కారు ప్రాధాన్యం

**కొరియా పెట్టుబడులకు తెలంగాణలో విస్తృత అవకాశాలు**
**కొరియాతో సాంస్కృతిక, ఆర్థిక బంధాలకు తెలంగాణ సర్కారు ప్రాధాన్యం**
**ఉద్యోగాల కల్పన, సాంకేతిక పరిజ్ఞాన బదిలీకి ప్రాధాన్యం**
**ఐదేళ్లలో పర్యాటక రంగానికి రూ.15 వేల కోట్ల పెట్టుబడుల లక్ష్యం**
**మూడు లక్షల అదనపు ఉద్యోగాల కల్పనకు ప్రణాళిక**
**27 పర్యాటక ప్రాంతాల అభివృద్ధికి కార్యాచరణ**
**ఎలక్ట్రానిక్స్, సెమీకండక్టర్లు, ఔషధ రంగాల్లో పెట్టుబడులకు ఆహ్వానం**
**కొరియా సంస్థలతో భాగస్వామ్యాన్ని విస్తరిస్తాం**
**కె హార్మనీ ఫెస్టా -- కొరియా సాంస్కృతిక దినోత్సవంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క**






**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 25:**
కొరియా సంస్థల పెట్టుబడులను ఆకర్షించడంతో పాటు రాష్ట్రంలో ఉద్యోగాల కల్పన, సాంకేతిక పరిజ్ఞాన బదిలీ, యువత నైపుణ్యాభివృద్ధికి తెలంగాణ ప్రభుత్వం ప్రాధాన్యమిస్తోందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. ఎలక్ట్రానిక్స్, ఎలక్ట్రిక్ వాహనాలు, ఆధునిక తయారీ, లైఫ్ సైన్సెస్, పునరుత్పాదక ఇంధనం, అభివృద్ధి చెందుతున్న సాంకేతిక రంగాల్లో కొరియా సంస్థలతో కలిసి పనిచేసేందుకు తెలంగాణలో విస్తృత అవకాశాలు ఉన్నాయని పేర్కొన్నారు. హైదరాబాద్‌లోని శిల్పకళా వేదికలో ఆదివారం నిర్వహించిన కె హార్మనీ ఫెస్టా--కొరియా కల్చర్ డే 2026 కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని ఆయన ప్రసంగించారు. 2024 ఆగస్టులో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దక్షిణ కొరియాలో చేపట్టిన పర్యటన సందర్భంగా జరిగిన పెట్టుబడుల చర్చలు రెండు ప్రాంతాల మధ్య ఆర్థిక భాగస్వామ్యానికి పునాది వేశాయని భట్టి విక్రమార్క గుర్తుచేశారు. ఈ భాగస్వామ్యాన్ని మరింత ముందుకు తీసుకెళ్లి పెట్టుబడులు, ఉపాధి అవకాశాలు పెంపొందించేందుకు కృషి చేస్తామని తెలిపారు. కొరియా ఆర్థిక ప్రగతి నుంచి తెలంగాణ నేర్చుకోవాల్సిన అంశాలు ఎన్నో ఉన్నాయని, విద్య, నైపుణ్యాభివృద్ధి, మౌలిక సదుపాయాలు, సాంకేతికతపై నిరంతర పెట్టుబడులు అభివృద్ధికి దోహదపడతాయని చెప్పారు.
పరిశ్రమలతో పాటు విశ్వవిద్యాలయాలు, పరిశోధనా సంస్థలు, స్టార్టప్‌లు, చిన్న పరిశ్రమల మధ్య సహకారాన్ని పెంపొందించుకోవాలని ఆకాంక్షించారు. పర్యాటక రంగంలోనూ కొరియా పెట్టుబడులకు అవకాశాలు ఉన్నాయని పేర్కొన్నారు. తెలంగాణ పర్యాటక విధానం 2025--2030 ద్వారా రూ.15,000 కోట్ల పెట్టుబడులను ఆకర్షించడం, అదనంగా మూడు లక్షల ఉపాధి అవకాశాలను సృష్టించడం లక్ష్యంగా పెట్టుకున్నామని వెల్లడించారు. పర్యాటక మౌలిక సదుపాయాలు, ఆతిథ్య రంగం, చలనచిత్ర పర్యాటకం, వెల్‌నెస్ టూరిజం, సాంస్కృతిక అనుభవాల అభివృద్ధిలో కొరియా సంస్థల భాగస్వామ్యాన్ని స్వాగతిస్తున్నట్లు తెలిపారు.
భారత్--కొరియా మధ్య సాంస్కృతిక బంధంకొరియా సంస్కృతి, కళలు, సంగీతం, సంప్రదాయాలను ప్రతిబింబించే ఈ వేడుక రెండు దేశాల ప్రజల మధ్య స్నేహబంధాన్ని మరింత బలోపేతం చేస్తుందని అన్నారు. ?యుద్ధం, పేదరికం వంటి సవాళ్లను అధిగమించి కొరియా ప్రపంచంలోని అభివృద్ధి చెందిన ఆర్థిక వ్యవస్థల్లో ఒకటిగా ఎదిగిందని కొనియాడారు. సాంకేతికత, తయారీ, విద్య, ఆవిష్కరణల్లో ఆ దేశం సాధించిన విజయాలు ప్రశంసనీయమన్నారు. కొరియన్ సంగీతం, సినిమాలు, టెలివిజన్ కార్యక్రమాలు ప్రపంచవ్యాప్తంగా యువతను ఆకర్షిస్తున్నాయని, సాంస్కృతిక ప్రభావం కూడా ఒక దేశ అంతర్జాతీయ గుర్తింపును పెంపొందిస్తుందని పేర్కొన్నారు. భారత్, కొరియా ప్రజల మధ్య విద్య, కుటుంబ వ్యవస్థ, సంప్రదాయాలు, పెద్దల పట్ల గౌరవం వంటి అంశాల్లో సారూప్యతలు ఉన్నాయని తెలిపారు. ప్రాచీన భారతదేశం నుంచి కొరియాకు వెళ్లినట్లు విశ్వసించే రాణి హియో హ్వాంగ్-ఓక్ గాథ రెండు దేశాల మధ్య చారిత్రక స్నేహానికి ప్రతీకగా నిలిచిందన్నారు.
తెలంగాణ వారసత్వానికి అంతర్జాతీయ గుర్తింపు
విభిన్న సంస్కృతులు, భాషలు, సంప్రదాయాల కలయికకు హైదరాబాద్ శతాబ్దాలుగా కేంద్రంగా నిలిచిందని చెప్పారు. బతుకమ్మ, బోనాలు, తెలుగు సాంస్కృతిక వారసత్వం, చారిత్రక కట్టడాలు తెలంగాణ ప్రత్యేకతలని వివరించారు. చార్మినార్, గోల్కొండ కోట, యునెస్కో ప్రపంచ వారసత్వ ప్రదేశమైన రామప్ప దేవాలయం సహా రాష్ట్రంలో అనేక పర్యాటక ఆకర్షణలు ఉన్నాయని పేర్కొన్నారు. నాగార్జునసాగర్ వద్ద ఉన్న బుద్ధవనం వంటి బౌద్ధ వారసత్వ ప్రదేశాలు భారత్, తూర్పు ఆసియా దేశాల మధ్య సంబంధాలను మరింత బలోపేతం చేయగలవని అన్నారు. కొరియా పర్యాటకులు తెలంగాణను సందర్శించాలని, ఇరు ప్రాంతాల యువత చదువు, పరిశోధన, ఉద్యోగాలు, సృజనాత్మక రంగాల్లో పరస్పరం అవకాశాలను అందిపుచ్చుకోవాలని ఆకాంక్షించారు. దేశాల మధ్య పెట్టుబడులు, వాణిజ్య ఒప్పందాలు ముఖ్యమైనప్పటికీ, ప్రజల మధ్య ఆప్యాయత, పరస్పర అవగాహనే సంబంధాలకు శాశ్వత పునాది అని ఉప ముఖ్యమంత్రి పేర్కొన్నారు. హైదరాబాద్ కొరియా మిత్రులకు మరో ఇల్లు వంటిదని అన్నారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకు భారతదేశంలోని రిపబ్లిక్ ఆఫ్ కొరియా రాయబారి హెచ్.ఈ. లీ సియుంగ్-హో స్వాగతం పలికారు.

## నౌకా నిర్మాణంలో కొరియాతో భాగస్వామ్యానికి భారత్ అడుగులు

## కేంద్ర మంత్రి సర్బానంద సోనోవాల్ నాలుగు రోజుల దక్షిణ కొరియా పర్యటన ప్రారంభం

**-2047 నాటికి ప్రపంచంలో తొలి ఐదు నౌకా నిర్మాణ దేశాల్లో చోటే లక్ష్యం**



**న్యూఢిల్లీ, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 25:**
నౌకా నిర్మాణం, నౌకాయానం, ఓడరేవులు, సముద్ర రవాణా లాజిస్టిక్స్ రంగాల్లో భారత్--దక్షిణ కొరియా సహకారాన్ని మరింత విస్తరించే లక్ష్యంతో కేంద్ర ఓడరేవులు, నౌకాయాన, జలమార్గాల శాఖ మంత్రి సర్బానంద సోనోవాల్ ఆదివారం నాలుగు రోజుల దక్షిణ కొరియా పర్యటనను ప్రారంభించారు. భారత నౌకా నిర్మాణ రంగంలో ఉన్న అవకాశాలను కొరియా పారిశ్రామిక వర్గాలకు వివరించనున్నారు.
కొరియా సముద్ర పరిశ్రమకు ప్రధాన కేంద్రమైన బుసాన్‌లో తన పర్యటనను ప్రారంభించిన సోనోవాల్.. అక్కడి నౌకా నిర్మాణ రంగంలో పనిచేస్తున్న భారతీయ నిపుణులతో సమావేశమయ్యారు. దక్షిణ కొరియాలో భారత రాయబారి గౌరంగలాల్ దాస్ స్వాగతం పలికిన ఈ సమావేశంలో శాంసంగ్ హెవీ ఇండస్ట్రీస్, హన్వా ఓషన్, హెచ్‌డీ హ్యుందాయ్, డీఎన్‌వీ, ఇండియన్ రిజిస్టర్ ఆఫ్ షిప్పింగ్ తదితర సంస్థల్లో పనిచేస్తున్న భారతీయులు పాల్గొన్నారు.
ప్రపంచంలో అత్యాధునిక నౌకా నిర్మాణ వ్యవస్థల్లో ఒకటైన కొరియాలో భారతీయ నిపుణులు సేవలందించడం దేశానికి గర్వకారణమని సోనోవాల్ పేర్కొన్నారు. ఇరు దేశాల పరిశ్రమలు, నిపుణుల మధ్య అనుసంధాన వారధులుగా నిలవాలని పిలుపునిచ్చారు.
నౌకా నిర్మాణం, నౌకాయానం, సముద్ర రవాణా లాజిస్టిక్స్‌లో సహకారం కోసం ఇరు దేశాలు స్వీకరించిన 'వాయేజెస్' సహకార విధానాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. దీనిని ప్రభుత్వాల మధ్య ఒప్పందంగానే కాకుండా.. వృత్తిపరమైన ఎదుగుదలకు, భారత సముద్ర రంగ భవిష్యత్తుకు వేదికగా చూడాలన్నారు.
ప్రధాని నరేంద్ర మోదీ ప్రతిపాదించిన 'మారిటైమ్ ఇండియా విజన్--2030', 'మారిటైమ్ అమృత్‌కాల్ విజన్--2047'కు అనుగుణంగా.. నౌకా నిర్మాణం, మరమ్మతులు, సముద్ర రంగ తయారీ, లాజిస్టిక్స్‌లో భారత్‌ను ప్రపంచస్థాయి పోటీ కేంద్రంగా తీర్చిదిద్దుతున్నట్లు తెలిపారు. 2047 నాటికి ప్రపంచంలోని తొలి ఐదు నౌకా నిర్మాణ దేశాల్లో భారత్‌ను నిలపడం లక్ష్యమని చెప్పారు.
ఈ లక్ష్యసాధనకు నౌకా నిర్మాణ నిపుణులు, మెరైన్ ఇంజినీర్లు, నేవల్ ఆర్కిటెక్టులు, డిజైనర్లు, వెల్డర్లు, ప్రాజెక్టు మేనేజర్లు, సాంకేతిక నిపుణులు మరింత మంది అవసరమవుతారని సోనోవాల్ వివరించారు. కొరియాలో పొందిన అనుభవాన్ని భారత్‌కు అందించాలని.. అక్కడి నుంచే భారతీయ సంస్థలకు సహకరించాలని కోరారు. యువ భారతీయ నిపుణులకు మార్గదర్శకత్వం అందించడంతోపాటు ఇండియా షిప్ టెక్నాలజీ సెంటర్, భారత్--కొరియా ఇంటర్నేషనల్ కోఆపరేషన్ ఏజెన్సీ నైపుణ్య భాగస్వామ్యంలో పాలుపంచుకోవాలని సూచించారు.
షిప్‌యార్డుల ఉత్పాదకత, ప్రాజెక్టుల అమలు మెరుగుదల, అంతర్జాతీయ స్థాయి నైపుణ్య సిబ్బంది తయారీ, సాంకేతికత--తయారీ--ఆవిష్కరణల్లో ఇరు దేశాల సహకారంపై నిపుణుల సూచనలను మంత్రి కోరారు.
పర్యటనలో భాగంగా అంతర్జాతీయ నౌకా నిర్మాణ సంస్థల ప్రతినిధులు, సముద్ర పరిశ్రమ సంఘాలు, పరిశోధనా సంస్థలతో సోనోవాల్ సమావేశం కానున్నారు. ప్రపంచ సముద్ర దినోత్సవం సందర్భంగా బుసాన్‌లో జరిగే మంత్రుల రౌండ్‌టేబుల్ సమావేశంలోనూ పాల్గొననున్నారు. ఈ సమావేశానికి ప్రధాన సముద్ర వాణిజ్య దేశాల మంత్రులు, అంతర్జాతీయ సముద్ర సంస్థ సెక్రటరీ జనరల్ హాజరయ్యే అవకాశం ఉంది.

## గొల్లప్రోలులో మున్సిపల్ ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు సహకరించాలి...

## అభ్యర్థులతో పిఠాపురం సీఐ సమావేశం..

**-ఎన్నికల ప్రవర్తనా నియమావళిని తప్పనిసరిగా పాటించాలి..**





**ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 25:**
గొల్లప్రోలు మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల బరిలో ఉన్న అభ్యర్థులతో పిఠాపురం సర్కిల్ ఇన్‌స్పెక్టర్ జివివి సత్యనారాయణ ఆదివారం సమావేశం నిర్వహించారు. ఎన్నికల సమయంలో పాటించాల్సిన నియమనిబంధనలు,ఎన్నికల ప్రవర్తనా నియమావళిపై అభ్యర్థులకు అవగాహన కల్పించారు. ప్రతి అభ్యర్థి నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని, ఎలాంటి ఉల్లంఘనలకు పాల్పడవద్దని స్పష్టం చేశారు.
-శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే చర్యలు
-ఎన్నికల సమయంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావివ్వకుండా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సీఐ సూచించారు. రాజకీయ పార్టీల అభ్యర్థులు పరస్పర సహకారంతో ముందుకు సాగాలని, ప్రత్యర్థుల పట్ల వివాదాలకు దిగకుండా ఎన్నికల ప్రక్రియను గౌరవించాలని తెలిపారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలకు పాల్పడితే చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. -స్వేచ్ఛాయుత ఎన్నికలకు సహకరించాలి-గొల్లప్రోలు మున్సిపాలిటీ పరిధిలో ఎన్నికలు ప్రశాంతంగా, స్వేచ్ఛాయుతంగా, నిష్పక్షపాతంగా జరిగేలా ప్రతి ఒక్కరూ సహకరించాలని పోలీసు అధికారులు కోరారు. ఎన్నికల నిబంధనలపై అవగాహనతో వ్యవహరిస్తూ ప్రజాస్వామ్యబద్ధంగా ప్రచారం నిర్వహించాలని సూచించారు. ఈ సమావేశంలో గొల్లప్రోలు మున్సిపాలిటీ పరిధిలో ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులు పాల్గొన్నారు.

## ఓటు హక్కు పరిరక్షణకు చలో ఢిల్లీ: మంత్రి పొంగులేటి పిలుపు



**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 25:**
రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును పరిరక్షించేందుకు నవంబర్ 1న ఢిల్లీలోని రామ్‌లీలా మైదానంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించనున్న మహార్యాలీలో తెలంగాణ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పిలుపునిచ్చారు. రాహుల్ గాంధీ నాయకత్వంలో నిర్వహించనున్న ఈ ర్యాలీకి తెలంగాణ యువత, మహిళలు, రైతులు సహా అన్ని వర్గాల ప్రజలు తరలిరావాలని కోరారు. బీజేపీ సాగిస్తోందని కాంగ్రెస్ ఆరోపిస్తున్న 'ఓట్ చోరీ'కి వ్యతిరేకంగా, ఓటు హక్కు పరిరక్షణ కోసం చేపడుతున్న ఈ కార్యక్రమంలో ప్రజలంతా భాగస్వాములు కావాలని అన్నారు. చలో ఢిల్లీ కార్యక్రమంలో ప్రజలతో కలిసి పాల్గొనేందుకు తాను ఆసక్తిగా ఎదురుచూస్తున్నానని మంత్రి పొంగులేటి పేర్కొన్నారు.

## స్వచ్ఛత ప్రత్యేక ప్రచారంలో ఎంఎన్ఆర్ఈ పురోగతి

## నిర్దేశిత లక్ష్యాల్లో 60--70 శాతం పూర్తి

**న్యూఢిల్లీ, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 25:**
స్వచ్ఛత, రికార్డుల సమర్థ నిర్వహణ, పెండింగ్ అంశాల పరిష్కారమే లక్ష్యంగా చేపట్టిన ప్రత్యేక ప్రచార కార్యక్రమం--6ను కేంద్ర నూతన, పునరుత్పాదక ఇంధన మంత్రిత్వ శాఖ (ఎంఎన్ఆర్ఈ) చురుగ్గా అమలు చేస్తోంది. మంత్రిత్వ శాఖతో పాటు అనుబంధ సంస్థలు నిర్దేశించుకున్న లక్ష్యాల్లో సుమారు 60--70 శాతం పురోగతి సాధించినట్లు వెల్లడించింది.
కార్యాలయాలు, కారిడార్లు, క్యాంటీన్లలో పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించడంతో పాటు భౌతిక రికార్డులను సమీక్షించి, నిబంధనల ప్రకారం అవసరం లేని పాత రికార్డులను తొలగిస్తున్నారు. నిరుపయోగ వస్తువులను తొలగించడం, కార్యాలయ స్థలాన్ని సమర్థంగా వినియోగించడం, మార్గదర్శకాలకు అనుగుణంగా ఈ--వ్యర్థాలను గుర్తించి తొలగించడం వంటి చర్యలు చేపడుతున్నారు.
ఈ కార్యక్రమంలో మంత్రిత్వ శాఖ పరిధిలోని కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలు భారత పునరుత్పాదక ఇంధన అభివృద్ధి సంస్థ (ఇరెడా), సోలార్ ఎనర్జీ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సెకీ) పాల్గొంటున్నాయి. జాతీయ సౌరశక్తి సంస్థ, జాతీయ పవనశక్తి సంస్థ, సర్దార్ స్వరణ్ సింగ్ జాతీయ బయోఎనర్జీ సంస్థ కూడా భాగస్వాములయ్యాయి.
ప్రభుత్వ కార్యాలయాల్లో స్వచ్ఛతను నిరంతర ప్రక్రియగా కొనసాగించడం, పెండింగ్ అంశాలను తగ్గించడం లక్ష్యంగా పరిపాలనా సంస్కరణలు, ప్రజా ఫిర్యాదుల విభాగం ఈ ప్రచారాన్ని చేపట్టింది. అక్టోబర్ 2న ప్రారంభమైన అమలు దశ ఈ నెల 31 వరకు కొనసాగనుంది. గడువులోగా నిర్దేశిత లక్ష్యాలను పూర్తి చేయడంతో పాటు ప్రచారం అనంతరం కూడా పరిశుభ్రత, జవాబుదారీతనం, సమర్థ కార్యాలయ నిర్వహణను కొనసాగిస్తామని మంత్రిత్వ శాఖ పేర్కొంది.

## స్క్రాప్ విక్రయంతో ఎన్ఎల్‌సీకి రూ.3.12 కోట్ల ఆదాయం ప్రత్యేక ప్రచారం--6లో కీలక లక్ష్యాలను అధిగమించిన సంస్థ

**న్యూఢిల్లీ, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 25:**
స్వచ్ఛత, నిరుపయోగ సామగ్రి తొలగింపు లక్ష్యంగా చేపట్టిన ప్రత్యేక ప్రచారం--6లో ఎన్ఎల్‌సీ ఇండియా లిమిటెడ్ కీలక లక్ష్యాలను అధిగమించింది. అక్టోబర్ 23 నాటికి 1,272 మెట్రిక్ టన్నుల స్క్రాప్‌ను విక్రయించి రూ.3,11,89,078 ఆదాయం సమకూర్చుకున్నట్లు సంస్థ వెల్లడించింది.దేశవ్యాప్తంగా కేంద్ర మంత్రిత్వ శాఖలు, ప్రభుత్వ రంగ సంస్థల్లో పరిపాలనా సంస్కరణలు, ప్రజా ఫిర్యాదుల విభాగం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం కొనసాగుతోంది. ఇందులో భాగంగా ఎన్ఎల్‌సీ తన యూనిట్లు, ప్రాంతీయ కార్యాలయాలు, సంయుక్త సంస్థల్లో స్వచ్ఛత కార్యక్రమాలు చేపడుతోంది. తొలుత 145 ప్రదేశాల్లో పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించాలని లక్ష్యంగా పెట్టుకోగా, 180 ప్రదేశాల్లో నిర్వహించినట్లు సంస్థ తెలిపింది. నిరుపయోగ సామగ్రిని తొలగించడం ద్వారా 24,15,786 చదరపు అడుగుల స్థలాన్ని అందుబాటులోకి తీసుకురావాలన్న లక్ష్యాన్ని అధిగమించి, 24,96,193 చదరపు అడుగుల స్థలాన్ని వినియోగానికి సిద్ధం చేసింది. అలాగే 1,266.22 మెట్రిక్ టన్నుల స్క్రాప్ తొలగింపు లక్ష్యానికి మించి 1,272 మెట్రిక్ టన్నులను తొలగించింది.
ఈ--వ్యర్థాల నిర్వహణ నిబంధనలు--2022కు అనుగుణంగా ఎలక్ట్రానిక్ వ్యర్థాల సేకరణ, వర్గీకరణ, పర్యావరణహిత తొలగింపునకు ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తోంది. సెప్టెంబర్ 15 నుంచి 30 వరకు సన్నాహక దశలో లక్ష్యాలను నిర్దేశించగా, అక్టోబర్ 2న ప్రారంభమైన అమలు దశ ఈ నెల 31 వరకు కొనసాగనుంది.



# ధర్మపురిలో బస్ డిపో ఏర్పాటుకు" స్థానిక ప్రజల ఆకాంక్షను నెరవేర్చేందుకు చర్యలు తీసుకుంటామని -పొన్నం ప్రభాకర్






త్రినెట్ న్యూస్, అక్టోబర్ 25:

జగిత్యాల జిల్లా ధర్మపురి బస్‌స్టేషన్‌ను ఆధునిక సౌకర్యాలతో అభివృద్ధి చేసేందుకు రూ. 2.57 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న ఆధునీకరణ పనులకు రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్‌తో కలిసి శంకుస్థాపన చేశారు.

అంతకు ముందు ధర్మపురి లక్ష్మీ నర్సింహస్వామి వారి ఆలయాన్ని సందర్శించి స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికి స్వామి వారి తీర్థ ప్రసాదాలు ఇరువురు మంత్రులకు అందజేశారు..

**"బస్‌స్టేషన్‌లో ఆధునిక సౌకర్యాలు"**

ప్రయాణికులకు మెరుగైన వసతులు కల్పించేందుకు ప్రాజెక్టులో భాగంగా రెండు ప్లాట్‌ఫారాల విస్తరణ, సీసీ పేవ్‌మెంట్, గ్రానైట్ ఫ్లోరింగ్, భవనానికి ఏసీపీ క్లాడింగ్, కొత్త మరుగుదొడ్ల నిర్మాణం, సెప్టిక్ ట్యాంక్ ఏర్పాటు, రూఫ్ స్లాబ్, సీలింగ్ మరమ్మతులు చేపట్టనున్నారు. అదేవిధంగా వర్షపు నీటి పారుదల వ్యవస్థ అభివృద్ధి, పెయింటింగ్, పల్లపు ప్రాంతాల్లో కంకర వేయడం, ల్యాండ్‌స్కేపింగ్, విద్యుదీకరణ, పంప్‌సెట్‌తో కూడిన బోర్‌వెల్ ఏర్పాటు చేయనున్నారు.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 48 గంటల్లోనే మహిళలకు రాష్ట్రవ్యాప్తంగా ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని ప్రారంభించిందని తెలిపారు. ఇప్పటివరకు సుమారు 360 కోట్ల ఉచిత ప్రయాణాల ద్వారా మహిళలకు దాదాపు రూ. 13 వేల కోట్ల మేర ఆర్థిక ప్రయోజనం చేకూరిందని పేర్కొన్నారు.

ప్రతి గ్రామానికి ఆర్టీసీ బస్సు సేవలు విస్తరించడంతోపాటు బాసర, భద్రాచలం, ధర్మపురి, గూడెం, కాళేశ్వరం తదితర పుణ్యక్షేత్రాలకు వచ్చే భక్తులకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. ధర్మపురి నుంచి ముంబైకి ఏసీ బస్సు నడిపే ప్రతిపాదనను పరిశీలించి, సాధ్యమైనంత త్వరగా అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించినట్లు తెలిపారు.

**"ధర్మపురిలో బస్ డిపో ఏర్పాటుకు చర్యలు"**

1993లో ప్రారంభమైన ధర్మపురి బస్‌స్టేషన్‌ను ఆధునిక అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి చేస్తున్నామని మంత్రి తెలిపారు. ధర్మపురిలో బస్ డిపో ఏర్పాటు చేయాలన్న స్థానిక ప్రజల ఆకాంక్షను నెరవేర్చేందుకు చర్యలు తీసుకుంటామని పొన్నం ప్రభాకర్ తెలిపారు...

# పట్టభద్రులందరూ ఎమ్మెల్సీ ఓటు దరఖాస్తు చేసుకోవాలి.




త్రినెట్ న్యూస్, అక్టోబర్ 25:

తొర్రూరు మండల మరియు పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మోత్కూరు రవీంద్ర చారి మరియు ముద్దసాని సురేష్‌పిలుపునిచ్చారు.

గ్రాడ్యుయేట్ పూర్తి చేసిన ప్రతి ఒక్కరూ ఉమ్మడి వరంగల్ -ఖమ్మం-నల్గొండ ఎమ్మెల్సీ ఓటు హక్కు పొందేందుకు అర్హులైన పట్టబద్రులందరూ ఓటు నమోదు నిర్ణయిత సమయంలోపు నమోదు చేసుకోవాలని పట్టభద్రులందరిని కోరారు. ఉచిత ఎమ్మెల్సీ ఓటు హక్కు నమోదు చేసుకోవడానికి తొర్రూరు డివిజన్ కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయడం జరిగింది కావున అర్హులైన ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ ఓటు హక్కును నమోదు చేసుకోవాల్సిందిగా విజ్ఞప్తి చేశారు .ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షులు చెవిటి సధాకర్ , చిత్తలూరి శ్రీనివాస్ , జక్కన్న మహబూబ్ రెడ్డి, ఎనగందుల శ్రీనివాస్ , అచ్చిరెడ్డి, మహేష్ యాదవ్, కుషాల్ చారి,తూర్పాటి రాంబాబు, చంటి, బిక్షం, మాచర్ల అరవిందు, వల్లపు రాఘవులు, వెన్నం సోమిరెడ్డి, కత్ర అశోక్ రెడ్డి, అశోక్, యర్రం రాజు యాదవ్, నడిగడ్డ మధు, మందపురి శ్రీధర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బండ్లగూడలో మురుగు కష్టాలు.. పట్టించుకునే వారేరీ?

**- మురుగు నీటిలోనే ప్రయాణం.. ప్రజలు, వాహనదారులకు తప్పని ఇబ్బందులు**

**- అధికారులు స్పందించి సమస్య పరిష్కరించాలని కాలనీవాసుల విజ్ఞప్తి**



త్రినెట్ న్యూస్, అక్టోబర్ 25:

మేడ్చల్‌మల్కాజిగిరి జిల్లా, కీసర సర్కిల్ పరిధిలోని దమ్మాయిగూడ డివిజన్ బండ్లగూడలో మసీదు సమీపంలో డ్రైనేజీ లీకేజీ సమస్యతో స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. డ్రైనేజీ నుంచి మురుగు నీరు రోడ్డుపైకి ప్రవహించడంతో రహదారిపై మురుగు నీరు నిలిచి, రాకపోకలకు ఇబ్బందికరంగా మారింది.

రోడ్డుపై మురుగు నీరు ప్రవహించడంతో ఆ మార్గంలో వెళ్లే పాదచారులు, ద్విచక్ర వాహనదారులు, ఇతర వాహనదారులు అవస్థలు పడుతున్నారు. కాలనీవాసులు మురుగు నీటిలోనే ప్రయాణించాల్సిన దుస్థితి నెలకొంది. దుర్వాసనతో పాటు పరిసరాల పరిశుభ్రత దెబ్బతినే ప్రమాదం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

సమస్యను సంబంధిత మున్సిపల్ అధికారులు వెంటనే పరిశీలించి డ్రైనేజీ లీకేజీని అరికట్టడంతో పాటు రోడ్డుపై పేరుకుపోయిన మురుగు నీటిని తొలగించాలని కాలనీవాసులు కోరుతున్నారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా శాశ్వత పరిష్కారం చూపాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

# సౌదీఅరేబియా రియాద్ లో గుండెపోటుతో అయిలాపూర్ గ్రామానికి చెందిన సాయి ప్రసాద్ మృతి

త్రినెట్ న్యూస్, అక్టోబర్ 25:



గల్ఫ్ కార్మికులకు ఎన్నారై పాలసీ, పిబిబివై భీమా ఎందుకు అత్యవసరం?అనే దాని గురించి ఆలోచిస్తే

కుటుంబ పోషణ కోసం గల్ఫ్ వెళ్లిన మరో తెలంగాణ బిడ్డ విగత జీవిగా మారాడు.

జగిత్యాల జిల్లా, కోరుట్ల మండలం, అయిలాపూర్ గ్రామానికి చెందిన సాయి ప్రసాద్ సౌదీ అరేబియా రియాద్ బాత్రూంలో ఉండగా తీవ్ర గుండెపోటుతో కన్నుమూశారు. ఆయనకు భార్య, ఇద్దరు చిన్న కుమారులు ఉన్నారు. కుటుంబ పెద్ద దిక్కును కోల్పోయి ఆ కుటుంబం రోడ్డున పడింది అని రాయికల్ రాజేష్ రాజ్ సౌదీ అరేబియా నుండి ఒక ప్రకటనలో తెలిపారు

ప్రస్తుతంమృతదేహాన్ని స్వగ్రామానికి తీసుకు రావడానికి అక్కడి తెలుగు సంఘాలు సాట ఇండియన్ ఎంబసి తో కలిసి ప్రయత్నిస్తున్నాయి.

ఇది అంత సులభం కాదు – డెత్ సర్టిఫికెట్ , పోలీస్ రిపోర్ట్ , ఎంబస్సీ ఎన్ఓసి లాంటి ప్రక్రియలకు రోజులు పడుతుంది.

అసలు సమస్య ఏంటి

గల్ఫ్ లో మనోళ్లు మానసిక ఒత్తిడి, విశ్రాంతి లేని పని, సరైన వైద్య పరీక్షలు లేక చిన్న వయసులోనే గుండెపోటుతో చనిపోతున్నారు.

చనిపోయాక కుటుంబాన్ని ఆదుకునే వారే లేరు.

"దీనికి పరిష్కారం ఏంటి?" అని రాయికల్ రాజేష్ రాజ్ కొన్ని సూచనలను ప్రభుత్వానికి విన్నవించాడుప్రభుత్వం తక్షణమే ఎన్నారై పాలసీ తీసుకురావాలి గల్ఫ్ కార్మికులు పంపే రెమిటెన్స్ లు దేశ జీడీపీ కి వెన్నెముక.

వారి రక్షణ, ఆరోగ్యం, పునరావాసం కోసం సమగ్ర ఎన్నారై పాలసీ తప్పనిసరిభారత ప్రభుత్వం చేయాలి

ప్రతి కార్మికుడు పి.బి.బి ఐ పాలసీ తీసుకోవాలి: ప్రభుత్వం ఇచ్చే ప్రవాసీ భారతీయ భీమా యోజన కేవలం రూ. 275 (2 ఏళ్లకు) / రూ. 375 (3 ఏళ్లకు)లి చెల్లిస్తే రూ. 10 లక్షల ప్రమాద భీమా, మృతదేహం తరలింపు ఖర్చు, ఆసుపత్రి, లీగల్ ఖర్చులు కవర్ చేస్తుంది.

అవగాహన లేక చాలామంది తీసుకోవడం లేదు.

మాగల్ఫ్ భాదితులకు డిమాండ్: సాయి ప్రసాద్ కుటుంబానికి తెలంగాణ ప్రభుత్వం రూ. 5 లక్షల ఎక్స్‌గ్రేషియ వెంటనే ప్రకటించాలి.

ఇది వార్త మాత్రమే కాదు, ప్రతి గల్ఫ్ కుటుంబం ఆలోచించాల్సిన విషయం.

సాయి ప్రసాద్ సౌదీలో గుండెపోటుతో మృతి. ఇద్దరు పిల్లలకు తండ్రి లేకుండా పోయాడు. గల్ఫ్ కార్మికుల ప్రాణాలు ఇలా పోతుంటే ప్రభుత్వాలు చూస్తూ ఊరుకోవద్దు.

సమగ్ర ఎన్ఆర్ఐ పాలసీ కావాలి.

౧ ప్రతి గల్ఫ్ కార్మికుడు కేవలం రూ.275 తో రూ.10 లక్షల భీమా ఇచ్చే పి.బి.బి వై పాలసీ తప్పక తీసుకోండిఅని తెలుపలి

మీ కుటుంబాన్ని సురక్షితంగా ఉంచండి అని కూడ తెలుపలి

తెలంగాణ ప్రభుత్వం బాధిత కుటుంబానికి రూ.5 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలిఅని రాజేష్ రాజ్ ప్రభుత్వాన్ని కోరారు

# చతుర్దశి పర్వదినంపురస్కరించు కొని చింతకుంట గ్రామం లోని ఉషా చాయ సమేత శ్రీ సూర్య నారాయణ స్వామి వారికి పంచామృత అభిషేకం




త్రినెట్ న్యూస్, అక్టోబర్ 25:

జగిత్యాల జిల్లా చింతకుంట గ్రామం లోని ఉషా చాయ సమేత శ్రీ సూర్య నారాయణ స్వామి వారికి పంచామృత అభిషేకం

సూర్య భగవానుని విశిష్టత ఆదివారం సూర్య భగవానుని ప్రత్యేక దినం

ఆదివారం హిందూ సాంప్రదాయంలో సూర్య భగవానుని (సూర్యుని)కి అంకితమైన పవిత్రమైన రోజు. ఈ రోజు సూర్యదేవుని ఆరాధించడం వల్ల ఆరోగ్యము, ఆయుష్మానుభవం, విజయం, ధనం, మరియు ప్రసిద్ధి లభిస్తాయని విశ్వాసం ఉంది.

తదియపర్వదినం పురస్కరించుకొని శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయములో శ్రీ సూర్య భగవానుకి, పంచామృత అభిషేకాలు, సామూహిక ఆదిత్య హృదయం పారయాణం అనంతరం ప్రత్యేక పల్లకి సేవ నిర్వహించడం జరిగినది. తదనంతరం అమృత నిర్గుండి కశాయం ఉచిత వితరణ చేయడం జరిగినదితదనంతరం సూర్య భగవాన్కు భక్తులు ముడుపులు కట్టారు

ఈ కార్యక్రమములోఫౌండర్ &ఛైర్మెన్ డాక్టర్ వడ్ల గట్ట రాజన్న,వర్కింగ్ ప్రెసిడెంట్ వొడ్నాల శ్రీనివాస్,,సహాయ కోశాధికారి గోపి,మేనేజింగ్ ట్రస్తి గట్టు రాజేందర్,భారతాల రాజసాగర్,పెద్ది శ్రీనివాస్, ప్రవీణ్ కుమార్, కాడార్ల రాజేందర్, లక్ష్మి నారాయణ -జ్యోతి,కావ్యశ్రీ,అర్చకులు నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఉక్రెయిన్ నుంచి మృతదేహం రవాణాకు ప్రభుత్వం చొరవ

**- ఫలించిన ఎమ్మెల్యే, మంత్రి అడ్లూరి ప్రత్యేక కృషి,**

**-భూమార్గంలో ఉక్రెయిన్ నుంచి పోలాండ్‌కు ఈనెల 31న స్వగ్రామం హస్నాబాద్కు చేరనున్న శవపేటిక**

త్రినెట్ న్యూస్, అక్టోబర్ 25:

జగిత్యాల అర్బన్ మండలం హస్నాబాద్ గ్రామానికి చెందిన వావిలాల సుదర్శన్ గౌడ్ మృతదేహాన్ని ఉక్రెయిన్ నుంచి స్వదేశానికి తీసుకురావడానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకున్నది. 'సీఎం ప్రవాసీ ప్రజావాణి' బృందం, ప్రభుత్వ ఉన్నతాధికారులు, భారత రాయబార కార్యాలయం సమన్వయంతో మృతదేహం తరలింపునకు చర్యలు చేపట్టారు.

ఉక్రెయిన్‌లో కాంక్రీట్ కార్మికుడిగా పనిచేస్తున్న సుదర్శన్ సెప్టెంబర్ 1న రష్యా క్షిపణి దాడిలో మరణించారు. దాదాపు 2 నెలల అనంతరం ఆయన మృతదేహం స్వదేశానికి చేరుకోనున్నది. క్షిపణి దాడి ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్న నేపథ్యంలో మృతదేహాన్ని తరలించేందుకు అనుమతి లభించడంలో జాప్యం జరిగినట్లు తెలుస్తున్నది.

ఉక్రెయిన్ నుంచి మృతదేహాన్ని స్వగ్రామానికి తెప్పించాలని మృతుడి భార్య భార్గవి ఇటీవల హైదరాబాద్‌లోని 'సీఎం ప్రవాసీ ప్రజావాణి'లో విజ్ఞప్తి చేసిన నేపథ్యంలో... ఈమేరకు ప్రభుత్వం వేగంగా స్పందించిందని తెలంగాణ ప్రభుత్వ ఎన్నారై అడ్వయిజరీ కమిటీ వైస్ ఛైర్మన్ మంద భీంరెడ్డి తెలిపారు.

జగిత్యాల ఎమ్మెల్యే డా. మాకునూరి సంజయ్ కుమార్, మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ప్రత్యేక విజ్ఞప్తుల మేరకు రాష్ట్ర ప్రభుత్వం ఈ వ్యవహారంపై చొరవ తీసుకున్నది. మృతదేహం తరలింపునకు అవసరమైన చర్యలు చేపట్టాలని ఉక్రెయిన్‌లోని భారత రాయబార కార్యాలయాన్ని కోరింది. ఈ మేరకు తెలంగాణ ప్రభుత్వ సాధారణ పరిపాలన శాఖ (జీఏడీపొలిటికల్) ముఖ్య కార్యదర్శి, సీనియర్ అధికారి అహ్మద్ నదీం ఈనెల 24న ఉక్రెయిన్‌లోని భారత రాయబారి అంజనీ కుమార్‌కు అత్యవసర సందేశం పంపారు.

**"భూమార్గంలో ఉక్రెయిన్ నుంచి పోలాండ్‌కు.".**

ఉక్రెయిన్ గగనతలంలో విమానాల రాకపోకలపై ఆంక్షలు ఉన్నందున, మృతదేహం ఉన్న శవపేటికను ఉక్రెయిన్ నుంచి పోలాండ్‌కు రోడ్డు మార్గంలో తరలించనున్నారు. అనంతరం



కేఎల్ఎం రాయల్ డచ్ ఎయిర్‌లైన్స్ విమానం ద్వారా పోలాండ్‌లోని వార్సా నుంచి నెదర్లాండ్స్‌లోని ఆమ్‌స్టర్‌డామ్‌కు, అక్కడి నుంచి హైదరాబాద్‌కు తీసుకురానున్నారు.

విమాన ప్రయాణం ఈనెల 29న ప్రారంభం కానుండగా, మృతదేహం అక్టోబర్ 31 తెల్లవారుజామున హైదరాబాద్ విమానాశ్రయానికి చేరుకోనున్నట్లు సమాచారం. అక్కడి నుంచి మృతదేహాన్ని స్వగ్రామానికి తరలించి అంత్యక్రియలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయనున్నారు.

# గూడూరులో బీఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం. - మాజీ మంత్రి సత్యవతి రాథోడ్.

త్రినెట్ న్యూస్, అక్టోబర్ 25:

లిమహబూబాబాద్ నియోజకవర్గంలోని గూడూరు మండల కేంద్రంలో నిర్వహించిన బీఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాజీ మంత్రి, బీఆర్ఎస్ పార్టీ జనరల్ సెక్రటరీ, వరంగల్‌నల్గొండఖమ్మం గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల మహబూబాబాద్ నియోజకవర్గ ఇన్‌చార్జి, సత్యవతి రాథోడ్ పాల్గొన్నారు.

ఈ సందర్భంగా రానున్న వరంగల్‌నల్గొండఖమ్మం గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థి విజయమే లక్ష్యంగా అనుసరించాల్సిన వ్యూహాలు, గ్రాడ్యుయేట్ ఓటర్ల నమోదు, పార్టీ శ్రేణులు చేపట్టాల్సిన కార్యాచరణపై ముఖ్య కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. ప్రతి కార్యకర్త సమన్వయంతో పనిచేస్తూ పార్టీ విజయానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.

ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ విజయానికి ప్రతి ఒక్కరూ క్షేత్రస్థాయిలో చురుగ్గా పనిచేయాలని,



గ్రాడ్యుయేట్ ఓటర్లను సమన్వయం చేసుకుంటూ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని సత్యవతి రాథోడ్ గారు సూచించారు

కార్యక్రమంలో పాల్గొన్న మహబూబాబాద్ మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ మరియు బిఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# సింగరేణిని మరింత బలోపేతం చేస్తాం -డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 25:**



సింగరేణిని మరింత బలోపేతం చేస్తామని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క వ్యాఖ్యానించారు. సింగరేణి అభివృద్ధి, సంస్థను మరింత బలోపేతం చేసే అంశాలపై తాము ప్రత్యేకంగా దృష్టిసారించామని పేర్కొన్నారు. హైదరాబాద్ ప్రజాభవన్‌లో సింగరేణి జనరల్ మేనేజర్లతో భట్టి విక్రమార్క ఈరోజు (ఆదివారం) ఇంటరాక్షన్ కార్యక్రమం నిర్వహించారు. సింగరేణి చరిత్రలో జీఎంలతో ప్రత్యక్ష సమీక్షా కార్యక్రమం కీలక సమావేశంగా నిలవనుంది. సింగరేణి సీఎండీ డా. బుద్ధ ప్రకాష్ జ్యోతి అధ్యక్షతన ఈ సమావేశం జరగుతోంది. సింగరేణిలోని మొత్తం 66 మంది జనరల్ మేనేజర్లతో సంస్థ పనితీరుపై ప్రత్యక్ష చర్చించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత సింగరేణి సాధించిన ప్రగతిని అధికారులు వివరించారు. జనరల్ మేనేజర్ల విధులు, బాధ్యతలు, క్షేత్రస్థాయి పనితీరుపై ఉప ముఖ్యమంత్రి ఆరా తీశారు. బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలు, సాధించిన ఉత్పత్తిపై అధికారులతో సమీక్షిచారు. బొగ్గు రవాణా, రేకుల లభ్యత, డిస్పాచ్ వివరాల గురించి మాట్లాడారు. ఓపెన్‌కాస్ట్, భూగర్భ గనుల్లో ఉత్పత్తి పరిస్థితులపై సమీక్షించారు. బొగ్గు ఉత్పత్తి పెంపు, రవాణా వేగవంతం, లక్ష్యాల సాధనపై అధికారులతో చర్చించారు. సింగరేణి భవిష్యత్ విస్తరణ, కొత్త గనుల అభివృద్ధి ప్రణాళికలపై సమాలోచనలు చేశారు. సంస్థ ఉత్పాదకత, సామర్థ్యం పెంపు, కార్యాచరణ మెరుగుదలపై భట్టి విక్రమార్క దిశానిర్దేశం చేశారు.

# వాకీటాకీల తప్పుదారి పట్టించే ప్రకటనలపై సీసీపీఏ కొరడా

## హోగర్ టెక్నాలజీస్‌కు రూ.లక్ష జరిమానా.. 12 సంస్థలపై మొత్తం రూ.58 లక్షల పెనాల్టీలు

**న్యూఢిల్లీ, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 25:**

వాకీటాకీల విక్రయాల్లో కీలక నియంత్రణ వివరాలను వెల్లడించకుండా వినియోగదారులను తప్పుదారి పట్టిస్తున్న సంస్థలపై కేంద్ర వినియోగదారుల పరిరక్షణ ప్రాధికార సంస్థ (సీసీపీఏ) చర్యలు ముమ్మరం చేసింది. ఆపరేటింగ్ ఫ్రీక్వెన్సీలు, లైసెన్సింగ్ నిబంధనలను స్పష్టంగా తెలియజేయకుండా ప్రకటనలు ఇచ్చిన హోగర్ టెక్నాలజీస్ అండ్ ఇన్నోవేషన్స్ ఎల్‌ఎల్‌పీపై రూ.లక్ష జరిమానా విధించింది. సీసీపీఏ చీఫ్ కమిషనర్ నిధి ఖరే, కమిషనర్ అనుపమ్ మిశ్రా నేతృత్వంలో వినియోగదారుల పరిరక్షణ చట్టం--2019 కింద ఈ ఉత్తర్వులు జారీ అయ్యాయి.

హోగర్ సంస్థ వెబ్‌సైట్‌లో ప్రదర్శించిన వివిధ వాకీటాకీ మోడళ్ల ప్రకటనలు, ఉత్పత్తుల వివరాలను పరిశీలించగా.. వాటి వినియోగానికి వర్తించే ఫ్రీక్వెన్సీలు, లైసెన్సులు, నియంత్రణ అనుమతులపై తగిన సమాచారం లేదని సీసీపీఏ గుర్తించింది. దీంతో అవసరమైన అనుమతులు లేకుండానే పరికరాలను చట్టబద్ధంగా ఉపయోగించవచ్చనే అపోహ

**వినియోగదారుల్లో ఏర్పడే అవకాశం ఉందని పేర్కొంది.**

తమ వద్ద చెల్లుబాటయ్యే డీలర్ పొసెసింగ్ లైసెన్స్, పరికరాలకు ఎక్విప్‌మెంట్ టైప్ అప్రూవల్ ధ్రువీకరణలు ఉన్నాయని సంస్థ వాదించింది. తమ వెబ్‌సైట్ సమాచారం అందించేందుకు, వ్యాపార విచారణలు స్వీకరించేందుకు మాత్రమే ఉద్దేశించిందని, నేరుగా ఆన్‌లైన్ లావాదేవీలు నిర్వహించడం లేదని తెలిపింది. అయితే అనుమతులు కలిగి ఉన్నంత మాత్రాన కొనుగోలుకు ముందు వినియోగదారులకు పూర్తి సమాచారం అందించాల్సిన బాధ్యత నుంచి తప్పించుకోలేరని సీసీపీఏ స్పష్టం చేసింది.

పేమెంట్‌సదుపాయం లేకున్నా ప్రకటనలకు నిబంధనలు వర్తిస్తాయివెబ్‌సైట్‌లో పేమెంట్ గేట్‌వే లేదా షాపింగ్ కార్ట్ లేకపోయినా.. అందులోని ఉత్పత్తుల ప్రచారం వినియోగదారుల పరిరక్షణ చట్టం పరిధిలోకే వస్తుందని ప్రాధికార సంస్థ తేల్చిచెప్పింది. ఉత్పత్తిని ఏ విధానంలో విక్రయించినా, దాని చట్టబద్ధ వినియోగానికి అవసరమైన వివరాలను ప్రకటనల్లో వెల్లడించాలని సూచించింది.

2018 నాటి సంబంధిత నిబంధనల ప్రకారం 446.0--446.2 మెగాహెర్ట్జ్ ఫ్రీక్వెన్సీ పరిధిలో పనిచేసే పర్సనల్ మొబైల్ రేడియోలకు నిర్దేశిత షరతులకు లోబడి లైసెన్స్ మినహాయింపు ఉంటుంది. ఆ పరిధికి వెలుపల పనిచేసే పరికరాలకు సంబంధిత నియంత్రణ నిబంధనలు వర్తిస్తాయని తెలిపింది.

16,970కిపైగా నిబంధనలకు విరుద్ధమైన లిస్టింగులు గుర్తింపు

ఆన్‌లైన్ వేదికల్లో తప్పనిసరి నియంత్రణ వివరాలు లేకుండా వాకీటాకీలను విక్రయిస్తున్న వ్యవహారాన్ని సీసీపీఏ సుమోటోగా పరిశీలించింది. వివిధ ప్లాట్‌ఫామ్‌లలో 16,970కిపైగా నిబంధనలకు విరుద్ధమైన లిస్టింగులను గుర్తించి, అమెజాన్, ఫ్లిప్‌కార్ట్, మీషో, మెటా, జియోమార్ట్, ఇండియామార్ట్, ట్రేడ్‌ఇండియా తదితర 13 ఈ--కామర్స్ సంస్థలకు నోటీసులు జారీ చేసింది.

ఇప్పటివరకు 12 సంస్థలపై తుది ఉత్తర్వులు జారీ చేసి, మొత్తం రూ.58 లక్షల జరిమానాలు విధించినట్లు సీసీపీఏ వెల్లడించింది. వీటిలో కొన్ని సంస్థలు ఉత్తర్వులు, విచారణ ప్రక్రియలను న్యాయ వేదికల్లో సవాలు చేశాయని తెలిపింది.

వాకీటాకీల ప్రకటనల్లో ఆపరేటింగ్ ఫ్రీక్వెన్సీలు, వర్తించే లైసెన్సింగ్ అవసరాలు, ఇతర ముఖ్యమైన నియంత్రణ సమాచారాన్ని స్పష్టంగా పొందుపరచాలని సీసీపీఏ పునరుద్ఘాటించింది. వివరాలను దాచిపెట్టడం వల్ల వినియోగదారులు చట్టపరమైన, ఆర్థికపరమైన ఇబ్బందులు ఎదుర్కొనే ప్రమాదం ఉందని పేర్కొంది. వినియోగదారుల ప్రయోజనాల పరిరక్షణకు, తప్పుదారి పట్టించే ప్రకటనలు, అనుచిత వ్యాపార పద్ధతుల నియంత్రణకు చర్యలు కొనసాగిస్తామని స్పష్టం చేసింది.

# ‘ఆపరేషన్ ట్రైడెంట్’తో అంతర్జాతీయ డ్రగ్స్ ముఠాకు భారీ దెబ్బ

**న్యూఢిల్లీ, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 25:**

మాదకద్రవ్యాల అక్రమ రవాణాపై కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ‘ఆపరేషన్ ట్రైడెంట్’లో అంతర్జాతీయ డ్రగ్స్ ముఠా గుట్టురట్టయింది. అక్టోబర్ 23న అసోం, మిజోరం, మణిపూర్ రాష్ట్రాల్లోని 38 ప్రాంతాల్లో కేంద్ర దర్యాప్తు సంస్థలు, ఆయా రాష్ట్రాల పోలీసులు ఏకకాలంలో దాడులు నిర్వహించారు. ఈ చర్యల్లో 18 మందిని అరెస్టు చేశారు.

దర్యాప్తులో రూ.100 కోట్ల విలువైన హవాలా లావాదేవీలు వెలుగులోకి వచ్చాయి. ముఠాతో సంబంధమున్న 1,424 బ్యాంకు ఖాతాలను స్తంభింపజేయడంతోపాటు రూ.17.82 కోట్ల విలువైన ఆస్తులను అటాచ్ చేశారు. దాడుల్లో 500 డిటోనేటర్లు, రూ.12 లక్షల నగదును స్వాధీనం చేసుకున్నారు.

భారత్, మయన్మార్, బంగ్లాదేశ్ సరిహద్దుల మీదుగా ‘డెత్ ట్రయాంగిల్ కారిడార్’ ద్వారా ఈ నెట్‌వర్క్ మాదకద్రవ్యాలను అక్రమంగా రవాణా చేస్తున్నట్లు వెల్లడైంది. మూడు రాష్ట్రాల్లో సమన్వయంతో చేపట్టిన ఈ ఆపరేషన్ అంతర్జాతీయ మాదకద్రవ్యాల రవాణా వ్యవస్థకు గట్టి దెబ్బగా నిలిచింది.

2029 డిసెంబర్ 31 నాటికి మాదకద్రవ్యాల నెట్‌వర్క్‌లను నిర్మూలించాలన్న లక్ష్యానికి ఈ చర్య బలాన్ని చేకూర్చిందని కేంద్ర ప్రభుత్వం పేర్కొంది. చివరి డ్రగ్స్ ముఠాను అంతం చేసే వరకు చర్యలు కొనసాగుతాయని స్పష్టం చేసింది. ఆపరేషన్‌లో పాల్గొన్న కేంద్ర సంస్థలు, మూడు రాష్ట్రాల పోలీసులతో కూడిన మాదకద్రవ్యాల నిరోధక బృందాన్ని అభినందించింది.

# అక్టోబర్ 30న జనసేన తెలంగాణ ‘అలయ్ బలయ్’

**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 25:**

జనసేన పార్టీ తెలంగాణ రాష్ట్ర కార్యాలయంలో అక్టోబర్ 30, శుక్రవారం ఉదయం 9 గంటల నుంచి ‘జనసేన తెలంగాణ అలయ్ బలయ్’ ఆత్మీయ సమ్మేళనం నిర్వహించనున్నారు. జనసేన పార్టీ అధ్యక్షుడు, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వ స్ఫూర్తితో, తెలంగాణ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ, ఉమ్మడి ఖమ్మం, నల్గొండ, వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్ గడల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరగనుంది.పార్టీ రాష్ట్ర, జిల్లా నాయకులతో పాటు పార్లమెంట్, అసెంబ్లీ నియోజకవర్గ కోఆర్డినేటర్లు, మండల స్థాయి నాయకులు పాల్గొననున్నారు. నాయకత్వం నుంచి క్షేత్రస్థాయి కార్యకర్తల వరకు ఆత్మీయ అనుబంధం, పరస్పర విశ్వాసం, సంస్థాగత సమన్వయాన్ని బలోపేతం చేయడం ఈ సమ్మేళనం ప్రధాన ఉద్దేశం. తెలంగాణ ఆకాంక్షలు, యువత భవిష్యత్తు, విద్య, ఉపాధి, ప్రజారోగ్యం, సామాజిక న్యాయం వంటి అంశాలపై ఉమ్మడి అవగాహన పెంపొందిస్తూ, ప్రజాసేవలో సమిష్టిగా ముందుకు సాగేందుకు ఈ కార్యక్రమం వేదిక కానుంది.

# తాగునీటి సమస్య పరిష్కారానికి ముందస్తు చర్యలు చేపట్టాం

## రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

**ఖమ్మం, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 25:**

తాగునీటి కష్టాలు తలెత్తకుండా తమ ప్రభుత్వం అప్రమత్తంగా ఉందని తెలంగాణ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వ్యాఖ్యానించారు. ఎల్‌నినో ప్రభావంతో ఉమ్మడి ఖమ్మం జిల్లాలో తాగునీటి సమస్య పరిష్కారానికి ముందస్తు చర్యలు చేపట్టామని పేర్కొన్నారు. ఈరోజు (ఆదివారం) దుమ్ముగూడెం ఆనకట్ట వద్ద నీటి నిల్వ పనులను మంత్రి తుమ్మల పరిశీలించారు. కుమ్మరి గూడెం వైపు ఒడ్డు నుంచి దుమ్ముగూడెం అవతల ఒడ్డుకు బోటులో చేరుకున్నారు. ఆనకట్టపైన ఒక మీటర్ ఎత్తున ఏర్పాటు చేస్తున్న ఇసుక బస్తాల పనులను పరిశీలించారు. త్వరితగతిన పనులు పూర్తి చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడారు. సూపర్ ఎల్‌నినో ప్రపంచానికి విపత్తులా మారిందని వెల్లడించారు.



గోదావరి నీటిని నిల్వచేస్తున్నాం..

ఉమ్మడి ఖమ్మం జిల్లాలో తాగునీటి గండం లేకుండా గోదావరి నీటిని నిల్వచేస్తున్నామని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చెప్పుకొచ్చారు. దుమ్ముగూడెం ఆనకట్టపై మీటర్ ఎత్తున నీరు నిలిచేలా ఇసుక బస్తాలు ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఒక టీఎంసీ నీళ్లు నిల్వ చేసేలా పనులు సాగుతున్నాయని అన్నారు. ఎగువ నుంచి వరద ఉధృతి ఉన్నా ఇసుక బస్తాలు దెబ్బ తినకుండా జాగ్రత్తలు తీసుకుంటామని తెలిపారు. తాగునీటికి ఇబ్బందులు తలెత్తకుండా దుమ్ముగూడెం వద్ద నీటి నిల్వ కోసం చర్యలు చేపట్టాలని సీఎం రేవంత్‌రెడ్డికి తెలిపామని అన్నారు. తక్షణమే ఆయా పనులు చేపట్టాలని సీఎం రేవంత్‌రెడ్డి అధికారులకు ఆదేశాలు జారీ చేశారని పేర్కొన్నారు.

ప్రజలు అసాధారణ పరిస్థితుల్లో జాగ్రత్తగా ఉండాలి..

ఎల్‌నినో ప్రభావంతో 0.5 డిగ్రీలు పెరిగితేనే ఎండలు భగ్గుమంటున్నాయని మంత్రి తుమ్మల చెప్పారు. పసిఫిక్ మహా సముద్రంలో ఉష్ణోగ్రత 3 నుంచి 4 డిగ్రీలు పెరిగే అవకాశం ఉందని ప్రపంచ వాతావరణ సంస్థ అంచనా వేసిందని తెలిపారు. ఎల్‌నినో ప్రభావంతో ఎండలు 50 డిగ్రీలు చేరే అవకాశం ఉందని చెప్పారు. ప్రజలు అసాధారణ పరిస్థితుల్లో జాగ్రత్తగా ఉండాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సూచించారు.

# జవహర్ నగర్ డంపింగ్ యార్డుకు శాశ్వత పరిష్కారం చూపాలి

## ఒక్క కిలో చెత్త కూడా అక్కడికి రానివ్వొద్దు.. ఉన్న చెత్తను రీసైకిల్ చేయాలి: ఎంపీ ఈటల రాజేందర్

**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 25:**

జవహర్ నగర్ డంపింగ్ యార్డు వల్ల పరిసర ప్రాంతాల ప్రజలు ఎదుర్కొంటున్న కాలుష్య సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పాలకులకు వ్యక్తిగత కక్షలు ఉండకూడదని, ప్రజా సమస్యలను పరిష్కరించడంలోనే పదవులకు సార్థకత ఉంటుందని పేర్కొన్నారు. జవహర్ నగర్ డంపింగ్ యార్డు కాలుష్య నియంత్రణ, బాధిత ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సమావేశానికి ప్రొఫెసర్ మురళీ మనోహర్ అధ్యక్షత వహించగా, మేధావులు, పర్యావరణవేత్తలు, డంపింగ్ యార్డు బాధితులు పాల్గొన్నారు.

**ప్రజలు నరకం అనుభవిస్తున్నారు**

జవహర్ నగర్, పరిసర ప్రాంతాల ప్రజలు ప్రాణాలు పోయినా పర్వాలేదన్నట్లుగా జీవిస్తున్నారని ఈటల రాజేందర్ ఆవేదన వ్యక్తం చేశారు. డంపింగ్ యార్డు కారణంగా సుమారు 30 కిలోమీటర్ల పరిధిలో కాలుష్య సమస్యలు ఉన్నాయని, మహిళలు గర్భస్రావాల సమస్యలను ఎదుర్కొంటున్నారని, పిల్లలకు చర్మ సంబంధిత ఇబ్బందులు ఉన్నాయని పేర్కొన్నారు. ఈ ప్రాంతంలోని పిల్లలకు చర్మ ఇన్ఫెక్షన్లు ఉన్నాయనే కారణంతో పాఠశాలల్లో చేర్చుకోవడం లేదని బాధితులు తన దృష్టికి తీసుకొచ్చినట్లు తెలిపారు.

జవహర్ నగర్‌లో ఒక బాలుడిని కుక్కలు పీక్కుతిన్న ఘటన తనను తీవ్రంగా కలచివేసిందని గుర్తుచేశారు. ఈ ప్రాంత ప్రజల సమస్యలను నిర్లక్ష్యం చేయడం తగదని, కాలుష్యం నుంచి ప్రజలకు విముక్తి కల్పించడం ప్రభుత్వ బాధ్యత అని స్పష్టం చేశారు.

**రాంకీ సంస్థపై విమర్శలు**

రాంకీ సంస్థ తన ఆర్థిక బలం, పలుకుబడితో కోర్టులు ఇచ్చిన తీర్పులను సైతం అమలు చేయకుండా వ్యవహరిస్తోందని ఈటల రాజేందర్ ఆరోపించారు. ప్రజల కోసం ఖర్చు చేయాల్సిన కార్పొరేట్ సామాజిక బాధ్యత (సీఎస్‌ఆర్) నిధులను జవహర్ నగర్ ప్రాంతంలో తాగునీరు, రహదారులు, ఇతర మౌలిక సదుపాయాల అభివృద్ధికి వినియోగించకుండా ఇతర రాష్ట్రాల్లో ఖర్చు చేస్తున్నారని విమర్శించారు. చెత్తను ఏరుకుని జీవించే వారి ఉపాధిని కూడా రాంకీ సంస్థ దెబ్బతీస్తోందని ఆరోపించారు. సంస్థ లాభాలు సంపాదించడాన్ని తాను తప్పుపట్టడం లేదని, అయితే ప్రజలకు నష్టం కలిగిస్తూ లాభాలు ఆర్జించడం సరికాదని హితవు పలికారు. పాలకులే ప్రజలకు



రక్షణగా ఉండాల్సింది పోయి, కంచె చేను మేసినట్లు వ్యవహరిస్తే ప్రజలకు చట్టాలపై నమ్మకం ఎలా ఉంటుందని ప్రశ్నించారు.

**జీరో పొల్యూషన్ టెక్నాలజీతో పరిష్కారం**

చెత్త నిర్వహణకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించాలని ఎంపీ సూచించారు. మరో ప్రాంతంలో చెత్త డంపింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలన్నా ప్రజలు అంగీకరించే పరిస్థితి లేదని, అందువల్ల జీరో పొల్యూషన్ టెక్నాలజీతో చెత్త నిర్వహణ కేంద్రాలను ఏర్పాటు చేయాలని కోరారు. చెత్తను విద్యుత్ ఉత్పత్తి, బయోగ్యాస్, సేంద్రియ ఎరువుల తయారీకి వినియోగించే ప్లాంట్లను ఏర్పాటు చేయాలని సూచించారు. ఢిల్లీలో కోట్ల టన్నుల చెత్తను రీసైకిల్ చేస్తున్న విషయాన్ని ప్రస్తావిస్తూ, అలాంటి ఆధునిక విధానాలను ఇక్కడ కూడా అమలు చేయవచ్చన్నారు. డంపింగ్ యార్డు సమస్యపై ఇప్పటికే పార్లమెంట్‌లో మాట్లాడానని, కేంద్ర మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్‌ను కూడా కలిసి సమస్యను వివరించామని తెలిపారు.నాలుగు నెలలైనా ముందుకు కదలని సమస్య

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని తొలిసారి కలిసింది జవహర్ నగర్ ప్రజల సమస్య పరిష్కారం కోసమేనని ఈటల రాజేందర్ వెల్లడించారు. ప్రజల తరఫున ప్రశ్నించే గొంతుకగా అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం ఈ సమస్యను పరిష్కరిస్తుందని ఆశించామని, అయితే సమావేశాలు నిర్వహించినప్పటికీ ఆచరణలో ఎలాంటి పురోగతి కనిపించడం లేదని విమర్శించారు. సమస్య పరిష్కారంపై చిత్తశుద్ధి లేదని, నాలుగు నెలలు గడిచినా పరిస్థితి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్లుగా ఉందని అన్నారు. రాజ్యాంగాన్ని, న్యాయస్థానాల తీర్పులను గౌరవించకుండా వ్యవహరించే వారిపై ఎలాంటి చర్యలు తీసుకుంటారని ఆయన ప్రశ్నించారు. ప్రజలకు న్యాయం చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని స్పష్టం చేశారు.

ఈ నెల 27 నుంచి పాదయాత్ర

జవహర్ నగర్ డంపింగ్ యార్డు సమస్య పరిష్కారం కోసం అక్టోబర్ 27 నుంచి పాదయాత్ర ప్రారంభించనున్నట్లు ఈటల రాజేందర్ ప్రకటించారు. ప్రతి బాధిత కుటుంబం నుంచి కనీసం ఒక్కరైనా పాదయాత్రలో పాల్గొనాలని భావిస్తున్నట్లు తెలిపారు. ప్రజల సమస్య పరిష్కారం అయ్యే వరకు తాను రాజీపడే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు.

ఈ సమస్య పరిష్కారానికి కేంద్ర ప్రభుత్వం నుంచి అవసరమైన నిధులు తీసుకొచ్చే బాధ్యతను కూడా తాము తీసుకుంటామని హామీ ఇచ్చారు. ప్రజల ఆరోగ్యాన్ని, పర్యావరణాన్ని కాపాడేందుకు రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరారు. డంపింగ్ యార్డు కారణంగా వెలువడుతున్న కాలుష్యం 12 లక్షల కార్ల నుంచి వచ్చే కాలుష్యంతో సమానమని పేర్కొంటూ, ఈ సమస్య తీవ్రతను ప్రభుత్వం గుర్తించాలని అన్నారు.

**రాజకీయ కక్షలకు ప్రజలను బలి చేయొద్దు**

కాళేశ్వరం ప్రాజెక్టుపై మాట్లాడుతూ, గత ప్రభుత్వ తప్పిదాలపై చర్యలు తీసుకోవాలనే పేరుతో తెలంగాణ రైతులను, ప్రజలను ఇబ్బందులకు గురిచేయవద్దని ఈటల రాజేందర్ అన్నారు. కేసీఆర్‌ను బోనులో పెట్టాలని తాను గతంలోనూ చెప్పానని, అయితే నీటిని ఎత్తిపోసి వినియోగించుకోలేకపోవడం వల్ల ప్రజలకు నష్టం జరిగిందని విమర్శించారు. 670 టీఎంసీల నీరు దిగువకు వెళ్లిపోయిందని, రాష్ట్ర అవసరాలకు 150 టీఎంసీల నీరు సరిపోయేదని పేర్కొన్నారు. జవహర్ నగర్ సమస్యను రాజకీయాలకు అతీతంగా పరిష్కరించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి సూచించారు. పాలకులకు వ్యక్తిగత కక్షలు ఉండకూడదని, గొప్ప పదవిలో ఉండటం కంటే ఆ పదవికి ఎంత న్యాయం చేస్తున్నామన్నదే ముఖ్యమని అన్నారు. రేవంత్.. కాలగర్భంలో కలిసిపోతావా? గుర్తుండిపోయేలా ఉంటావా? నిర్ణయించుకో”లిలి అంటూ ముఖ్యమంత్రికి సవాల్ విసిరారు.

ఒక్క కిలో చెత్త కూడా రానివ్వొద్దు

జవహర్ నగర్ డంపింగ్ యార్డుకు ఇకపై ఒక్క కిలో చెత్త కూడా రానివ్వకూడదని, ఇప్పటికే పేరుకుపోయిన చెత్తను పూర్తిస్థాయిలో రీసైకిల్ చేయాలని ఈటల రాజేందర్ డిమాండ్ చేశారు. ప్రజల ఆరోగ్యం, పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యం ఇస్తూ ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టాలని కోరారు. జవహర్ నగర్ ప్రజలకు కాలుష్యం నుంచి శాశ్వత విముక్తి కల్పించడమే తమ లక్ష్యమని స్పష్టం చేశారు.

# ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం ప్రజలంతా ఉద్యమంలో భాగస్వాములు కావాలి: ప్రభుత్వ విప్ బల్మూరి వెంకట్

## తమిళనాడులో ‘ఓట్ బచావో -- దేశ్ బచావో -- సీఈసీ హటావో’ కార్యక్రమంలో పాల్గొన్న బల్మూరి వెంకట్

**చెన్నై, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 25:**

ఏఐసీసీ ఆదేశాల మేరకు దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న ‘ఓట్ బచావో -- దేశ్ బచావో -- సీఈసీ హటావో’ నిరసన కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ విప్ బల్మూరి వెంకట్ ఈ రోజు తమిళనాడులో పర్యటించారు. ఈ సందర్భంగా టీఎన్‌సీసీ అబ్జర్వర్ కిజ్హనూర్ రాజేంద్రన్, డీసీసీ అధ్యక్షులతో కలిసి పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా బల్మూరి వెంకట్ మాట్లాడుతూ.. దేశంలో ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించుకోవడానికి ప్రజలంతా ఐక్యంగా ఉద్యమంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఓటర్ల జాబితాల నుంచి ప్రజల పేర్లను తొలగిస్తున్నారని, ఈ వ్యవహారంపై ప్రశ్నించే వారిపట్ల కేంద్ర ప్రభుత్వం నిరంకుశంగా వ్యవహరిస్తోందని విమర్శించారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత కీలకమని, ప్రతి అర్హుడైన పౌరుడికి తన ఓటు హక్కును వినియోగించుకునే అవకాశం కల్పించాల్సిన బాధ్యత సంబంధిత అధికారులపై ఉందని పేర్కొన్నారు. ఓటు హక్కును కాపాడుకోవడం, ఓటర్ల జాబితాల్లో అక్రమంగా పేర్లు తొలగించబడిన వారికి న్యాయం జరిగేలా చూడడం లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ దేశవ్యాప్తంగా ఈ



కార్యక్రమాన్ని చేపట్టిందని తెలిపారు. అక్టోబర్ 25 నుంచి నవంబర్ 25 వరకు దేశవ్యాప్తంగా ఓటర్ల జాబితాల నుంచి పేర్లు తొలగించబడిన వారిని నేరుగా కలిసి, వారి వివరాలను పరిశీలించి, తిరిగి ఓటు నమోదు చేసుకునేలా అవసరమైన చర్యలు తీసుకోవాలని పార్టీ శ్రేణులకు సూచించినట్లు వెల్లడించారు.ప్రజాస్వామ్య వ్యవస్థను బలోపేతం చేయడంతో పాటు ప్రతి పౌరుడి ఓటు హక్కును పరిరక్షించేందుకు కాంగ్రెస్ పార్టీ నిరంతరం పోరాడుతుందని బల్మూరి వెంకట్ స్పష్టం చేశారు. ఓటు హక్కు పరిరక్షణ ఉద్యమంలో ప్రజలు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని ప్రజాస్వామ్య పరిరక్షణకు తమ వంతు సహకారం అందించాలని ఆయన కోరారు.

## వైభవంగా రాగ ఫైన్ ఆర్ట్స్ అకాడమీ 'శక్తి పురస్కార్' వేడుకలు
## ఆకట్టుకున్న విద్యార్థుల సంగీత, నృత్య ప్రదర్శనలు

**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 25:**
విద్యతో పాటు కళల్లోనూ విద్యార్థులు రాణించాలని ఏ.టి. శంకర్ రామన్, డీసీపీ సుంకర సత్యనారాయణ సూచించారు. రాగ ఫైన్ ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో చిక్కడపల్లిలోని శ్రీ త్యాగరాయ గానసభలో నిర్వహించిన 27వ గ్రాండ్ ఈవెంట్ 'శక్తి పురస్కార్--రాగ రంజని' కార్యక్రమానికి వారు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సినీ సంగీతం, శాస్త్రీయ నృత్యం, తబలా విన్యాసాలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి.




తమిళగ వెట్రి కళగం (టీవీకే) పార్టీ తంజావూరు జిల్లా సాంస్కృతిక విభాగ కార్యదర్శి ఏ.టి. శంకర్ రామన్, డీసీపీ సుంకర సత్యనారాయణ మాట్లాడుతూ.. విద్యార్థులు స్పష్టమైన లక్ష్యంతో ముందుకు సాగాలని కోరారు. శాస్త్రీయ నృత్యాభ్యాసం ద్వారా క్రమశిక్షణ, పట్టుదల, అంకితభావం అలవడతాయని పేర్కొన్నారు. చదువుతో పాటు సృజనాత్మక రంగాలకు సముచిత ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు.
యువతలో కళాత్మక ప్రతిభను వెలికితీస్తూ, భారతీయ కళా సంప్రదాయాల పరిరక్షణకు అకాడమీ చేస్తున్న కృషిని అతిథులు ప్రశంసించారు. యువ కళాకారులను తీర్చిదిద్దడంతో పాటు వారి ప్రతిభను ప్రదర్శించేందుకు వేదిక కల్పించడం అభినందనీయమన్నారు.
అనంతరం కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులకు ముఖ్య అతిథుల చేతుల మీదుగా జ్ఞాపికలు, పతకాలు, ప్రశంసాపత్రాలు అందజేశారు. విద్యార్థుల ప్రదర్శనలకు ప్రేక్షకులు, తల్లిదండ్రుల నుంచి విశేష స్పందన లభించింది. సంగీతం, నృత్యం, లయ సమ్మేళనంగా సాగిన వేడుక ఆనందోత్సాహాల మధ్య ముగిసింది.

## చరిత్రను కళ్లముందుకు తీసుకొచ్చే హెరిటేజ్ వాక్‌లు.. ఢిల్లీలో కొత్త కార్యక్రమం

**న్యూఢిల్లీ:ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 25:**
**ఆరు ప్రాంతాలు.. ఆరు నెలల్లో 12 పర్యటనలు**
న్యూఢిల్లీ: నగర చారిత్రక కట్టడాలు, ప్రకృతి సంపద, పురాతన నిర్మాణాలపై ప్రజల్లో అవగాహన పెంచేందుకు ఢిల్లీ అభివృద్ధి సంస్థ (DDA), ఇండియన్ నేషనల్ ట్రస్ట్ ఫర్ ఆర్ట్ అండ్ కల్చరల్ హెరిటేజ్ (INTACH) సంయుక్తంగా కొత్త కార్యక్రమాన్ని చేపడుతున్నాయి.అక్టోబర్ 24 నుంచి ఆరు నెలలపాటు ఆరు ప్రాంతాల్లో మొత్తం 12 మార్గదర్శక హెరిటేజ్, నేచర్ వాక్‌లు నిర్వహించేందుకు ప్రణాళిక రూపొందించారు. చారిత్రక ప్రాంతాల ప్రాముఖ్యత, నిర్మాణ శైలి, పరిసర ప్రకృతి, వాటి పరిరక్షణ అవసరాలను ప్రజలకు వివరించడం ఈ కార్యక్రమ ప్రధాన ఉద్దేశం. ఢిల్లీలోని చారిత్రక కట్టడాలు భారతదేశంలోని విభిన్న రాజవంశాలు, నిర్మాణ సంప్రదాయాలు, సామాజిక పరిణామాలకు సాక్ష్యాలుగా నిలుస్తున్నాయి. వాటిని ప్రత్యక్షంగా సందర్శిస్తూ చరిత్రను తెలుసుకోవడం పుస్తకాల ద్వారా లభించే పరిజ్ఞానానికి అదనపు అనుభవాన్ని అందిస్తుంది.



**వారసత్వ పరిరక్షణలో ప్రజల భాగస్వామ్యం కీలకం**
చారిత్రక కట్టడాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం, గోడలపై రాతలు రాయకపోవడం, పురాతన నిర్మాణాలను దెబ్బతీయకుండా చూడడం వంటి చిన్న చర్యలు కూడా వారసత్వ పరిరక్షణలో ముఖ్యమైనవి. పర్యాటకులు, విద్యార్థులు, స్థానిక ప్రజలకు అవగాహన కల్పించడం ద్వారా చారిత్రక సంపదను భవిష్యత్తు తరాలకు భద్రంగా అందించవచ్చు.

## హరప్పా నాగరికత నుంచి ఆధునిక శిల్పకళ వరకు.. ఢిల్లీలో అరుదైన కళా ప్రదర్శన

**న్యూఢిల్లీ:ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 25:**
న్యూఢిల్లీ: భారతీయ శిల్పకళా చరిత్రను ప్రాచీన నాగరికత నుంచి సమకాలీన సృజన వరకు పరిచయం చేసే 'తక్షణమ్' (TAKSHANAM) ప్రదర్శన దేశ రాజధానిలోని నేషనల్ గ్యాలరీ ఆఫ్ మోడర్న్ ఆర్ట్‌లో ప్రారంభమైంది. అక్టోబర్ 16న ప్రారంభమైన ఈ ప్రదర్శనలో 150 మంది కళాకారులు రూపొందించిన 250కి పైగా శిల్పాలను ప్రదర్శిస్తున్నారు.
ప్రాచీన హరప్పా నాగరికతకు సంబంధించిన కళా సంప్రదాయాల నుంచి ఆధునిక శిల్పకళలో చోటుచేసుకున్న కొత్త ప్రయోగాల వరకు భారతీయ కళాకారుల సృజనాత్మక ప్రయాణాన్ని ఈ ప్రదర్శన పరిచయం చేస్తోంది. వివిధ కాలాలకు చెందిన కళా శైలులు, వస్తువుల వినియోగం, రూపకల్పనలో వచ్చిన మార్పులను ఒకే వేదికపై పరిశీలించే అవకాశం సందర్శకులకు లభిస్తోంది.శిల్పకళ అనేది రాయి, లోహం, కలప వంటి పదార్థాలకు రూపం ఇవ్వడమే కాదు;



ఒక కాలపు సామాజిక జీవనం, విశ్వాసాలు, సాంకేతిక నైపుణ్యాలు, సౌందర్య దృష్టిని ప్రతిబింబించే కళారూపం. పురాతన శిల్పాల నుంచి ఆధునిక కళాకృతుల వరకు వచ్చిన మార్పులు భారతీయ సృజనాత్మకతలోని నిరంతర పరిణామాన్ని తెలియజేస్తున్నాయి.









## శాస్త్రీయ నృత్యాలతో మురిసిన గాన సభ













**హైదరాబాద్, చిక్కడపల్లి, ట్రైనెట్ న్యూస్, అక్టోబరు 25:**
నాట్య గురువులు రేవతి ప్రశాంత్ రచ్చ నరేష్ జాహ్నవి,శ్రీవాణి ల వందకు పైగా శిష్య బృందం శాస్త్రీయ నృత్య అంశాల ప్రదర్శన తో శ్రీ త్యాగరాయ గానసభ మువ్వల సవ్వడి తో మురిసింది వైష్ణవి ఆర్ట్స్ థియేటర్స్ నిర్వహణలో దేవీ నవరాత్రి ఉత్సవాలు పురస్కరించుకుని నవ శక్తి కళా పురస్కార ప్రదానం సభ జరిగింది ముఖ్య అతిథిగా విశ్రాంత న్యాయమూర్తి మధుసూదన్ పాల్గొని నాట్య గురువు లకు పురస్కారాలు ప్రదానం చేసి మాట్లాడారు దేవీ నవరాత్రి ఉత్సవాలు ముగిసినా శక్తి స్వరూపం శాశ్వతం గా నిలిచి ఉంటుంది అన్నారు శక్తి ఆరాధన తప్పని సరిగా ప్రతి ఒక్కరూ చేయాలి నాట్య కళాకారిణి లు శక్తి ఉపాసన నర్తనం లో ఉంటుందని చెప్పారు సంఖ్యా శాస్త్ర వేత్త దైవజ్ఞ శర్మ తమ శుభాకాంక్షలు తెలిపారు సంస్థ నిర్వాహకులు ధనరాజ్ రాజేష్ కార్యక్రమ నిర్వహణ చేశారు

## బహుముఖీన సాహితీ వేత్త ఆచార్య బండ సరోజన మృతి కి సంతాపం

**ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 25:**
బహుముఖీన సాహితీ వేత్త ఆచార్య బండ సరోజన ఇటీవలనే(గురు వారం)మృతి చెందారు తెలంగాణ అస్తిత్వం తో రచయిత్రిగా ఆరు దశాబ్దాలు విశేష కృషి చేసిన సరోజన మృతి పై సాహితీ వేత్తల స్పందన అంతగా లేదని విఖ్యాత కవి పద్మ భూషణ్ అవార్డ్ గ్రహీత బోయి భీమన్న సతీమణి ప్రముఖ గాయని హైమవతి భీమన్న ఆవేదన వ్యక్తం చేశారుసరోజన సాహితీ కృషి నీ హైమవతి భీమన్న వివరించారువిద్యారంగంలో విశిష్ట సేవలందించినఆచార్యురాలు, తెలుగు సాహిత్యానికి అంకితమైన రచయిత్రి, స్త్రీ విద్యాభ్యుదయానికి కృషి చేసిన పరిశోధకురాలు, ఆకాశవాణి కళాకారిణి డాక్టర్ బండ సరోజన గారు.
ఆమె జీవితం విద్య, సాహిత్యం, సంస్కృతి, సామాజిక చైతన్యం, మహిళా సాధికారతల సమ్మేళనం. తన జ్ఞానాన్ని సమాజానికి పంచుతూ, అక్షరాన్ని ఆయుధంగా మలచుకున్న విశిష్ట వ్యక్తిత్వం ఆమెది.
1941 ఏప్రిల్ 3న తెలంగాణలో బండ మల్లయ్య, బండ అంబమ్మ దంపతులకు జన్మించిన సరోజన గారు చిన్ననాటి నుంచే తెలుగు భాష, సాహిత్యం, జానపద కళలు, సంస్కృతి పట్ల మక్కువ పెంచుకున్నారు.తెలుగులో ఎం.ఏ., ఎం.ఎడ్., పిహెచ్.డి. పట్టాలను పొందిన ఆమె, ఆంధ్రప్రదేశ్ పాఠశాల పాఠ్యపుస్తకాలలో స్త్రీల హోదా, చిత్రణ అనే అంశంపై పరిశోధన చేశారు. స్త్రీలకు సముచిత స్థానం, సమాన అవకాశాలు, గౌరవం కల్పించడంలో విద్య పోషించే పాత్రను తన పరిశోధన ద్వారా వెలుగులోకి తీసుకువచ్చారు.
ఆమె వృత్తిజీవితం రాష్ట్ర విద్యా పరిశోధన శిక్షణ సంస్థ (SCERT), ఆంధ్రప్రదేశ్ ప్రాథమిక విద్యా పథకం (APPEP), హైదరాబాద్‌లోని ప్రభుత్వ ఉన్నతస్థాయి విద్యా అధ్యయన సంస్థ (IASE)లతో ముడిపడి ఉంది. ఆచార్యురాలిగా, విద్యా పరిశోధకురాలిగా, పాఠ్యపుస్తక రచయిత్రిగా, సంపాదకురాలిగా, విషయ నిపుణురాలిగా విశేష సేవలందించారు.
1994లో ఇంగ్లాండ్‌లోని లీడ్స్ విశ్వవిద్యాలయంలో పాఠ్యప్రణాళిక రూపకల్పన, పాఠ్యపుస్తక రచనలో




ప్రత్యేక శిక్షణ పొందారు. అనంతరం ఆమె రచించిన ఒకటి, రెండవ తరగతుల తెలుగు వాచకాలు రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలలో ప్రశంసలు పొందాయి. ఆ పాఠ్యపుస్తకాలు 1994 నుండి 2008 వరకు సుమారు పద్నాలుగు సంవత్సరాల పాటు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో విద్యార్థులకు ఉపయోగపడ్డాయి.
పాఠశాల విద్యతో పాటు వయోజన విద్య, ఉపాధ్యాయ శిక్షణ, తెలుగు బోధనా పద్ధతుల అభివృద్ధికి ఆమె కృషి చేశారు. గోండు, సవర భాషలలో గిరిజన పాఠ్యపుస్తకాల రూపకల్పనలో కూడా భాగస్వాములయ్యారు. విద్య అందరికీ అందుబాటులో ఉండాలనే ఆశయాన్ని ఆచరణలో చూపించారు.
సాహిత్యరంగంలో డా. సరోజన గారిది బహుముఖ ప్రజ్ఞ. గేయం, పాట, కథ, నాటకం, వ్యాసం, ప్రసంగం, వాచక రచన వంటి అనేక ప్రక్రియలలో రచనలు చేశారు. విద్యా సంబంధిత రచనలతో పాటు సాహిత్య రచనలు, అనేక గ్రంథాలు, వందలాది వ్యాసాలతో తెలుగు సాహిత్యానికి సేవలందించారు.
ఆమె ప్రముఖ రచనలలో సప్తస్వరాలు, ఒక పువ్వు పూసింది, ఎర్రమందారం, అనంతవైభవం సావనీర్, లచ్చుమమ్మ ముచ్చట్లు, అక్షరమే ఆయుధం, ప్రకృతికే ఆభరణాలు, అక్షర రూపాలు, అలాగే ఆమె ఆత్మకథ సరోజం ముఖ్యమైనవి.
ఆమె రచనలలో స్త్రీల జీవనానుభవాలు, సామాజిక చైతన్యం, మానవీయ విలువలు, విద్యా ప్రాధాన్యం, జానపద సంస్కృతి, అభ్యుదయ భావజాలం ప్రతిబింబించాయి.
ఆకాశవాణి కళాకారిణిగా కూడా ఆమెకు విశిష్ట గుర్తింపు ఉంది. 1980ల నుండి ఆకాశవాణితో అనుబంధం కొనసాగిస్తూ నాటకాలు, ప్రసంగాలు, ముచ్చట్లు, చర్చలు, విద్యా కార్యక్రమాలలో పాల్గొన్నారు. బాలికల విద్య, స్త్రీ సాధికారత, అక్షరాస్యత, సామాజిక అభివృద్ధి వంటి అంశాలను ప్రజలకు చేరువ చేశారు. తరగతి గదికి పరిమితం కాని విద్యను రేడియో మాధ్యమం ద్వారా సమాజానికి అందించారు.
విద్యా, సాహిత్య, సామాజిక రంగాలలో ఆమె చేసిన సేవలకు భారతదేశంలోనూ, అమెరికాలోనూ అనేక సన్మానాలు, పురస్కారాలు లభించాయి. ఉత్తమ విద్యావేత్తగా, ప్రతిభావంతమైన రచయిత్రిగా, విశిష్ట మహిళగా వివిధ సంస్థల గుర్తింపును పొందారు.
ఆమె జీవితం కేవలం వ్యక్తిగత విజయాల ప్రస్థానం కాదు. అది విద్య పట్ల అంకితభావానికి, సాహిత్యం పట్ల ప్రేమకు, మహిళల అభ్యున్నతి పట్ల నిబద్ధతకు నిలువెత్తు నిదర్శనం.
ఆమె రాసిన అక్షరాలు పుస్తకాలలో నిలిచిపోతాయి. ఆమె బోధించిన పాఠాలు తరతరాలకు మార్గదర్శకమవుతాయి. ఆమె ఆశయాలు ఎందరికో స్ఫూర్తినిస్తాయి.
డా. బండ సరోజన భౌతికంగా మన మధ్య లేకపోయినా, ఆమె జ్ఞానం, రచనలు, సేవలు, విలువలు చిరస్థాయిగా నిలిచిపోతాయి.
విద్యకు అంకితమైన జీవితం. సాహిత్యానికి అర్పించిన కలం. స్త్రీ సాధికారతకు వినిపించిన గళం. కుటుంబానికి ప్రేమను పంచిన మాతృమూర్తి.
ఆమె జీవితం ఒక ఆదర్శం. ఆమె అక్షరం ఒక శాశ్వత జ్ఞాపకం. ఆమె వారసత్వం చిరస్మరణీయం.

## అమెరికాలో భారతీయ సంస్కృతి వారోత్సవం.. విద్యార్థులకు భారతీయ కళల పరిచయం

**ఒమాహా, అమెరికా । అక్టోబర్ 21, 2026**
**భారతీయ ఆహారం, సినిమా, ప్రదర్శన కళలకు ప్రత్యేక స్థానం**
అమెరికాలోని నెబ్రాస్కా రాష్ట్రం ఒమాహాలో భారతీయ సంస్కృతిని పరిచయం చేసేందుకు తొలిసారిగా ఇండియా కల్చర్ వీక్ ప్రారంభమైంది. అక్టోబర్ 21న క్రైటన్ విశ్వవిద్యాలయంలో ప్రారంభమైన ఈ వారోత్సవంలో భారతీయ ఆహార సంప్రదాయాలు, సినిమా, ప్రదర్శన కళలు, ఆధునిక భారతీయ జీవన విధానాన్ని విద్యార్థులకు పరిచయం చేస్తున్నారు. భారతదేశంలోని విభిన్న ప్రాంతాల భాషలు, సంప్రదాయాలు, కళారూపాలపై విదేశీ విద్యార్థుల్లో అవగాహన పెంచడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం. సాంస్కృతిక మార్పిడి ద్వారా వివిధ దేశాల ప్రజల మధ్య పరస్పర గౌరవం పెంపొందించవచ్చని నిర్వాహకులు భావిస్తున్నారు.భారతీయ సంస్కృతి



కేవలం పురాతన సంప్రదాయాలకే పరిమితం కాకుండా ఆధునిక సినిమా, సంగీతం, ఆహారం, కళలతో ప్రపంచవ్యాప్తంగా విస్తరిస్తోంది.


Edited, Printed, Published and Owned by:Venkateshwarlu Rapolu # Flat No. 202, Nomula Chambers, E-Seva Road, TRT Seetaphalmandi, Sec'bad-61.Telangana. INDIA.
www.trinetnews.com, Email: trinetnews2026@gmail.com (Telangana) Editor: Venkateshwarlu Rapolu, +91 98497 67747,9494184136